
తప్పక
చూడండి!
శ్రీసారధి & టి పి ఆర్ కంబైన్స్
మైనరు బాబు
కథ.స్క్రీన్ ప్లే.దర్శకత్వం తాతినేని ప్రకాశరావు
మాటలు ఆచార్య ఆత్రేయ. భమిడిపాటి
సంగీతం: టి.చలపతిరావు
నవయుగ విడుదల
Veekay

జ్యోతి

అక్టోబరు 1973

సచిత్ర మాస పత్రిక సంపుటి 11; సంచిక 9

విషయ సూచిక

ముఖచిత్రం చిత్ర కల్పన వారి "అందాల రాముడు" లో అక్కినేని నాగేశ్వరరావు, లత.

సంస్థాపకులు: కీ శే వి. వి రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్: శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

చిరునామా: జ్యోతి, 7 A శివాజీ స్ట్రీట్, టి నగర్, మద్రాసు-17

సంవత్సర చందా రు 12/-. (ప్రత్యేక సంచికతోసహా) రు 15/-


సకలరంగ ప్రవీణ పద్మశ్రీ భానుమతి
వినోదాన్ని విజ్ఞానాన్ని సంగీతంతో
మేళవించి అందించిన ఉత్తమ చిత్రం!
భరణి పిక్చర్స్
విచిత్ర వివాహం
పద్మశ్రీ భానుమతీరామకృష్ణ
పద్మశ్రీ భానుమతీరామకృష్ణ.
సత్యం
నవయుగ
Veekay

మీరు
వేతనం తెచ్చుకునే ఉద్యోగులా?

మీరు
మీ ఆదాయం పన్ను రిటర్ను పంపారా?

వేతనంవల్ల మాత్రమే ఆదాయం తెచ్చుకునేవారితో సహా ప్రతి ఒకరు, 1961 వ సంవత్సరపు ఆదాయం పన్ను చట్టంక్రింద అనుమతించే మినహాయింపు మొత్తాలు పోను, మిగతా ఆదాయం క్రితం సంవత్సరంలో 5,000 రూ. లకు మించిన పక్షంలో ఆదాయం పన్ను రిటర్ను పంపవలసి ఉంటుంది.

మీరు సరయిన ఆదాయం పన్ను రిటర్ను పంపినట్లయితే మీ ఆదాయం పన్ను అధికారి ఈ విషయాలు నిర్ధారించుకునే వీలుంటుంది.

ఎ) చట్టరీత్యా అనుమతించే మినహాయింపు సదుపాయాలన్నీ మీకు లభించేట్టు చూడటం.

బి) మీరు అదనంగా ఆదాయంపన్ను చెల్లించి ఉన్నట్లయితే, ఆ అదనంగా చెల్లించిన మొత్తము ఆలస్యం లేకుండా మీకు తిరిగి వచ్చేట్టు చూడటం.


ఆదాయంపన్ను రిటర్నుపంపే ఫారముకోసం లేదా ఇతర వివరాలకు ఆదాయంపన్ను అంచనావేసే అధికారిని లేదా ఆదాయంపన్ను శాఖలో ప్రజా సంబంధాల అధికారిని సంప్రదించండి.

మీ రిటర్ను మీద మీ శాశ్వత ఖాతాసంఖ్య పేర్కొనాలని దయచేసి గుర్తుంచుకోండి. ఇంతవరకు మీకు శాశ్వత ఖాతా సంఖ్య లేనట్లయితే, మీకు శాశ్వత ఖాతా సంఖ్య కేటాయించవలసిందిగా మీ ఆదాయంపన్ను అధికారిని, లేదా కమిషనరును కోరండి.

జారీచేసినవారు:


డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్స్
(రిసెర్చి, స్టాటిస్టిక్స్ అండ్ పబ్లికేషన్స్)
న్యూఢిల్లీ

davp 73/292




గృహ నిర్మాణం ఇప్పుడు ఎంతో తేలిక— ఖర్చు కూడ చాల తక్కువ


సిమెంట్ కాంక్రీటు గుల్లదిమ్మలతో మీ గృహ నిర్మాణము చాల తేలిక. మరియు 25 శాతము చౌక. ఇటుక, రాయికి బదులు గుల్లదిమ్మలవల్ల తదితర ప్రయోజనాలు.



- అత్యధిక బలము
- అగ్నిప్రమాదరహితము
- శాశ్వత స్థిరత్వము
- చూడ చక్కని అందము

ఈ పద్ధతి అన్నివిధాల లాభదాయకము.
ఖనాములలో, కాంక్రీటులో, పరిమితిలో తయారి సంరక్షణలో అన్నిటికంటె — మీ డబ్బులో.





తయారుచేయువారు:

ది ఆంధ్రా సిమెంటు కంపెని లిమిటెడ్.
సేల్సు ఆఫీసు విజయవాడ-3

ది కె.సి.పి. లిమిటెడ్. సిమెంట్ సేల్సు డివిజన్
38, మౌంట్ రోడ్, మద్రాసు-6.

SISTAS.KCP.230TE

*

తొలిమాట

సంవత్సరం పైబడి పరిష్కారంగాక రోజురోజుకీ 'వికృత రూపం దాల్చిన 'ప్రత్యేకాంధ్రరాష్ట్ర' సమస్య ఎన్నో ప్రాణాలు బలిగొంది. ఎంత మంది జీవితాల్లోనో చీకటి చేర్చింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతిని ఎంతో కుంటుబరచింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రజా ప్రతినిధుల ప్రభుత్వమే లేకుండా జేసింది. కనీసం ఇప్పటికైనా ఇటీవలి షట్సూత్ర పథకం ద్వారానయినా యీ సమస్య సమసిపోయి, రాష్ట్రంలో అలజడులు తొలగిపోయి, ప్రశాంత పరిస్థితులు ఏర్పడి—ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలోకి చురుకుగా పయనించగలదని ఆశతో ఎదురుచూద్దాం.

* * * *

మనిషికి చదువు కేవలం విజ్ఞానాన్ని నేర్పితే చాలదు. సంస్కారం నేర్పాలి. రూపాన్ని చూసి మనిషి మనసు అంచనా వేసుకొనే తత్వం ఏ మాత్రం మంచిదికాదు. ముఖ్యంగా నిజమైన ప్రేమికుల మధ్య యీ సమస్య తలెత్తనే కూడదు. ఆ సమస్య రాకుండానే వుండాలిగాని, వస్తే 'కొండ్రలావు ప్రేమ కథ'లానే వుంటుంది.

* * * *

మీనంబాకం ఏరోపోర్ట్‌లో నిలబడి చూస్తున్న ఒక యువకుడిని — అంతకు ముందెప్పుడో అతి కొద్ది పరిచయమున్న ఓ యువతి వచ్చి హఠాత్తుగా కౌగలించుకొని ముద్దుపెట్టుకోవడం వెనుకగల రహస్యం 'పెండ్లివరకే పెళ్ళికొడుకు' చెప్తాడు

* * * *

ఆశ వుండటం మంచిదే....అది దురాశ కాకూడదు. అవసరానికి చిన్న అబద్ధమాడి ఏదో నాలుగు డబ్బుల ఫలితం ఆశించ వచ్చునేమోగాని, 'కొడితే జాక్‌పాట్ కొట్టాలి' అనే తత్వంతో దురాశకుపోయి అవినీతికి పాల్పడితే—అసలికే మోసం వచ్చి 'పగిలిన పెంకులు'గా ఆశ దురాశాపరుణ్ణి చూసి నవ్వుతుంది. నవ్వి గేలి చేస్తుంది.

ఇంటింటా ఆనందంగా జరుపుకొనే దీపావళి వేడుకలకు ఆకర్షణీయమైన ముఖ చిత్రం (బాపు)తో, విలువైన రచనలతో వెలువడే జ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక మరింత శోభనిస్తుంది.

వె. వేమూరి రాఘవయ్య


SUPER
Surf

ఉత్తరాలు

సెప్టెంబరునెల "జ్యోతి"లో మీరు ప్రచురించిన కథలన్నిటిలోనూ ప్రశ్న ? అను కథ చాల బాగనచ్చింది. కాని ఆ కథ హెడ్డింగు మాత్రము పొరపాటున పశ్న ? అని పడినది. చతుర్వేదుల సీతా రామయ్యగారు వ్రాసిన "వాణి నా రాణి" అను కథకూడ చాల బాగుంది. ఆ కథలో శ్రీకాంత్ పాత్ర నాకు బాగా నచ్చింది. ఇచ్ఛాపురపు రామచంద్రంగారు రచించిన వెలి అను కథలో రోగి అనే వానిని ఎంత నీచముగా చూస్తారో, లోకంలో ఎంత హీనతో బాగుగా తెలియపరచారు. ప్రతి నెల జ్యోతిలో ఇలాంటి ఇంట్రస్టు అయిన కథలనే ప్రచురిస్తారని ఆశిస్తూ యున్నాను.

—పి. రామలింగం, హైదరాబాదు.

రెజ్లెల్లనుంచి జ్యోతి గెటప్‌తో బోల్డంత పీట్‌నెస్, కావలసినంత క్వాలిటీ కొట్టొచ్చి నట్లు కనపిస్తోంది.

ఈ విధమైన ఆపరంమైన మార్పును అభినందిస్తూ ....

—శ్రీమతి రాఘవకుమారి, మెదక్.

పల్లెటూరి బావ చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, లక్ష్మిల ముఖ చిత్రంతో వెలువడిన సెప్టెంబరు జ్యోతి అత్యంత రమణీయంగా వుంది. 'ఇది ఒక వింత ప్రపంచం' రచయిత మేధావిగారు నిజంగా చాలా వింతగా వ్రాశారు వారికి మా ధన్య వాదములు. "ప్రశ్న" కథ చాలా ఇంట రెస్టుగా వుంది. ఇచ్ఛాపురపు రామచంద్రం గారి "వెలి" కథ యందు మొదటి మొద టిగా కథా రచన మందకొడిగా నడిచినా చివర రచయిత నైపుణ్యం కానవస్తుంది.

—త్రివేది సుధాకర్,

—త్రివేటి శ్రీరామ్,

పొద్దుటూరు.

సెప్టెంబర్ జ్యోతి సంచిక ముఖ చిత్రం చాలా బాగుగా యున్నది. ఇందు లోని కథలు, వ్యాసాలు ఎంతో ఆనంద దాయకంగా యున్నవి. "మూడో మనిషి" సీరియల్, 'మరో ప్రేమ కథ" సీరియల్ ఎంతో ఇంట్రెస్ట్‌గా సాగుచున్నవి. వాణి నా రాణి మొత్తానికి మా హృదయాలను ఎంతో ఆకట్టుకొన్నది

—బి. శివలింగంగౌడ్, బి తులం.

—ఊర్వశి శారద అభిమాన సంఘం.

కరీంనగర్,

ఎ ఎన్. ఆర్, లక్ష్మిల ముఖచిత్రంతో వెలువడిన సెప్టెంబర్ నెల "జ్యోతి" అత్యంత ఆకర్షణీయంగా, చూచుటకు మిక్కిలి ఇంపుగానున్నది. ఇందులోని 'మూడోమనిషి" సీరియల్ కథ చాలా ఉత్సాహంగా నడుస్తోంది. "మరో ప్రేమ కథ' సీరియల్ చదివిన కొద్దీ చదవాలని పిస్తోంది. 'వాణి నా రాణి" "టీ కప్పులో

తుఫాను" కథలు చదివి మేమెంతో ఆనందించాము.

—యం. పీరాస్వామి.
మరియు మిత్రులు,
మల్కాజిగిరి.

ఈ నెల మన జ్యోతి అందంగా, దృఢంగా, చలాకిగా, హుషారుగా పసందుగా వుంది. కవితలు 'ప్రజ్వరిల్లు, అగ్నిని ఉరి తీయండి, ఆవేదన' వ్రాసిన రచయితలకు కవులకు నా హృదయపూర్వక అభివందనములు. రంగారావ్‌గారి 'ఆనంద గీతమ్' బాగుంది. ముఖ్యంగా కొసరాజు రాఘవయ్యగారి ముద్రా రాక్షసుడు నన్ను ఎంతో నవ్వించింది. ఎక్కువ శీర్షికలు పెట్టి పాఠకులను తృప్తి పరుస్తున్న మీకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

—పి. పి. చందనరావ్
నిజామాబాద్.

నాగేశ్వరరావు లక్ష్మిగార్లతో "పల్లెటూరి బావ" ముఖచిత్రం పదే పదే చూసినా తనివి తీరటం లేదు.

'వెలి' కథలో లాగ ఈ కాలంలో కూడ ఎంతో మంది ఇతరుల ఆత్మీయతకు దూరమై బాధపడుతుంటారనుకొంటాను. కథలో ఎక్కడా బోర్ లేదు. చాలా బాగుంది. "వాణి నా రాణి" కథ చదువుతూంటే నవ్వాగలేదనుకోండి,

....యం విజయభాస్కరరెడ్డి బి. ఏ,
మహబూబునగర్.

పల్లెటూరి బావ ముఖ చిత్రంతో వెలువడిన జ్యోతి చాలా బాగున్నది ఇందులో ముఖ్యంగా "వాణి నా రాణి" మమ్మల నెంతో ఆకర్షించింది. దీనిని రచించిన 'చతుర్వేదుల సీతారామయ్య'గారికి నా అభినందనములు.

—అనంతుల శ్రవణ్ కుమార్, జగిత్యాల.

నోటీసు

ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్‌ఫేర్ ఫండ్ రాఫిల్

25-3-1973 తేదీన నిర్ణయించబడిన పై రాఫిల్ డ్రా తేదీని అనివార్య కారణాలవల్ల 31-3-1974 వరకు వాయిదా వేయడమైనది.

25-3-73 డ్రా తేదీకి ఉద్దేశింపబడిన అన్ని టిక్కెట్లు ది31-3-1974 న జరిగే డ్రాకు చెల్లుబడి జరుగును.

ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్‌ఫేర్ ఫండ్
రాఫిల్ కమిటీ

దీపావళి ప్రత్యేక సంచిక

1973

హితశ్రీ, ద్విభాష్యం రాజేశ్వరరావు, భమిడిపాటి రామగోపాలం, కొమ్మూరి వేణుగోపాలరావు, యం. రామకోటి, శీలా వీర్రాజు, ఆరుద్ర పురాణం సుబ్రహ్మణ్యశర్మ, మధురాంతకం రాజారాం, పోలాప్రగడ సత్యనారాయణమూర్తి, ఆదివిష్ణు డి. కామేశ్వరి, ద్వివేదుల విశాలాక్షి, వాసిరెడ్డి సీతాదేవి, బీనాదేవి, పవని నిర్మల ప్రభావతి, మాదిరెడ్డి సులోచన, ఐ.వి.యస్, అచ్యుతవల్లి, సి. ఆనందారామం, కె. రామలక్ష్మిల రచనలతో, మీ అభిరుచులకనుగుణమైన మరెన్నో ఆకర్షణలతో జ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక వేగంగా తయారవుతోంది.

దీపావళి పండుగకు ముందే మీ చేతుల నలంకరించే ఈ ప్రత్యేక సంచిక ముఖచిత్రం ఆకర్షణీయమైన రంగులతో చిత్రించినవారు ప్రముఖ చిత్రకారులు బాపు.

మామూలు సైజుకు రెట్టింపు సైజులో రెండువందల పేజీలతో వెలువడే ఈ ప్రత్యేక సంచిక వెల 4 రూపాయలు.

పాప్యులర్ పాప్యులారిటీ పోటీ

ప్రవేశ రుసుము లేదు   మీరు తప్పక బహుమతిని పొందగలరు

మొదటి బహుమతి : ఒక స్కూటర్ వెస్పా లేక అల్విన్ రిఫ్రిజరేటర్ లేక టెలివిజన్ సెట్. 2వ బహుమతి ఒక టేప్ రికార్డరు లేక ఆటోమేటిక్ కెమేరా. 3వ బహుమతి : (100) రూ.275/ ధరగల తోషిబా జపాన్ మోడల్ 8 బాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్స్ సగం ధరకే. ప్రతి కుటుంబానికి జీవితకాలపు బహుమతి.

మీరు చేయవలసినది. 4 (నాలుగు) నుంచి 19 (పందొమ్మిది) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డముగా ఆయిమూలగా ఎటుకూడినా 46 (నలభైఆరు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై గడులను పూరించవలెను. ఎంట్రీలు పంపుటకు సాదా తెల్లకాగితమును ఉపయోగించవలెను.

ఎంట్రీలు పంపు ఆఖరి తేది : 25-11-73   ఫలితముల తేది 27-11-73

సహాయము కొరకు నమూనా. మొత్తము 42.

7	10	13	12
14	11	8	9
16	17	6	3
5	4	15	18

పోటీ నిబంధనలు : (1) ప్రమోటర్ల తీర్మానము న్యాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీలో ఇది ఒక ముఖ్యమైన షరతు (2) ఎంట్రీల యొక్క సక్రమము మా అఫిషియల్ సీల్డు సొల్యూషన్ తో సరిపోల్చి చూడబడును. (3) నగదు బహుమతి యివ్వబడదు. (4) మొదటి బహుమతి (1) అఫిషియల్ సీల్డు సొల్యూషన్ తో సక్రమముగా ఉన్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. (5) రెండవ బహుమతి (1) పైన అడ్డముగావున్న మూడువరుసలతో సమానముగావున్న దానికి ఇవ్వబడును (6) మూడవ బహుమతులు(100) మా అఫిషియల్ సొల్యూషన్ తో ఏ వరుసలో నైనా, సంఖ్యలో నైనా సమానముగా ఉన్నదానికి ఇవ్వబడును. (7) గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించవలెను. (8) ఫలితముల కొరకు 40 పైసల స్టాంపులు పంపాలి. (9) కటింగ్ లేక నిబంధనల కాపీ ఉపయోగార్థం మీవద్ద వుంచుకోండి.

MUSIC & SOUND (M J M—46)

POST BOX NO. 1576, DELHI-6

విశేషాలు!

వేమూరి సత్యనారాయణ

పురుషుడా! ప్రగల్భాలు చాలించి తలవంచు!

స్త్రీల వైపునుండీ ప్రారంభమై, బలపడిన స్త్రీ పురుషుల మధ్య సమాన హక్కులుండాలనేవాదం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అమలులో వుంది. అధునాతన నాగరికతకు ఆటపట్టయిన అమెరికాలో 'ఉమెన్స్ లిబ్' పేరుతో ఉధృతమైన ఉద్యమంగా మారిన ఈ వాదం కొన్ని రసవత్తరమైన ఫలితాలు చూపిస్తోంది.

బాబీరిగ్స్ అనే ఓ అమెరికన్ టెన్నిస్ ఆటగాడు ఆడవాళ్ళను కేవలం వంటింటి కుందేళ్ళుగా తీసిపారేశాడు. 55 సంవత్సరాల యీ మగధీరుడు, ప్రపంచంలోని ఏ యువతితోనైనా టెన్నిస్ పోటీకి దిగుతానని, గెలిచి మగవారి ఆధిక్యతను నిరూపిస్తాననీ ఛాలెంజ్ పారేశాడు కొన్నాళ్ళ క్రితం. ఆ ఛాలెంజ్ ఫలితంగా అతనికీ, మార్గరెట్ కోర్ట్ అనే విశేష ప్రజ్ఞావంతురాలైన ఓ ఆస్ట్రేలియన్ యువతికీ (ఈమె తన క్రీడా జీవితంలో ఎన్నో బహుమతులు పొందింది, అత్యున్నతమైందిగా చెప్పబడుతున్న వింబుల్డన్ కప్పునుకూడా చాలాసార్లు గెలిచింది) జరిగిన పోటీలో 6-2, 6-1 స్కోరుతో అతిసులభంగా నెగ్గేశాడు రిగ్స్. అంతటితో ఆతను విజృంభించి 'ఆడది కేవలం వంటింట్లో ఉండాల్సిందే' అనే తన వాదానికి విపరీతమైన ప్రచారం ఇవ్వసాగాడు. 'కావాలంటే ఇంకా ఏ ఆడదయినా ముందుకు రావచ్చు చిత్తుచిత్తుగా ఓడిస్తాను జాగ్రత్త' అంటూ రొమ్ము విరుచుకుని తిరగసాగాడు రిగ్స్.

రిగ్స్‌తో ఓడిన మార్గరెట్‌కు సమ ఉజ్జీగా అనేసార్లు నిలబడి అయిదుసార్లు వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ సాధించిన అమెరికన్ యువతి బిల్లీజీన్‌కింగ్‌కు పౌరుషం వచ్చింది. రిగ్స్ ఛాలెంజ్‌ని స్వీకరించింది. ఫలితంగా వారిద్దరిమధ్యా ఓ లక్ష డాలర్ల పందెంతో ఆట జరగాలనే నిర్ణయం జరిగింది.

1973 సెప్టెంబరు 20వ తేదీన జరిగిన ఈ ఆటను వీక్షించేందుకు రెండువర్గాల వారూ (ఆడా మగా) వేల సంఖ్యలో వచ్చారు. ఆటకు ముందు 'పందెమెక్కిన ఓ మగ పంది నీ పొగరణుస్తా' అనే భావం స్ఫురింపచేసేలా బంగారంతో చేసిన ఓ పంది

బొమ్మను రిగ్స్‌కు బహుమతిగా ఇచ్చింది బిల్లీజీన్. రిగ్స్ మాత్రం తీసిపోయాడా? తను ఆటస్థలానికి రావడమే 'ఇదీ ఆడవాళ్ల స్థానం' అని చెప్పడానికా అన్నట్లు ఓ ఆరుగురు యువతులలాగే రిక్షాలో కూర్చుని మరీ వచ్చాడు.

'ఆఫ్టరాల్ నువ్వెంత ఓ పసిదానవు' అనుకుంటూ కింగ్‌కి ఓ ఐస్‌క్రీం బహూకరించాడు. ఆట మొదలైంది. ఫలితం ఏమైంది?

'ప్రపంచ పురుషులారా ఏకంకండు. రిగ్స్‌కు జరిగిన అవమానికి పగ తీర్చుకొండు' అని పురుషులందరూ తీర్మానించుకోవలసిన రీతిలో రిగ్స్ చిత్తుగా ఓడిపోయాడు. 'ఆడది' గెలిచింది.

అయితే "పరిశీలకులు (మగా? ఆడా?) అన్నట్లు 26 ఏళ్ళ వయసు తేడా వున్న యీ పోటీ ఏం పోటీలెండి! ఇది మగవాడిపై ఆడదాని విజయంకాదు. వృద్ధాప్యంపై యౌవ్వన విజయం కాబట్టి సోదరులారా ఏమాత్రం దిగులు చెందవద్దు. మనం ఎప్పటికీ గొప్పవారమే" అంటూ క్రిందపడ్డా పైచెయ్యి మనదేనని ఢంకా మ్రోగించెయ్యొచ్చు రిగ్స్ ముందుముందు.

తను ఓడిపోతే ఏనడీనా అత్మహత్యా వంతెన' పైనుంచి క్రిందకు దూకేస్తానని పంతం పట్టిన రిగ్స్ ఆ పంతం ఎప్పుడు నెరవేర్చుకుంటాడో చూడాలి మరి!

చిక్కుల్లో చిక్కుకున్న గజరాజు

కేరళ, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లోని పరంబికులం అలియార్ ప్రాజెక్టు తాలూకు ఓ కాలువలో జారిపడ్డ గజరాజు కథ యిది. కేరళ ప్రాంతంనుంచీ వచ్చి దాహంతీర్చుకొనే ప్రయత్నంలో నీటిలో జారిపడి ప్రవాహవేగానికి మూడు కిలోమీటర్లు కొట్టుకుపోయి, 30 అడుగుల లోతుగల ఆ కాల్వలో చిక్కుకుపోయిన ఆ గజరాజు సెప్టెంబరు రెండోతేదీనుండి యిది రాస్తున్ననాటికి (22-9-73) కూడా అలాగే ఉంది ఒక టన్నెల్ దగ్గరగల కాంక్రీట్ ప్లాట్‌ఫారంమీద ఉన్న యీ గజరాజు తప్పించుకు బయటపడే ప్రయత్నంలో పాపం ఒక కాలుకి గాయంచేసుకుని, గందరగోళంచేసి, అదేచోట పొరపాటున కాలుజారిపడ్డ ఓ లేగదూడను తొక్కి చంపేసి, ఎటూతోచక బిత్తరపోయి చూస్తోంది. ఇంతకాలమూ ప్రభుత్వం ఏం చేస్తుందయ్యా దీనివిషయమూ? అన్నది ప్రశ్న. అయితే ఈ ప్రశ్న మరో ప్రశ్నకు దారితీసింది. ఈ ఏనుగు కేరళవైపునుంచీ వచ్చిన కారణంగా ఆ బాధ్యత కేరళ ప్రభుత్వం స్వీకరించాలనీ, అది తమిళనాడు ప్రాంతంలో చిక్కుకుపోయిందన్న కారణంగా తమిళనాడు ప్రభుత్వమే ఆ బాధ్యత స్వీకరించాలనీ వచ్చిన చిక్కుని విడదీయడం ప్రధాన సమస్య అయింది. వీళ్ల చిక్కువిడడంకోసం దిక్కుదిక్కుమంటూ చూస్తూ, చూడటానికి వచ్చిన వాళ్ళు విసిరేసే 'ఆహారపదార్థాల'తో అలా ఇలా కడుపు నింపుకొంటూ కాలం గడుపుతున్న ఆ గజరాజుకి విష్ణుమూర్తి గుర్తుకొచ్చివుండడు. ఉంటే ఈ సరికి తొండమెత్తి ఓ స్తోత్రం చెయ్యకపొయ్యేదా, శెల్లానీ, పరివారాన్నీ వదలి పరుగుపవచ్చి విష్ణుమూర్తి గజరాజుని రక్షించకపొయ్యేవాడా??



పగిలిన సంకెలు

యస్. కాశీవిశ్వనాథం
&
విజయా రఘురాం

పైడియ్యా ఆకాశం వంక చూసాడు.

వారం రోజులుగా ఏడ్చి ఏడ్చి అలసిపోయిన ఆకాశం అప్పుడే కళ్ళు తుడుచుకుంటోంది.

పైడియ్య నేలవంక చూసాడు.

వర్షానికి తడిసి ముద్దయిపోయిన తడి చీర విప్పేసి అప్పుడే పొడి చీర కట్టుకుంటోంది భూమాత.

పైడియ్య ఎదురుగా వున్న ట్రావెలర్స్ బంగళావైపు చూసాడు అది వర్షంలో తడిసిపోయినప్పటికి, దేవతల నందర్ని కూలికి పిల్చి ధనవంతులు కట్టించుకున్న బంగళాలా అందంగా కనబడుతోంది.

పైడియ్య తన కెదురుగా వున్న పొడవాటి రోడ్డువైపు చూసాడు. ఇరు ప్రక్కల పచ్చగా ఎత్తుగా పెరిగి, మత్తుగా వూగుతున్న పంటచేల మధ్య తిన్నగా సాగిన సన్నటి రోడ్డు పాపిట తీసుకున్న తల పాపిటలా అందంగా వుంది.

వాతావరణం చల్లగా వుంది, ఇంకెంతో ఆహ్లాదంగా వుంది. కాని, పైడియ్య మనసు మాత్రం చల్లగా లేదు. ఆనందంగా లేదు

అందుకు కారణం అతని ఒంట్లో అయిదురోజులుగా కాపురముంటున్న జ్వరం కారణం కావచ్చు. లేదా అయిదు రోజులుగా సరిఅయిన తిండిలేక అతని కడుపులోని పేగులు పొడుచుకుంటున్న అతని పోటు కావచ్చు లేదా, ఈ రెండూ కూడా కారణం కావచ్చును.

"ఇయ్యాలకూడా ఎవరూ రానట్టే" అని లోలోనే సణుక్కున్నాడు. కాని ఆ మాటలు పెదవులు దాటి పైకొచ్చాయి. అతనేం మాట్లాడుతున్నాడో విందామని కాబోలు ఓ చల్లని గాలి తెమ్మెర అతని దగ్గరకొచ్చింది. దాంతో పైడియ్య ఒళ్లు రివరివలాడింది. కప్పుకున్న ఓనుగుల దుప్పటిని మరింత గట్టిగా అదుముకున్నాడు. తర్వాత తను కప్పుకున్న దుప్పటిని పరీక్షించి చూసాడు. అది నల్లని మేకతోలులాగ చిద్రాల్లగా వుంది. అంతేకాక, మురిగిపోయిన తోలులాగ దుర్వాసనకూడా వేస్తున్నట్టనిపించింది.

ఆ తర్వాత తన ఎడమ చేయి పిడికిలి విప్పి చూసాడు. నల్లగా, అసహ్యంగా వున్న అరచేతిలో తెల్లగా, అందంగా వెండిపువ్వుల్లా మెరుస్తున్నాయి పైసలు తొమ్మిది!

అవును. అవి తొమ్మిది పైసలు.

ఈ తొమ్మిది పైసలకి ఏడు బీడీలొస్తాయి. లేకపోతే రెండు కొబ్బరి ముక్కలొస్తాయి, కానీ పావు కేజీ బియ్యం మాత్రం రావు రావు. కడుపులోని ఆకలి తీరదు, తీరదు. చేతిలో ఇంతకంటే నయాపైసా ఎక్కువలేదు. 'ఛీ ఛీ ఎదవబతుకు' అని మనసులోనే ఘోరంగా మూలుక్కుని భారంగా తన గుడిసెవైపు నడిచాడు.

ఆ గుడిసె ఒరిగిపోయిన గూడు బండిలా ఓ ప్రక్కకి వాలిపోయింది. అది తడిసిపోయి ఉండటంచేత ఏట్లో కొట్టుకొచ్చిన గూడు బండిలా తడితడిగా వుంది. గుడిసెలోకి దూరి చూసాడు. గుడిసె నిండా చల్లటి చీకటివుంది. చీకటి మధ్య నల్లగా వున్న నులకమంచం మీద తెల్లగావున్న మనవడు కనకారావు మూతికి వేలేసుకుని నిద్రపోతున్నాడు. ఆసమయంలో పన్నెండు సంవత్సరాలు నిండి, తిండిలేక పడివున్న మనవణ్ణి ప్రేమగా ముద్దు పెట్టుకోవాలనిపించలేదు. చాచి తన్నుదామనిపించింది.

"ఈ జెష్టనంజికొడు కొకడు తల్లిని, తండ్రిని తినేసి పుట్టిన గుంటనా కొడుకుని పెంచి పెద్దజేసానా యీడికి ఒంట్లో ఏ మూలయినా యిస్సోసంవుందా? నేదే! ఉయ్యో! మా తాత జ్వరంతో వారం రోజుల్నుంచి సస్తన్నాడు. ఆ ల్తో కడుపు నెప్పొచ్చి గింజుకుంటున్నాడు. నెలాకరు రోజులయి, జీతం యింకా సేతికిరాక పెద్ద యిబ్బంది పడిపోతున్నాడు. అని కొంచెం వయినా ఆలోసించి, ఎక్కడయినా కానీ డబ్బు దొరికే అదరువు సూసెదా? నే నే..."

పైడియ్య మాటల్ని దగ్గు తినేసింది. నివురు కమ్ముకుంటున్న నిప్పుల్ని వేళ్ళతో

ఆటూఇటూ కదిపి కుంపట్ని తనకు దగ్గరగా లాక్కున్నాడు.

నిద్రపోతున్నాడనుకున్న మనవడు కనకారావు నిద్రపోవడంలేదు. పైడియ్య తాత మాటల్ని వినగానే పాములాగ బుస కొట్టేడు.

"తాతా నీ యిష్టమొచ్చినట్టు మాటాడక. వారంరోజుల్నుంచి వర్షం ఒదిత్తే కదా పైకెళ్ళి పైసలొట్టుకొచ్చేదానికి"—అంటూ ఇంట్లో దోసెడు బియ్యంగాని, చేతిలో చిటికెడు చిల్లరగాని లేకపోవడానికి కారణం కురిసిన వానదే తప్ప నిద్రపోతున్న తనదికాదని వాదించాడు కనకారావు.

"సరిసర్లే. ఇయ్యాల వాన తెరిపిచ్చింది గదా మరెక్కడ దొబ్బుకొస్తావో నాకు తెల్దుగాని నువ్వు మాత్రం ఆ సింతలూరి డాట్రకాడ కెల్లిమందు లొట్టుకొచ్చేవాల. ఆ తరువాత కోమటోడి కొట్టుకెల్లి బియ్యం వొట్టుకొచ్చేవాల.'

''ఈ మాయదారి దగ్గు గుండెకాయల్ని కైమాకింద కొట్టేత్తన్నాది. దీనికొకటే మందున్నది. సాంబయ్యగాడి కొట్టుకెళ్ళి సారాసుక్క ఏసుకుంటేగాని యీదగ్గుకి బుద్దిరాదు పాత బాకీ కక్కించే సాకుగలా ఒకూడా వోసన సూపించనంటన్నాడా దొంగనాకొడుకు....యీటన్నిటికీ దబ్బులు కావాలి....'' పైడియ్య ఆయాసంతో ఆగిపోయాడు. ఆగిపోయి దగ్గాడు దగ్గిదగ్గి దమ్ముకొల్పోయి, ఆశిసిపోయాడు. కనకారావుకి తాత చెప్పిన మాటలు చేదుగా



వినిపించి బాధగా అనిపించాయి.

'దబ్బులొట్టుకొచ్చేటందుకే ఎవడి జేబులన్నా కన్నంవేసి వొట్టుకొచ్చేవాలగాని మరోదోవ కనబడ్డంలేదు. బంగలాలోకి ఎళ్ళలయినా దొరబాబుకు రావాలి పార్టీలు చేసుకోవాల అప్పుడు కదా మనకి కనిపిస్తాయి దబ్బులు లేవి. నెల్లోని మొదటి రెండు వారాలు గవుర్మెంటిచ్చిన జీతం సివారి రెండు వారాలు దొరబాబు లిచ్చిన 'కస్పీ' దబ్బులు సరిపోతాయి. అయినా గవుర్మెంటు విచ్చే జీతం ఈ కంత. చేయించుకునే పని తోకంత. బంగళాల్లో కొచ్చి దొరబాబులేగాని మనకి కానీ పరక ఇవ్వకపోతే మనపని అడుక్కితింటమే....'

పన్నెండేళ్ల కనకారావు పాతికేళ్ళ మూలుగు మూలిగాడు. తర్వాత వారం రోజులు నీరసబద్ధకంతో వొళ్ళు విరుచుకున్నాడు. కళ్ళు చించుకుని బయటకు చూశాడు. చూసిన కళ్ళు చూసినట్టే వుండి పోయాడు. అలా వుండిపోయిన కళ్ళల్లో ఆరు కేజీల ఆనందం మెరిసింది.

"ఒరే తాతా కారొస్తున్నాదిరా"–అంటూ గట్టిగా అరిచాడు. పైడియ్య ఉలిక్కిపడి చూశాడు. భూదేవి తల పాపిట మీదుగా, చీకటి సిల్కు తెరల్ని చీల్చుకుంటూ ఏదో వింతపురుగు రెక్కలు చాచి ఎగురుకుంటూ వస్తున్నట్టు. ఓ కారు వస్తోంది. ఆ త్రోవంట ఏ కారు వచ్చినా అది బంగళాలోకి దిగడానికి వచ్చినవారిదే అయి వుంటుంది.

సీజనులొస్తే గెస్టు హౌస్ తాళాలు వూడతాయి. రాత్రి సీసాల మూతలు ఎగురుతాయి. కొండొకచో పువ్వులు నలుగుతాయి. నవ్వులు బ్రతుకుతాయి. ఆ మర్నాడు చేతిలో చిల్లర డబ్బులు రాలుతాయి, ఆ తర్వాత పైడయ్య కడుపులోకి సారా చుక్కలు చేరతాయి. అది గవర్నమెంటు వాళ్ళ అధీనంలో వున్న బంగళా. దాన్ని వాడుకోవడానికి పర్మిషన్ పొందిన పెద్దలు అక్కడ బసచేసి అక్కడ వాచ్‌మెన్‌గా వుండే పైడయ్య సేవలు అందుకుంటారు. తర్వాత వెళ్ళిపోయేటప్పుడు పైడియ్య భక్తి పురస్సరంగా చేయి జోడిస్తే, వాళ్లు ప్రేమ పూర్వకంగా ఫలం, పుష్పం తోయం ఇస్తారు. అంటే ఒకటో, రెండో, మూడో ఇస్తారు, అయితే వారం రోజులుగా దిక్కుమాలిన దరిద్రపు వాన (నెలాఖరప్పుడు వర్షం కురిస్తే దాన్ని పైడియ్య ఇంతకంటే ఘోరంగానే తిడతాడు) కురియడం వలన బంగళా తలుపులకి, పైడియ్య బొడ్డుకోవి తాళాలకి పొత్తు కలియలేదు.

"ఒరే కనకారావ్, ఆ కారులో వస్తున్న బాబులు మన బంగళాకే వస్తున్నారుగాని యీ తాళాలొట్టుకెళ్లి బంగళా ఓపెన్ సెయ్యి. నే నియ్యాల రాత్రంతా అక్కడ కాపలా కాయలేను, నా ముడుకులు సలసెత్తన్నాయి. సల్లగాలి తగిలితే వొళ్లు జివ జివ లాడేస్తాది. అంచేత యియ్యాల్టికి నువ్వెల్లు. మీ తాతేడ్రా అని అడిగితే సలి జొరంతో పాకలో తొంగున్నాడని సెప్పు. ఆ బాబుల కాడ బాగా మసులుకో. ఆల్లకి కావల్సినవన్నీ తెచ్చిపెడితే, ఆ బాబులు మనసు పెద్దది చేసుకొని ఎల్లబోయే ముందు రెండో మూడో సేతిలో ఎడతారు. ఈ నాల్రోజులు ఆ బాబులిచ్చే డబ్బులే ఆధారం. బోధపడిందా. ఎల్లు. బేగెల్లు" అంటూ తాళాల గుత్తి మనవడికిచ్చేడు.

కనకారావు లేచి నిలబడి, తననిక్కరు చొక్కా ఎరిగావున్నాయో లేదో చూసుకుని, చింపిరిగా వున్న తలని చేతితోనే ఓ మారు దువ్వుకున్నట్టు సర్దుకుని తాళాలు పుచ్చుకుని గడప దాటబోతుండగా పైడియ్య

మెల్లగా "ఒరే, ఆగరాగరా" అన్నాడు. కనకారావుకి చికాకు కలిగినా ఆగక తప్పింది కాదు. పైడియ్య మెల్లిగా లేచి ఆ గుడిసెలో ఓ మూల పెట్టెలోనించి దోసిట్లో పట్టేటంతటి మూట నొకదానిని తీసి, జాగ్రత్తగా పట్టుకుని మనవడి చేతి కిచ్చి "ఒరే, నాయనా, నేనో వుపాయం సెబుతాను, జాగర్తగా యిను. నీ తెలివి తేటలు వుపయోగించి నేన్సెప్పినట్టు సేసేవా, మనకా బాబులిచ్చే "బక్షీస్" డబ్బుల్తో పాటు మరో అయిదార్రూపాయలు ఎగస్ట్రా వొస్తాయి. అయ్యిగాన సేతిలో కొస్తే సాలు, ఇలాటి నోవ జీతం ఒందేదాకా కురిసినా బాధలేదు. ఏటి బోద పడిందా?" అంటూ మెల్లిగా రహస్యం చెబుతున్నట్టు కనకారావు చెవిలో డబ్బులు సంపాదించే వుపాయం వుపదేశించాడు. అంతా విన్నాక కనకారావు గమ్మత్తయిన నవ్వొకటి నవ్వాడు. అందులో "ఓస్, యీ మాత్రం పని చెయ్యలేకపోతే నేన్సీ మనవణ్ణే కాను" అన్న భావం పైడియ్యకు కనిపించడంతో "జాగర్త సుమా, యీ రాత్రంతా ఆ డబ్బుమీద దేలాపనతో (ధ్యాసతో) గడిపేస్తా. ఆ దొర లెల్లిపోయిన వెంటనే ఆ డబ్బులొట్టుకుని వొచ్చెయ్యాల తెల్సిందా" అంటున్న తాతవైపు చిరునవ్వుతో కూడిన చూపు చూసి 'తెల్సిండి,' అంటూ కనకారావు బయలుపడ్డాడు తాత ఇచ్చిన మూట పట్టుకుని.

కనకారావు బంగళా చేరుకుని, బంగళా తలుపులు తెరిచి లైటు వేసి, తను పట్టుకొచ్చిన మూటను మూడో కంటి వాడికి తెలియకుండా దాచేసి బంగళా వరండాలో కొచ్చి నిలబడేసరికి, పాల సముద్రంలో స్నానం చేసిన రాజహంసలా మెరుస్తున్న తెల్లని కారు బంగళా దగ్గరకొచ్చి ఆగింది. కార్లోంచి ఇద్దరు పులుల్లాంటి వ్యక్తులు, ఇద్దరు నక్కల్లాంటి వ్యక్తులు దిగేరు. వారి వెంట మరో పాలరాతి బొమ్మకూడా దిగింది. ఆమె ఒంటిమీద పల్చగా తెల్లగా వున్న చీర వుంది. ఆమె నెత్తిమీద వున్న సిగ మకం వేసుకున్న పాములా వుంది. వరండాలో వున్న లైటు క్రిందకు ఆమె రాగానే ఆమె అప్పుడే బంగారు కొలనులో స్నానం చేసివచ్చినట్టు శరీరమంతా (చీరతో కప్పబడని) బంగారంతో మెరిసింది. ఆమె ముఖం నిండా అందమే కాంది. ఆమె గుండెలనిండా యవ్వనమే వుంది. ఆమెను చూస్తూ అలానే వుండిపోయిన కనకారావు భుజంమీద మెల్లగా కొట్టి "ఒరేయ్ ఇలా గొచ్చి ఈ కారులో వున్న సంచీ పట్టా. జాగ్రత్త. మా ప్రాణాలన్నీ అందులోనే వున్నాయి," అంటూ లావుగా వున్న వ్యక్తి కనకారావును కారు దగ్గరికి పంపాడు. కనకారావు కార్లోని సంచిని జాగ్రత్తగా బంగళాలోకి చేర్చేడు. కారులోంచి దిగిన పాలరాతి బొమ్మ సినిమాల్లో పతివ్రతల వేషాలు వేసే పాత్రేనని జ్ఞాపకానికొచ్చాక కనకారావు వింత ఆనందం అనుభవించాడు.

ఆమెను అలా చూస్తూనే వుండిపోవాలను కున్నాడు కాని, తతిమ్మా వాళ్లు వుండ నివ్వలేదు.

"ఒరేయ్ బాయ్, నీ పేరేమిట్రా?" అన్నారొకరు

"కనకారావండి."

"వెరీగుడ్, మైడియర్ గోల్డెన్‌రావ్, యిక్కడెక్కడైనా గోలీసోడాలు దొరుకు తాయిరా?"

"దొరుకుతాయండి. ఓ ఫర్లాంగు ఎత్తే తింటానికి మసాలా గారెలుకూడా దొరుకుతాయండి" హుషారుగా చెప్పాడు కనకారావు వాడి కళ్ళన్నీ, వాళ్ళమధ్య వున్న టీపాయ్‌మీద వాళ్ళు పదిలంగా పేర్చుకుంటున్న బ్రాందీ సీసాల మీదనే వున్నాయి ఆ సీసాల్లో పెద్దసీసా ఒకటీ లేదు. నలుగురైదుగురు వున్నప్పుడు పార్టీకి పెద్దసీసాలు తెచ్చుకోవడమే వాడు చూశాడు. కానీ, వీళ్ళుమాత్రం ఎనిమిదో, పదో చిన్నవి (క్వార్టర్ సైజు) తెచ్చుకున్నారు. కారణం వానికి తెలియదు. జాగ్రత్తగా లెక్కబెట్టాడు వాటిని.

అవి పది సీసాలు.

కనకారావు నోటంట మసాలాగారెల మాట వినగానే నల్లజీనపరాయిలా వున్న వ్యక్తి "ఏట్రా తమ్ముడూ, మందుకొట్టేటప్పుడు మసాలాగారెలంటె మజాగుంటదని నీకూ కూడా తెల్సినట్టుంది, అవున్లే ప్రతిరోజూ మాలాంటివాళ్ళనెంతమందిని చూస్తుంటావో! సర్లేగానీ- ఈ రూపాయి న్నర పట్టుకెళ్ళి ఓ డజను గోలీ సోడాలు, మిగిలిన చిల్లర డబ్బులతో వేడివేడిమసాలా గారెలు పట్రా' అంటూ జేబులోంచి రూపాయున్నర తీసి యిచ్చాడు.

డబ్బులు తీసుకుంటూ కనకారావు మళ్ళీ చూశాడు సీసాలవైపు. పది చిన్న సీసాలు అప్పుడే పుట్టిన పిల్లల్లా కనిపిస్తే, వాటి ప్రక్కన పెట్టబడ్డ పెద్దసైజు బీరు సీసాలు రెండూ, రెండు తల్లికోళ్ళలా కనిపించాయి.

"వీడు సోడాలు తెచ్చేలోగా మనం బీర్ మిక్స్‌చేసుకుని ఓ రౌండ్ లాగిద్దాం ఏమంటావ్ పార్వతీ." అన్నాడు బక్క పల్చని వ్యక్తి.

"అలాగే కానిద్దాం. మీరు వుత్త 'రా' (Raw) కొట్టెయ్యమన్నా మేం సిద్ధంగా వున్నాం. పైన చలిమాస్తే ఎముకలు కొరికేస్తుంది. ఔట్‌డోర్ లొకేషన్ యింకా ముప్పయి మైళ్ళుంది. తెల్లవారడానికింకా పన్నెండు గంటలుంది. అంతవరకు మనం క్షేమంగా వుండాలంటే యీ మందే శరణం గచ్ఛామి" అంటూ పార్వతి గుచ్చుకుంటే ఆమె పొందు తప్ప మరో గత్యంతరం లేనటువంటి నవ్వొకటి నవ్వింది ఆమె నవ్వుతో అంతా 'కోరస్' కలిపారు. కనకారావు జేబులో డబ్బులు వేసుకుని చీకట్లో కలిసిపోయాడు.

ఓ అరగంట తర్వాత నెత్తిన సోడా కేసుతో, చేతిలో మసాలా గారెల పొట్లంతో కనకరావు వచ్చేసరికి అక్కడున్న వాళ్లు

మొదటి రౌండు దిగ్విజయంగా ముగించి రెండో రౌండుకి సిద్ధమవుతున్నారు వాళ్లు మాట్లాడుకుంటున్న మాటలన్నీ సినిమాల గురించే: 'సినిమాల్లో ముద్దులు వుండక తప్పదు' అంటున్నాడు డ్రైవరుగా పిలవబడుతున్న వ్యక్తి. కనకారావు సీసాలు లెక్క పెట్టాడు. కొన్ని ఖాళీ అయ్యాయి. నిండుసీసాల దగ్గర ఖాళీసీసాలు ధనవంతుల ముందు పేదవాడిలా వెలవెలబోతున్నాయి. కనకారావు కళ్ళలో పైట జారిన పాలరాతి బొమ్మ పరుగులు గుచ్చుకోవటంలేదు. వాడి కళ్ళనిండా పైడియ్యతాత దగ్గుతూ కూర్చున్న రూపముంది. మెదడునిండా ఇందాక తాత చెప్పిన మాటలు చేస్తున్న యుద్ధముంది.

ఇంతకీ తాత చెప్పినదేమిటి?

"....దొరబాబులు బాగా తాగి వాళ్ళు తెలీకుండా పడి నిద్రపోయినప్పుడు మెల్లిగా వెళ్ళి, నువ్వు తెచ్చిన సోడాబుడ్లలో రెండింటిని తీసి వాళ్ళకు కనపడకుండా దాచెయ్. ఆ గదిలో. ఇదిగో నేనిచ్చే మూటలో వున్న గాజు పెంకుల్ని అక్కడక్కడ జల్లెయ్ పొద్దుట్లేచి, ఆ దొరబాబులెళ్ళిపోయాకైంలో "అయ్యో రాత్రి ఎవరి

కాలు తగిలి రెండు సీసాలు పగిలిపోయేయి. ఇదిగో ఆ సీసాలగాజు పెంకులు గూడా ఇంకా యిక్కడే వున్నాయి. ఆ మరికీ చూపించే చీపురుతో తుడిద్దామనుంటాను ... ఆ సీసాల ఖరీదు అయిదు రూపాయలు ఆ కొట్టు వాడికివ్వాలి ' అని చెప్పమన్నాడు.

చెప్తే ఏమవుతుంది?

వాళ్ళు అయిదు రూపాయలు ఇస్తారు.

అవును ఇస్తారు,

అంతేకాక, మామూలుగా యిచ్చే బక్షీస్ డబ్బులు రెండో మూడో రూపాయలిస్తారు,—అవును ఇస్తారు.

అప్పుడు తను ఆడిన అబద్ధానికి అయిదు రూపాయలు, ప్లస్ చేసిన సేవకు బక్షీస్ కలిపి ఏడు రూపాయలు-వస్తాయి.

ఏడు రూపాయలలో ఏడు రోజుల పాటు ఏబెంగా లేకుండా, హాయిగా గడిపెయ్యొచ్చును.

కాని మరోలా చేస్తే?

తాత చెప్పిన ఆలోచన తాతలాగే ముసలి ఆలోచన. సీసాలు పగిలిపోయేయని అబద్దం ఆడ్డంకంటే, వాళ్ళు బాగా తాగి తాగి,తెలివిలేని స్థితిలో వున్నప్పుడు, వాళ్ళు తాగకుండా వుంచేసిన సీసాల్లో ఒకటి తీసి దాచేస్తే బ్రహ్మాండంగా వుంటుంది. తర్వాతెప్పుడైనా బంగళా కొచ్చినవాళ్ళకు ఆ సీసా అమ్మెయ్యొచ్చు వర్షంలో జుల్లో షాపువారు తమ కొట్లోన్ని సరుకుల్ని హెచ్చుధరలకి అమ్మినట్లు, మందు దొరకని సమయంలోనో, తెచ్చిన సరుకు ఒయిపోయి ఆవురావురుమంటున్నప్పుడో, ఈ సీసాని ఎక్కువ ధరకు అమ్మజూపచ్చు. పదిరావచ్చు, పదిహేను రావచ్చు. చెప్పలేం! ప్రైమునిబట్టి ఎంతయినా రావచ్చు కానీ, వాళ్ళు ఆసీసాలన్నీ ఖాళీచెయ్యకుండావుండలికదా! వాళ్ళంతా తప్ప తాగి పడిపోవాలికదా!

' దేవుడా దేవుడా, వాళ్ళు కొన్ని సీసాలు మాత్రమే తాగాలి తాగాలి. ఒకటి రెండు సీసాలు వొదిలెయ్యాలి వొదిలెయ్యాలి....వాళ్ళు తాగితాగి తప్ప తాగి తాగుతోతు ఎదవల్లాగ పడిపోవాల పడిపోవల... "

కనకారావు వాళ్ళనయిపు మాపాడు.

వాళ్ళు అయిదుగురు సరదాసరదాగా తాగుతున్నారు. సరదాసందాగా పాట్లాడుకుంటున్నారు. ఇంకా సరదాసరదాగా హాస్యాలాడుకుంటున్నారు. గంట గడిచింది రెండు గంటలు పూర్తయ్యాయి మూడో గంట కావొచ్చింది.

మూడు గంటలు —అరు సీసాలుగా ఆనందిస్తున్నారు వారు ఎందుకో అప్పుడప్పుడు పార్వతితో ఒక్కొక్కరే పక్కగదికి వెళ్తున్నారు వస్తున్నారు—నవ్వుకుంటున్నారు. కనకారావు అదేం పట్టించుకోలేదు గాని, మరో అరగంట తర్వాత నలుగురు మగవాళ్ళు తప్పతాగి తెలివిలేకుండా పడిపోయినప్పటికీ, పార్వతి యింకా తాగుతూనే వుండటం కనకా



రావుకి పెద్ద చిరాకు కలిగింది. కానీ, మరో పది నిముషాల్లో ఆమెకూడా పక్కకి వాలిపోవడంతో, తన నెత్తిమీద బరువును ఎవరో చేత్తో తీసేసినట్టు ఒక్క నిమిషం హాయిగా వూపిరి పీల్చుకున్నాడు. తర్వాత ఓ సారి బయటికి చూసాడు. చిక్కని చీకటి తప్ప చిటికెడు వెలుతురు లేదు, గదంతా కలియజూసాడు పచ్చని వెలుతురు తప్ప పట్టెడు చీకటిలేదు. మెల్లిగా మెల్లిగా సీసాల దగ్గరకివెళ్ళి, మెల్లిగా ఓ నిండు సీసాను తీసి టపీమని బొడ్లో దాచేసాడు.

* * *

రాత్రంతా దగ్గుతో యుద్ధం చేసి జ్వరానికి 'సరండర్' అయిపోయి పైడియ్య కేంద్రించి వుమ్మి, గుడిసెలోనించే బంగళా వయిపు చూసాడు. ఆ క్షణంలో అది అందంగా కనిపించలేదు. టైమెంతయి వుంటుందోనని చుట్టూ వున్న చీకటివైపు చూసాడు చీకటి ముక్కలు ముక్కలుగా విడిపోతోంది చల్లటి వెలుతురు ప్రపంచం మీదికి మెల్లిగా పరుచుకొంటోంది. తూర్పు ఆకాశంలో తెల్ల కలువ పువ్వు మెల్లి మెల్లిగా రేకులు విప్పుకుంటోంది.

'కడుపులోని పేగులు కాఫీ నీళ్ల కోసం కేకలేస్తున్నాయి. దొరబాబులింకా లెగనేదో ఏమో, ఇంకా ఈ గుంటడు అంపునేదు'' బయటికే మూలుక్కున్నాడు మరో అయిదు నిముషాల తర్వాత విచ్చుకుంటున్న వెలుగు రేకుల మధ్య నించి గుడిసెవయిపు నడుచుకొస్తున్న కనకారావు కనిపించాడు. "అమ్మయ్య వచ్చేస్తున్నాడు' అనుకుంటూ ఒంటినిండా

దుప్పటి కప్పుకుని గుడిసె బయటి కొచ్చాడు కనకారావు చేతిలో మూట భద్రంగా వుంది.

"ఏట్రా ఏటయింది, నేన్చెప్పినట్టు చేసేవా? ఇచ్చేరా డబ్బులు;" ఆత్రంగా అడిగాడు.

కనకారావు ముఖం అగ్గిలో కాలిన బంగారంలా మెరవలేదు. 'ఇవ్వనేదు' అన్నాడు ముక్తసరిగా, పైడియ్య కనకారావుని పరిశీలించి చూసాడు ఎర్రగా వున్న మనవడి బుగ్గలమీద స్పష్టంగా కన్పించాయి అర చేతివేళ్ళ గుర్తులు

'ఏట్రా ఏటయింది? ఆళ్ళు కొట్టేరా నిన్ను? ఎందుకొట్టేరు? ఆళ్ళ రాతంతా మందు కాయలుకొట్టి, పొద్దుపేపి నిన్ను లెంపకాయలు కొట్టేరా? ఏటయిందో సెప్పరా సెప్పు?'' దబాయించి అడిగాడు పైడియ్య కనకారావుకి చెప్పక తప్పింది కాదు.

'నువ్వు చెప్పిన అవిడియా కంటే మంచి అవిడియా నాకొటి తట్టింది. ఆళ్ళు తాగగా మిగిలిన రెండు బుడ్లలో ఒకటి తీసి దాచీపెట్టే తర్వాత దాన్ని అమ్ముకోవచ్చు గదా, ఎలాగు పట్టులో ఆళ్ళకది యాద స్తుండదు కదాని ఒక బుడ్డి తీసి దాచబోతుండగా ఇందులో బడ్డుగాడొకడు అప్పాపి

పైడియ్యకి వొళ్ళు మండిపోయింది.

"పట్టుకొని తన్నేరు, అంతేనా? నీకు నేన్చెప్పిందేటి, నువ్వు చేసిందేట్రా లంజి కొడకా? దొంగతనం చేస్తుండగా దొరికి పోతే సాచి తన్నడం మానేసి పిల్చి ముద్దెట్టుకుంటార్రా.... అయినా ఏదో చిన్న అబద్దం ఆడి డబ్బులొంపాయింటరా అని పంపిస్తే, ఏకంగా దొంగతనమే సేద్దామని ఐడియా ఏసినావు మరాళ్ళ దక్కానికి సేరని వూరికే అంటార్రా.... అయినా ఇలాంటి పన్లకి నీలాంటిగుంటనా కొడుకుల్ని బెత్తాయించడం నాదే బుద్ధి తక్కువలే . సర్సరేగాని, ఆళ్ళిచ్చిన బక్షీస్ డబ్బులైనా ఇలా తగలెయ్యి. బేగెల్లి మందు ఏసుకోకపోతే యీ జొరం వొదిలేటట్టు లేదు. ఆ డబ్బులిలెయ్యి'' అంటూ చెయ్యి చాపాడు కోపంగా బాధగా, అసహ్యంగా, అసహనంగా.

కనకారావు ముఖాన్ని కిందికి దించుకుని "ఆ బాబులికి నా మీది కోపం వచ్చింది గావాల బక్షీస్ డబ్బులియ్యకుండానే కారెక్కి ఎల్లిపోయాడు. ఆకాడికి ఆళ్ళు కారెక్కముందు అడిగాను కూడాను. గవర్మెంటు బంగాళాలకి నీలాంటి దొంగ నాకొడుకుల్ని కాపలా పెట్టుకోవడమే బుద్ధి తక్కువ ఇకా నీకు బక్షీసొకటా, వుండుండు గవర్మెంటుకి నీ తాతమీద రిపోర్టిస్తా...'' అంటూ చెప్తున్న కనకారావు చెంప ఛెళ్ళుమంది, ఆ దెబ్బకి కనకారావు చేతిలోని మూట ఎగిరి కిందపడి పోయింది

ఇద్దరూ ఒకేసారి పడిపోయిన మూట వైపు చూసారు ఈ ప్రపంచానికి దేవుడు పెట్టిన దీపం వెలుతురులో ఆ మూట విడిపోయి బయటపడిన పగిలిన పెంకులు వాళ్ళిద్దరినీ చూసి పక్కుమన్నాయి ఒక్కసారి.



హ్యూమన్ జిరాఫీ!

డోలోరెస్ పొలార్డ్ అనే యువతి ప్రపంచంలోకల్లా పొడవైనది, 7 అడుగుల 8½ అంగుళాల పొడవున్న ఈమె ఒక నీగ్రో యువతి.

ప్రపంచంలోకల్లా ఇంతవరకూ 'అతి తక్కువ ఎత్తు' రికార్డుగల డచ్ యువతి పాలైన్ మాష్టర్స్ 19 సంవత్సరంలోనే మరణించిన యీమె కేవలం 23.2 అంగుళాల ఎత్తుండి, ఆమె జీవితంలో బాగా బరువున్న కాలంలో 9 పౌనులు తూగిందట!

మగవారిలో అతి తక్కువ ఎత్తు రికార్డ్ హోల్డర్ కాల్విన్ ఫిలిప్స్ అనే అమెరికా దేశానికి చెందిన యువకుడు. 21 సంవత్సరాలు బ్రతికిన యీయన గొప్పగా బరువున్నప్పుడు 12 పౌనులు, ఎత్తుబాగా వున్నప్పుడు కేవలం 26½ అంగుళాలు మాత్రం వున్నాడు.

ఎత్తు పెరిగే మనిషి!

సర్కస్ కంపెనీలో పనిచేసేట వ్యక్తి వున్నాడు. 1962 వరకూ బ్రతికి ఎనభై ఏళ్ళ వయసులో మరణించిన విలియర్డ్సె అనే యీ వ్యక్తి తన కండరాలపైనా, వెన్నెముకలో ఎముకలపైనా 'కమాండ్' సంపాదించకున్నాడట. 5 అడుగుల 10 అంగుళాల ఎత్తు గల యీ మనిషి అవసరానికి 6 అడుగుల 4 అంగుళాలవరకు ఎత్తు పెరగగలిగే వాడట యీ పెరిగే మనిషి!

పొడుగు జాతి! పొట్టి జాతి!

వటుస్సి అనే జాతి ప్రజలలో మగవారి సరాసరి ఎత్తు 6′ 1″ అట – అలాగే అతి తక్కువ 'సరాసరి ఎత్తు' గల జాతి యంబుటి అనే కాంగో అడవులలో వుండే జాతి వారిలో మగవారి సరాసరి ఎత్తు 4 అడుగుల 5 అంగుళాలు. స్త్రీలు సరాసరి 4′ 1″ ఎత్తు వుంటారట!


అబ్బ! ఎంత బరువో.

రాబర్ట్ ఎర్లుహ్యూస్ అనే పెద్ద మనిషి బరువు వినవూహాకే అందనిది. తన జీవిత కాలంలో ఒక దశలో యీ మహాకాయుడు 1069 పౌన్ల బరువుండేవాడట. 11¼ పౌన్ల బరువుతో జన్మించి పదో యేటకే 378 పౌన్ల బరువు తూగిన యీయన మరణానంతరం ఖననం చేసేందుకు 'క్రేన్' ఉపయోగించవలసి వచ్చిందట

అపూర్వ సహోదరులు

1948లో జన్మించిన బిల్ మెక్రీరీ, బెన్ మెక్రీరీ అనే కవల సోదరులు తమ ఇరవైయో యేట 560 పౌనులు ఒకడుంటే, 640 పౌన్‌ల బరువు ఒకడున్నాడట! స్త్రీలలో అత్యధిక బరువుతూగిన మహాకాయురాలి పేరు తెలియదుగాని 1888 సెప్టెంబరు నాలుగున మరణించిన యీమె 850 పౌనుల బరువుండేదట!

—"గోపీకృష్ణ"



(గత సంచిక తరువాయి)

రాత్రి పడుకుందన్న మాటేగాని వసంతకి చాలాసేపు నిద్ర పట్టలేదు. జీవితం ఎప్పుడూ ఎందరికిలా ఎండమావి వేటగా మారిపోతూ వుంటుంది? సర్వ పరిష్కారాలూ చిటికెలో జరిగేలా ఎదురై — అలా ఎందుకు చిందరవందర అయిపోతాయి? హాయిగా తను పెళ్ళిచేసుకొని సుఖజీవనం సాగించకుండా ఈ సూర్యం ఎందుకు తన జీవితంలో ప్రవేశించాలి? వాడిమీద తనకెందుకింత జాలి పుట్టాలి ప్రపంచంలో ఎంతమంది అనాధలు లేరు? ఎందరి జీవితాలు తను చక్కదిద్దగలదు?....కాని అందరు అనాధల్లాంటి వాడూ కాదు సూర్యం తను ప్రేమించిన వ్యక్తి జీవితంతో ముడిపడి వుంది వాడి జీవితం. ఎంత కర్కోటకురాలు కాకపోతే ఆ తల్లి పీడని దూరంచేసుకోగల్గింది?....ఈ ఆలోచనరాగానే — ఉదయం తాను స్వర్ణముఖితో ఏంమాట్లాడాలి? ఎలా మాట్లాడాలి? ఎలాగామె తనని పలకరిస్తుందో? అన్న ఆలోచనలు అలలు అలలుగా

సీరియల్

చెలరేగాయి వసంతలో. అటువంటి అల్లకల్లోలితం అయిన మనస్సుతోనే చికాకుగా అరకొరగా నిద్రకి ఒరిగింది వసంత. ఆ నిద్ర మగత నిద్రే కలలతో పీడకలల్తో గడిచిన నిద్ర...పూర్తిగా గాఢంగా నిద్రలోకి జారకముందే తూర్పున వెల్గు రేఖలు పరుచుకోవడం కిటికీలోంచి చూసింది వసంత. తనకి తగినంత ధైర్యం ప్రసాదించమనీ. తను తలపెట్టినకార్యం జయప్రదం చేయమనీ మనస్సులో నే ధ్యానించుకుని పక్కమీదనుంచి లేచింది

సూర్యంకూడా పిల్లలతోపాటు హాయిగా నిద్రపోయాడు. పక్క కుర్రాడితో కబుర్లు చెప్పి చెప్పి అలసిపోయి నిద్రపోయాడు. వసంత స్నానాదులు ముగించి వాడెలా వున్నాడో చూడ్డానికి వెళ్లేసరికి యింకా పడుకునే వున్నాడు వాడు. నిద్రపోతున్న వాడి ముఖం ప్రశాంతంగా వుంది. వాడి తలనిమిరి హాయిగా శాంతిలాగా సుందరిలాగా సుఖంగా బ్రతకవలసిన నువ్వు కాని కడుపున పుట్టి మట్టిలో పడేసిన మాణిక్యంలా వున్నావు" అనుకుంది. వాడప్పుడే కళ్ళు తెరిచాడు. వసంతని చూసి కొంచెం నవ్వబోయి పెదవులు బిగించేసుకున్నాడు. "బాగా నిద్రపట్టేసింది పొద్దెక్కిపోయిందా?" భయంగా అడిగాడు

"మనకిప్పుడేం పనిలేదుగా ఆలస్యం అయినా ఫరవాలేదులే లేచి ముఖం కడుక్కో- స్నానంచేసి బట్టలున్నాయి వేసుకుని ప్రార్థన సమయానికి అక్కడుండాలి మనం" అంది.

వాడు లేచి స్నానానికి వెళ్లాడు వసంత వాడు పడుకున్న పక్కఎత్తేసి గది శుభ్రం చేసేసింది

"సూర్యం ప్రార్థన అవగానే నిన్ను ఎవరికేనా అప్పగిస్తాను. నేను బయటికి వెళ్ళవలసిన పనివుంది. నే వచ్చేదాకా నువ్విక్కడే వుండాలి. నే పిలిస్తే కాని యీ గేటు దాటి బయటికి రాకూడదు." అంది తడితల తుడుచుకుంటూ బాత్‌రూమ్ లోంచి వచ్చిన సూర్యాన్ని చూసి.

'ఏం?' అన్నట్టు వసంత ముఖంలోకి చూచాడు వాడు.

తువ్వాలందుకుని వాడి తల బాగా తుడుస్తూ "మనిద్దరం కలిసే పల్లెకి వెళ్లిపోదాం. రాజుబాబు వచ్చినా వస్తాడు. ఇక్కడినుంచి నిన్ను తీసుకు వచ్చినట్టే మళ్ళీ తీసుకు వెడతానంటాడు నువ్వలా అతనితో వెళ్లడం నాకిష్టంలేదు. సరేనా?" అడిగింది,

"అలాగే- మీరు పిలిచేదాకా ఇక్కడే వుంటాను. నాకిక్కడ మంచి జతగాడు దొరికాడు. వాడేడీ' ఆశ్చర్యంగా అడిగాడు.

"వాడెప్పుడో తోటపనిచూసి స్నానం చేసి చదువుకునేందుకు వెళ్ళిపోయివుంటాడు. ఇప్పుడు ప్రార్థనకి వస్తాడులే. నువ్వు యిలాంటి చోట చేరితే లాగే సమయానికి అన్నిపనులూ చేసుకోవాలి. నీ కిష్టమేనా?" అడిగింది వాడి తల సాపుచేస్తూ.

వాడు తలూపాడు

ఉన్నవాళ్ళకి వున్నవే బట్టలు గాని, లేని వాళ్ళకి అందరివీ తమ బట్టలే. సూర్యాని కోపాటూ షర్టూ ఇచ్చారు వాటినివేసు కుంటే- వెంకన్నతాత ఇంట్లో కుర్రా డేనా వాడు అనిపించింది వసంతకి

సూర్యాన్ని వెంటపెట్టుకుని ప్రార్థనా మందిరంకేసి నడిచింది. పరిశుభ్రంగా వున్న సూర్యం పిరికిగా కూడా లేడు. వాడి కళ్ళలో పిల్లలకు వుండవలసిన చురుకూ, కళ్ళలో కొత్తరకం మెరుపు కని పించాయి వసంతకి.

ప్రార్థన ముగిసింది. పిల్లలతోపాటు సూర్యాన్ని వదిలింది వసంత తాను తన బసకేసి వెళ్ళింది బట్టలు మార్చుకుని ఇక రాజుబాబు రాక కోసం ఎదురు చూడ్డమే పని అనుకుంటూ గదిలోకి వెళ్ళింది. లేత పాలం చీర, తెల్లని బుట్ట చేతుల జాకెట్టు వేసుకుంది. తలదువ్వి జడ వేసుకుంది. నుదుట చిన్న కుంకుమ బొట్టు పెట్టుకుంది. చేతిగడియారానికి కీయిచ్చి చేతికి పెట్టు కుని... పుస్తకం చేతిలోకి తీసుకు దో లేదో....

"నేను వచ్చేశానండీ. టాక్సీ కూడా తెచ్చాను. పదం బయలుదేరుదామా? లేక మీరు మనసు మార్చుకున్నారా?" అడి గాడు రాజుబాబు.

"ఎందుకు మనసు మార్చుకోవడం?" ఆశ్చర్యంగా అడిగింది వసంత.

'ఏమో నిన్న సాయంత్రం రావుగారు వచ్చారు కదా...."

'వారికి సూర్యం సంగతి తెలి యదు కదా." అంది వసంత నవ్వుతూ.

"అవును. ఇక మీదట మీరు చెప్తేనే తెలియాలి రండి పోదాం స్వామీజీకి చెప్పాలా?" అడిగాడు రాజుబాబు.

"అక్కరలేదు వారినింత ఉదయాన్నే ఇబ్బంది పెట్టకూడదు. వెడదాం పద." అంటూ గడదాటి ఇవతలికి వచ్చి తలు పులు జేర్ల వేసింది.

"అదేమిటి? తాళం వెయ్యరా?" అడి గాడు.


"ఇక్కడ ఎవరూ తాళాలు వేసుకోరు రాజుగారూ, ఇక్కడ దొంగతనాలు ఇప్పటిదాకా జరగలేదు" అంది. 'నువ్వు చేస్తున్న సహాయం నేనెన్నటికీ మరిచి పోను రాజుబాబూ." అంది మళ్ళీ టాక్సీ కేసి నడుస్తూ.

"మంచి వాళ్ళే" నవ్వేశాడు రాజుబాబు "నేనెప్పుడూ ఇలాగే మీకు సహాయకారిగా వుండాలని కోరుకుంటున్నాను వసంత గారూ." అన్నాడు.

టాక్సీ తలుపు తెరచి వెనుక సీట్లో కూర్చుంది. ముందు డ్రయివరు పక్క కూర్చుంటూ ఎక్కడికి వెళ్ళాలో చెప్పాడు రాజుబాబు

ఆశ్రమ ప్రాంతపు ప్రశాంత వాతా వరణం దాటి సిటీ రద్దీ ట్రాఫిక్కుకేసి పయనించింది టాక్సీ.

'మనం కొంచెం తిరిగి వెడదాం. ఉదయమే ప్రయాణం అని చెప్పారట రావుగారు. అప్పుడే బయలుదేరారో



జ్యోతి బహుమతి

పై కార్టూనుకు అసలు వ్యాఖ్యకు దగ్గరగా వచ్చిన వ్యాఖ్య ఏదీ లేదు. వచ్చిన వాటిలో ఉత్తమమైందిగా భావించిన యీ క్రింది వ్యాఖ్య పంపిన కె. సాంబ. గారికి (రలభాపురం.) ఆరు నెలలపాటు జ్యోతి ఉచితంగా పంపిస్తున్నాము.

బ్రతికి పోయాన్రా బాబూ! అప్పులాడు బ్రేకుల్లేని సైకిల్‌తో వచ్చాడు ఇహ అది చచ్చినా ఆగదు. నన్ను పట్టుకోవడం వాడి తరంకాదు.

అసలు కార్టూనిస్టు వ్యాఖ్య: 'ఎందుకురా అంత స్పీడుగా వెళుతున్నావు?' 'ఆపకూలోయ్ క్షణ క్షణానికి కిరోసిన్ ధర పెరిగి పోతోంది నేను కిరసనాయిలు కోసం వెళుతున్నాను'

లేదో" అనుమానంగా అన్నాడు రాజు బాబు.

'అలాగే' అందే కానీ ఒకవేళ రావుగారు ఎదురు అయితే అన్న అనుమానం వసంతని వేధించసాగింది.

"పరవాలేదు వసంతగారూ, నేను స్వర్ణముఖికి అన్నీ చెప్పే సరికే రావు గారు తమ నిర్ణయాన్ని చెప్పేసినట్టుంది. పెద్ద ఆశ్చర్యం ప్రకటించలేదు, సరికదా మిమ్మల్ని చూడాలన్న ఉత్సాహంతోనే వుంది స్వర్ణముఖి" అన్నాడు రాజు బాబు,

కరిగిపోవడానికి సిద్ధంగా వున్న మబ్బు తునకలా వుండి వెనక సీట్లో కూర్చొన్న వసంత గాలికి రేగిన ముంగురులు చిందర వందరగా నుదుటిమీద పడి

తున్నాయి. ఆ ఎదురు గాలికి ఆమె కళ్లు మిలమిల మెరుస్తున్నాయి. కారు ఒక వీధిలోకి వెళ్ళింది. ఇదిగో ఈ వీధిలోనే యిల్లు. "అం రావుగారి కారిప్పుడే గేటు దాటుతోంది చూశారా?" అని చూపెట్టాడు. స్టీరింగు వెనక హుందాగా కూర్చున్న రావుగారి తలవెనక భాగం కన్పించింది వసంతకి అద్దంలోకి కొంచెం చూసిఉంటే టాక్సీ కనిపించేది. కాని అయన దృష్టి ఎక్కడో వున్నట్టుగావుంది.

టాక్సీ గేటులోంచి పోర్టికోలోకి ప్రవేశించింది. తను ముందు దిగి వెనక తలుపు తెరిచాడు. రాజాబాబు. ఆఫీసులో కూర్చుందాం రండి. పైకి కబురు పంపిస్తాను." అంటూ ముందు హాల్లోకి దారి తీశాడు. వసంత గుండె లొకసారి దడదడ లాడాయి. ఈ విజిట్ ఫలితం ఎలా వుంటుందోనని భయంవేసింది.

హాల్లో సోఫాలో కూర్చుంది.

పైన ఫాను తిరుగుతున్నా వసంత నుదుట చిరు చెమటలు పోస్తున్నాయి.

వడిలో పడేసుకున్న అరచేతులు చల్లగావున్నాయి ధైర్యంకోసం రెండు చేతులూ కలిసి గట్టిగా పట్టుకుంది.

11

వసంత వచ్చి ఆఫీసు గదిలో వేచివుందని వినగానే ఒక్క ఉదుటన లేచి నిలబడింది స్వర్ణముఖి పంపేళ్ళు రాజాబాబూ, నేనిప్పుడే వచ్చేస్తున్నాను" అంటూ లోపల గదిలోకి వెళ్ళిపోయింది. రాజాబాబు కిందికి దిగడం ప్రారంభించాడు. అతగాడు పూర్తిగా దిగకుండానే సుబ్బులు కాఫీ కప్పులున్న ట్రే పట్టుకుని. కిందికి దిగడం ప్రారంభించింది.

"అతిథి మర్యాదలు బాగానే జరుపుతున్నారు. మీ అమ్మగారు" అన్నాడు నవ్వుతూ.

బితుకు బితుకున చూస్తూ "రాజాబాబూ నన్ను యిబ్బందిలో యిరికించనని మాటిచ్చారు. మరిచిపోలేదుకదా" అంది

"సదా అబ్బే అదెందుకు మరిచిపోతాను? యిప్పుడు నీకే యిబ్బంది వుండదు సుబ్బులూ, అన్నీ వాళ్ళు చూసుకుంటారు." అన్నాడు.

ఇద్దరూ కిందికి దిగారు.

వసంత తన చూడ్డానికొచ్చి కింద కూర్చునివుందని వినగానే స్వర్ణముఖి మనస్సు పరిపరివిధాలపోయింది. మనసు ఎవరో కలచివేసినట్టు ఆందోళన పడింది పెనుతుఫాను రేగి వూహలు ఆ తాకిడికి అటూ ఇటూ కొట్టుకుంటున్నట్టయింది. ఒక పక్క అసూయ యింకోపక్క కుతూహలం. ఒక పక్క కసి, ఇంకొకపక్క ఆశ్చర్యం- న్నీ అమెని చుట్టుముట్టాయి,

"అవును చేతనైతే దెబ్బతీస్తాను అనుకుంది తనుస్వతహాగా సరదా అయిన దానినప్పు మృదువైన దాని నని స్వర్ణముఖి నమ్మకం. ప్రతి విషయం అంతరాంతరాలదాకా తరచి చూడక

పైపైన శోధించి వదిలించుకునే తనకీ వ్యక్తితో పరిచయం అనవసరం అనుకుంది. జీవితం అనుభవించడానికే—అంతేకాని తరచిచూచి ఆలోచించి అలసిపోవడానికి కాదని నమ్మిన తనకీ వసంతతో పనేమిటి? అనుకుంటూనే అద్దంముందు కూర్చుని అలంకరించుకుంది. మంచి చీర కట్టుకుని—సెంటు స్ప్రేతో ఒకసారి పరిమళాలు ఒంటినిండా వెదజల్లుకుంది.

వసంతని చూస్తూనే లేచి పిలుస్తూ "రండి" అంటూ పలకరించింది. స్వర్ణముఖి ముఖం అందంగావున్నా వివర్ణమైనట్టువుంది. ఇద్దరూ ఒకరికేసి నొకరు క్షణంపాటు రెప్పవాల్చకుండా చూసుకున్నారు.

'చాలా అందమైన మనిషి' అనుకుంది వసంత.

స్వర్ణముఖి చక్కని షిఫాన్ చీర కట్టింది. దానిమీద బెంకీ పువ్వులు అక్కడక్కడ నక్షత్రాల్లాగా మెరుస్తున్నాయి. పొట్టి బుట్ట చేతుల జాకెట్టు ఆమె జబ్బల అందాన్ని వెయ్యిరెట్లు పెంచింది. మెళ్లో మంచి ముత్యాల పేరు పొడుగా దిగి తూగుతూ వున్న వక్షోజాలమీద పడి అందగిస్తున్నాయి. చెవులకి వున్న లోలకులు భుజాలకి ఆనుకున్నాయి. అంతే నల్లగా పొడవుగా వున్న కేశ చుట్టూ సున్నితంగా తీర్చి దిద్దిన జడమో చేపపిల్లలా మెరుస్తున్నాయి కళ్లు ఎంతో నాజూకుగా గాజు బొమ్మలాగా తోచింది, ఆ నాజూకులో రెప్పగొట్టే గుణం వుంది. "రండి" అంటూ కదలినప్పటి ఆమె కదలికలో ఎంత అందం వుందో అంత పట్టుదలా వున్నట్టు అనిపించింది వసంతకి. ఆ శరీరపు పొంకం చూసి ఎంతో ఆశ్చర్యపడింది వసంత. స్వర్ణముఖిని కళ్ల ఎదుట చూడగానే 'ఈమే కదా రావు గారి కౌగిలిలో' అనుకుంది వసంత. ఇన్నాళ్ళూ వూహించుకోవడం ఒకఎత్తు ఇప్పుడా వ్యక్తిని ముఖాముఖీ చూడడం ఒకఎత్తుగా తోచింది వసంతకి. ఆ క్షణంలో

కళ్ళకి పొరలు కప్పిన అసూయతో క్షణం తరబడి నిలదొక్కుకుంది వసంత. తన మనస్సులో చెలరేగిన భావాల బలానికి ఆశ్చర్యపడింది. 'ఈమెకు రావుగారితో అతి సన్నిహితమూ ప్రీతి పాత్రమూ అయిన పరిచయం, చనువు వున్నాయి. ఆయన గారికో కొడుకుని కన్న స్త్రీ కదా' అనుకుంది

'అదేమిటి అలా నిలబడిపోయారు? ముఖంకూడా నీరసంగా కన్పిస్తోంది. కొంచెం ఫాను స్పీడు చేయనా?' అంటూ లేచి ఫాను స్పీడుగా పెట్టివచ్చి "కూర్చోండి వసంతా, మనం హాయిగా మాట్లాడుకోవాలంటే మీరు అలా మొహమాటపడుతూ నిలుచునే వుండకూడదు' అంటూ కుర్చీ చూపెట్టింది.

చేతిలోవున్న రుమాలుతో ఓ సారి ముఖం వత్తుకుని కుర్చీలో కూర్చుంది వసంత. స్వర్ణముఖి తనని చూసి లోపల్లోపల నవ్వుకుంటుందా? అనిపించింది వసంతకి.

చిందరవందరగా సాగుతున్న తన ఆలోచనలను కట్టిపెట్టి "ఇప్పుడు యిక్కడ గాలి బాగా వేస్తూంది... నాకీ వూరి వాతావరణం బాగా అలవాటే అంది వసంత.

"భయంతో ఒదిగి ఒదిగి భయపడే టీచరమ్మ కాదీ వసంత' అనుకుంది వసంతని చూసి స్వర్ణముఖి. "టీచరమ్మే అయినా రావుగారి గుండె దోచుకున్న జాణ'' అనుకుంది. అయితే స్వర్ణముఖికి చేతనైతే వసంతని అసహ్యించుకోవాలని పించింది. "బట్టలుమామూలువే వేసుకున్నా వాటిలోకూడా అందంగా నేవుంది" యిష్టం లేకపోయినా, అనుకుంది. "కొంచెం దమ్మున్న మనిషిలా గావుంది. నేను వేశ్యనైనా గృహిణినైనా లెక్కచేసే రకంగా లేదు —జీవనవిధి ఏమిటో చేయించుకునే రకంగావుంది గావి''.... అనుకుంది స్వర్ణముఖి 'నన్నెందుకోసంగా చూడాలనుకున్నారు వసంతా?' సూటిగా అడిగింది


"మనిద్దరి హృదయాలకీ కూడా సన్నిహితమయిన విషయాన్నిగురించి మాట్లాడదామని వచ్చాను" అంది వసంత నెమ్మదిగా.

"రావుగారిని గురించా?"

'సూటిగా కాకపోవచ్చు. సూటిగా వారికి సంబంధించినదైనా కావచ్చు.' అంది వసంత.

"నాకువారిమీద వుండే శక్తికి మీరు భయపడుతున్నారా! అది తేల్చుకుందుకేనా యింత దూరంవచ్చారు" బాధగా నవ్వేస్తూ అంది స్వర్ణముఖి. ఓ క్షణం ఏంమాట్లాడలేదు వసంత. స్వర్ణముఖి అన్న మాటలు ఆమె మనోఫలకంమీద రకరకాల బొమ్మలు కదిలించసాగం మొదలుపెట్టాయి. — ఆ మాటల వెనక వారి ప్రేమ, సుఖం. సాన్నిహిత్యం చెప్పకుండానే — ప్రతిధ్వనిస్తోంది జరిగిపోయిన గతాన్ని గురించి ఆలోచించుకోదల్చలేదు వసంత. అది తుడిచివేసిన సంగతి స్వర్ణముఖికి కూడా తెలుసుకదా! అనుకుంది

(సశేషం)



ఆరోజు ఒకటో తారీకు. సాయంత్రం ఐదున్నర గంటల సమయం. అన్నపూర్ణమ్మ మాటిమాటికీ వరండాలోకి వచ్చి, రోడ్డువైపు దృష్టినిసారించి చూసి, వంటగదిలోకి తిరిగి వెడుతోంది. ఆవిడ అట్టే సార్లు వరండాలోకి, వంటగదిలోకి తిరక్కుండనే, హుషారుగా ఈలవేసుకుంటూ 'మమ్మీ' అంటూ వచ్చాడు కొండల్రావు. అతను వచ్చేసరికి, అన్నపూర్ణమ్మ వంటగదిలో వుంది. అతడి మాట వినపడ్డమే తరువాయి 'వస్తున్నానురా కొండా' అంటూ రెండంగల్లో హాల్లోకి వచ్చిందావిడ. కొండల్రావు ప్యాంటు జేబులోంచి డబ్బుతీసి ఆవిడ చేతికిచ్చాడు.

జీతం ఇటిగోనే అమ్మా!" అన్నాడు.

అన్నపూర్ణమ్మ మొహం గ్యాసు లైటులా వెలిగిపోయింది. కొడుకు జీతం తనచేతికిచ్చినప్పుడు ప్రతినెలా అనుకుంటున్నట్లే ఈసారికూడా "మా కొండ బంగారుకొండ" అనుకుంది. తర్వాత నోట్లు లెక్కపెట్టడంలో నిమగ్నురాలైంది.

"మమ్మీ" అంటూ మాటలు నాన్చేడు కొండల్రావు.

అన్నపూర్ణమ్మ తలెత్తి కొడుకు వైపు ప్రేమగా చూస్తూ.

"ఏమిట్రా కొండా" అంది.

"అమ్మా.... ప్రకాశం సినిమాకు వెళదామన్నాడే.... వెళ్ళమంటావుటే!"

అన్నపూర్ణమ్మ మరింత మురిసిపోయింది. ఈ రోజుల్లో జీతమంతా తల్లి చేతుల్లో పెట్టే కొడుకులూ, "సినిమాకు వెళ్ళమంటావా?" అని తల్లిని అడిగే కొడుకులూ వుంటారంటే ఆశ్చర్యమేమరి! తనకొడుకు అంత ఉత్తముడయినందుకు అన్నపూర్ణమ్మ మురిసిపోవడంలో వింతేముంది?

"అలాగే వెళ్ళిరా నాన్నా...రాత్రి భోజనానికి ఆలస్యమవుతుంది. పొద్దున్నెనగా తిన్న నాలుగు మెతుకులు. కాస్త ఉప్మాయేనా చేసానుండు...." అంటూ లోపలకు వెళ్ళబోయి "యిందు ఇది సీజర్స్‌కి అట్టేపెట్టుకో...." అంటూ ఓ పది రూపాయల నోటు అతడి చేతికిచ్చింది.

కొండల్రావు ఆఫీసు బట్టలు విప్పేసి, ఓ తుండుగుడ్డ కట్టుకొని స్నానానికి వెళ్ళాడు. అతడు స్నానం ముగించుకొని వచ్చేసరికి, అన్నపూర్ణమ్మ పచ్చిమిరపకాయలు దట్టంగా వేసి 'ఉప్మా' తయారు చేసింది. కొండల్రావు వచ్చి బుద్ధిగా కూర్చున్నాడు. అన్నపూర్ణమ్మ ఉప్మా ప్లేటు అతడిదగ్గర పెట్టింది. మంచి ఆకలి మీద వున్నాడేమో ఆవురావురుమంటూ తినేశాడు. తల్లి మరికాస్త వడ్డిస్తూంటే—

"ఇంక చాలే అమ్మా...." అన్నాడు.

"పిచ్చినన్నాసి. పొద్దున్ననగా తిన్న నాలుగు మెతుకులు. నీ కడుపు నిండిందో లేదో నాకు తెలుస్తుందిరా...."

"అంతా నాకే పెట్టేస్తే మరి నీ కేదే అమ్మా!"

"నీ కడుపు నిండితే నా కడుపు నిండినట్టుకాదురా? మరో అరగంటలో నేను భోజనం చెయ్యనూ?..."

కొండల్రావు మరి మాట్లాడక ఉప్మా తినేశాడు. ఈ లోపున అన్నపూర్ణమ్మ చిక్కటి కాఫీ గ్లాసుతో తెచ్చి ఇచ్చింది. కాఫీ త్రాగి డ్రెస్ వేసుకోవడానికి తనగదిలోకి వెళ్ళాడు కొండల్రావు.

నల్లని టెర్లిను పంట్లాం, తెల్లటి టెర్లిన్ చొక్కా టక్ చేసుకుని, నిలువుటద్దం ముందుకు వచ్చి నిలిచున్నాడు. ముఖానికి కాస్త 'క్రోకేలామిన్' పులుముకుని 'పాండ్స్' పౌడరు దట్టించాడు. నొక్కుల జుట్టుకు 'బ్రిల్ క్రీమ్' పట్టించి, దువ్వుకున్నాడు. ఓ పాయ జుట్టుతీసి నుదుటిమీద

వదేసుకున్నాడు. ఆటుతర్వాత కొన్ని క్షణాలు తన విగ్రహాన్ని చూసుకుంటూ నిలబడిపోయాడు. తన విగ్రహాన్ని చూసుకుంటుంటే అతడికి ముచ్చట వేసింది. "చూడ ముచ్చటైన వాడివిరా కొండల్రావూ" అనుకున్నాడు. అని అనుకోవడమే తరువాయి అతని పెదాలపై చిరునవ్వు మెదిలింది. దాంతో పై పెదవి పైకి వెళ్ళి ముందు పళ్ళు బయటపడ్డాయి. వాటిని చూడ్డంతో అతడి ఉత్సాహం చప్పున చల్లారిపోయింది. మధ్యాహ్నం 'బాంక్' లో జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది. ఎవరో ఆసామి ఏదో అడుగుతుంటే పేకాశాస్త్రి తన వైపు చూపిస్తూ, అంతటితో వూరుకోక, 'ఆ పళ్ళెత్తాయనగ్గరకెళ్ళండి' అన్నాడు. తనకు ఒక్కసారిగా కోపం వచ్చేసింది. పేకాశాస్త్రి పీక నులిమెయ్యాలన్నంత కోపం వచ్చేసింది. తనకు పళ్ళెత్తా? వాడు మహా అందగాడా? స్ఫోటకం మచ్చలున్నవాడూను తనవైపు చూపించి, ఆయన దగ్గరికి వెళ్ళండంటే సరిపోయా?

తనకు పళ్ళెత్తు లేకపోతే గ్రెగరీపెక్ లా వుండివుండేవాడు!

కొండల్రావు ఉస్సూరుమని నిట్టూర్చి కుర్చీలో చతికిలబడిపోయాడు.

పావుగంట గడచినా, కొడుకు తన గదిలోంచి బయటపడకపోయేసరికి ఏడింటి వేళ ... వేసేదానికి ... చూడ డైమూ అనుకుంటూ ఆ గదిలోకి వచ్చింది అన్నపూర్ణమ్మ. దిగులుగా కుర్చీలో చతికిలబడివున్న కొడుకును చూసి-

"సినిమాకు వెళ్తానన్నావు... కుర్చీలో అలా చతికిలపడిపోయావేమి రాకొండా? ఆరుంపావు కావస్తోంది...." అంది.

కొండల్రావు తలెత్తి తల్లివైపు చూసి-

"అమ్మా.... నాపళ్ళెత్తా?" అన్నాడు

"ఎవర్రా ఆ మాటన్నది... నావగ్గరకు తీసుకురా .... వాడి పళ్ళు రాలగొట్టేస్తాను .... అయినా ఎవరో ఏదో అనుకుంటే మనకేం పోతుందిరా పిచ్చి సన్నాసీ.... వెళ్ళు సినిమాకు వెళ్ళు.... ఆట మొదలు పెట్టేస్తారు...."

కొండల్రావు తిరిగి హుషారు తెచ్చుకుని, జోళ్ళు వేసుకుని, బయటకు వెడుతూ "వెళ్ళొస్తానే అమ్మా...." అన్నాడు.

అన్నపూర్ణమ్మ కొడుకువైపు చూస్తూ 'పిచ్చి సన్నాసి' అనుకుంది.

• • •

పరంధామయ్యగారి భార్య అన్నపూర్ణమ్మ. వాళ్ళ సంతానమల్లా ఓ కొడుకూ, ఓ కూతురు. కొడుకు కొండల్రావు. కూతురు రుక్మిణి. కొండల్రావు కన్నా రుక్మిణి నాలుగేళ్ళ చిన్నది.

పరంధామయ్యగారు తాలూకా ఆఫీసులో గుమాస్తా. 'ఉద్యోగం పురుష లక్షణం' అనబట్టి చేస్తున్నారు కాని, కాకపోతే ఆయనకు ఆ గుమాస్తాగిరీ చెయ్యవలసిన అవసరం లేదు. రాజమండ్రిలో ఓ స్వంతిల్లూ, సర్పవరం తాలూకాలో కాలుమీద కాలు వేసుకున్నా జరుగుబాటయ్యే పొలాలూ వున్నాయి. (సశేషం)

కొండల్రావు పుట్టినప్పుడు రబ్బరు బొమ్మలాగే వున్నాడు. పళ్లొచ్చేవరకూ ముద్దొస్తూనే వుండేవాడు, అయితే పళ్లు రావడమే తరువాయి ముందుకు పొడుచుకు వచ్చినై. అతడి పళ్ళెత్తు చూసినప్పుడల్లా 'పీడికి మేనత్త పోలిక వచ్చింది' అనుకునేది అన్నపూర్ణమ్మ. పరంధామయ్యగారు మాత్రం 'పీడిది మా చెల్లెలి పోలిక' అనుకుని మహా సంతోషపడిపోయేవారు.

పరంధామయ్యగారి చెల్లెలు అనసూయమ్మ. పెళ్ళయిన మూడో సంవత్సరానికల్లా భర్త 'హరీ'మనడంతో ఆవిడ అన్నగారిదగ్గరే వుండేది.

తనకు పిల్లలు లేకపోవడంవల్ల, అనసూయమ్మ అన్నగారి పిల్లలంటే మహా ఆపేక్షపడేది తన పోలికకావడంవల్ల కాబోలు, కొండల్రావుపై ఆవిడకు అభిమాన వాత్సల్యాలు రోజు రోజు కూ అతడి పళ్లెత్తులాగే పెరిగిపోయినై. కొండల్రావుకు ప్రత్యేకత చూపించేది. ఎల్లవేళలా ఆవిడ మనసంతా అతడిపైనే వుండేది. అతడి అవసరాలన్నీ తనే చూసేది. దగ్గర కూర్చుని అన్నం కొసరి కొసరి తినిపించేది.

కొండల్రావుకు ఆరో ఏడు రాగానే స్కూల్లో చేర్పించారు అంత చిన్న వయసులో పిల్లవాడిని స్కూల్లో చేర్పించడం అనసూయమ్మకు సుతరామూ ఇష్టం లేదు అయినప్పటికీ అన్నగారికి ఎదురు చెప్పలేక వూరుకొంది. పొద్దున్న కొండల్రావు స్కూలుకు వెడుతూంటే 'క్యారియర్' సర్ది ఇచ్చేది. అతడు వెళ్ళడమే తరువాయి, 'నాలుగెప్పుడవుతుందా' అని ఎదురు చూసే దావిడ. ఆవిడ కొండల్రావు ఎంత అల్లరి చేసినా వూరుకునేది కాదు. రుక్మిణి ఏ పాటి అల్లరి చేసినా సహించేది కాదు. మడి బట్ట ముట్టుకున్నందుకు కొండల్రావుపైకే 'మడిబట్ట ముట్టుకుంటే ఎలాగరా పిచ్చి నాన్నా' అనేసి వూరుకునేది. కాని రుక్మిణినైతే [illegible] నాలుగు దెబ్బలు వేసేది. అంతేకాదు కొండల్రావు ఏ పిల్లాడితోనైనా తగవు పెట్టుకుంటే తప్పెవరిదో తెలుసుకోకుండానే కొండల్రావును సమర్థించి ఆ పిల్లవాడిని నాలుగు తిట్లు తిట్టేది. అప్పుడప్పుడు పరంధామయ్యగారు చెల్లెలిని మందలించేవారు.


"కొండల్రావుని నువ్వు మరీ ముద్దు చేస్తున్నావే అనసూయా. వాడి అల్లరి నానాటికి ఎక్కువైపోతోంది."

అనసూయమ్మ నవ్వి,

"నువ్వు మరీ చెబుతావు అన్నయ్యా, ఆ వయసుపిల్లాడు అల్లరి చెయ్యక ఏం చేస్తాడు? మరో నాలుగేళ్లు పోతే వాడే బుద్ధిమంతుడవుతాడు" అనేది.

"మరి రుక్కు అల్లరిచేస్తే వూరుకోవేం వదినా? ఆడముండ మాత్రం చిన్నపిల్ల కాదా....?" అనేది అన్నపూర్ణమ్మ.

"ఆడకూతురికి అల్లరి అందం కాదు



వదినా ... ఆడది అణకువగా వుంటేనే అందం. ..."

ఆ యింట్లో పిల్లలు ఇద్దరే అయినా వారిరువురికీ ఒక్క క్షణంకూడా పడేది కాదు.

"అమ్మా ఈ పళ్ళెత్తువాడు చూడవే" అనేది రుక్మిణి.

"పళ్ళేవే ... ఎలుక తోక జడదానా" అనేవాడు కొండల్రావు.

రుక్మిణి అక్కడితో పడివుంటే సరి లేకపోతే నట్టుకుని ఆ గూబా, ఈ గూబా నాలుగు వాయించేవాడు. రుక్మిణి ఏడుస్తూ తల్లి దగ్గరకు వెళ్ళేది. 'పళ్ళెత్తువాడు కొట్టాడే' అంటూ. అనసూయమ్మ అక్కడ వుంటే,

'మంచి పనిచేశాడు. విన్ను మరి నాలుగు తన్నాల్సింది. అన్నయ్యా అని లేవూ? పళ్ళెత్తువాడా...? చిన్నాంతరం పెద్దాంతరం లేదు. ఈ సారి మళ్ళీ అలా అన్నావంటే, వాడు కాదు, నేనే నాలుగు వాయిస్తాను," అనేది.

పైకి ఏమీ అనలేకపోయినా, రుక్మిణికి మేనత్తపై పీకపరకూ కోపం వుండేది.

కొండల్రావు ఎంత అల్లరి చేసినా చదువులో ఎప్పుడూ చురుకుగానే వుండే వాడు క్లాసు 'ఫస్టు' మార్కులన్నీ అతడికే వచ్చేవి. తల్లి తండ్రి 'సంతోషం' అన్నా, అనసూయ మాత్రం మహ సంబర పడిపోయేది. అతడికి ఇష్టమైన వంట కాలన్నీ చేసి పెట్టేది. ఇంటికి వచ్చిన వాళ్ళందరికీ 'మా కొండగాడికి 'ఫస్టు' మార్కు వచ్చిందని' ముఖం ఇంత చేసుకుని ఘనంగా చెప్పుకునేది.

జ్ఞానం వచ్చినప్పటి నుండీ కొండ్రావు ఓ పిల్లపై మనసును పారేసుకున్నాడు. ఆ పిల్ల అతడి స్వయానా మేనమామ నరసింహంగారి కడసారి సంతానం పాప ఆ పిల్లపేరు వసంత. ఆ పిల్ల కొండ్రావు కనపడా కూడా 'కొండ బావా' అంటూ తిరిగేది.

వసంత కొండ్రావు కన్నా సుమారు అయిదేళ్ళు చిన్నది. అన్నపూర్ణమ్మ ఆ పిల్లని ముద్దుగా 'కోకిలా' అని పిలుస్తుండేది. అనసూయమ్మ ప్రేమతో 'అమ్మాయీ' అనేది. ఇక నరసింహంగారు కొండ్రావును 'అల్లుడూ' అనే వారు. 'మా కొండ తెలివైన వాడని' అనుకుని మహా సంతోష పడేవారు.

సంవత్సరాలు గడిచినై. కొండ్రావు 'ఎస్సెల్సీ' పాసై కాలేజీలో చేరాడు.

వయసొచ్చిన మగవాడు అందమైన ఆడపిల్లలవైపు చూడ్డంలో వింతేమీ లేదు. అయితే అందమైన కాలేజీ అమ్మాయిలు కొండ్రావు తనవైపు చూస్తున్నప్పుడు 'ఆ పల్లెటూరివాడు మనవైపు అలా చూస్తాడేమిటీ?' అనుకుని చెవులు కొరుక్కునే వారు. 'లెక్చరర్లకు అతడంటే ప్రత్యేకమైన అభిమానం వుండేది. ఎప్పుడూ 'ఫస్టు'మార్కులు తెచ్చుకుంటూ వుండడం వల్ల. ఇడ్లీ పప్పు రుబ్బినట్టు పుస్తకాలను రుబ్బేసి అతడి క్లాసు అమ్మాయిలు 'ఫస్టు' మార్కు తెచ్చుకుందామని ఎంతగా ప్రయత్నించినా ఫలించేది కాదు. వాళ్లు కొండ్రావుకు 'జాంబవంతుడు' అని పేరు పెట్టుకున్నారు. అతడికి 'ఫస్టు'మార్కు వచ్చిందని లెక్చరరు చెప్పినప్పుడు 'జాంబవంతుడి డౌన్ డౌన్' అనుకునే వారు కసిగా. అబ్బాయిలు కొండ్రావు 'హిప్పీ' అని పైకే అనేవారు.

నాలుగేళ్ళు గడిచినై. కొండ్రావు 'బి. ఏ' ఫస్టు క్లాస్‌లో పాసైనాడు. రుక్మిణి ఎస్సెల్సీ పాసయింది. ఆమె యుక్తవతి అయింది. ఎలుక తోక జెడ బారెడు పొడుగైంది. ఇప్పుడు కొండ్రావును 'పల్లెటూరివాడు' అనడం మానేసి ప్రేమతో 'అన్నయ్యా' అంటోంది.

రుక్మిణి కాలేజీలో చేరాలని వుబలాట పడింది కాని. అనసూయమ్మ మొదట్లోనే అడ్డుపుల్ల వేసింది.

"ఒరేయ్ అన్నయ్యా.... దానికి వయసొచ్చింది.... త్వరలో పెళ్ళి చేసెయ్యక ఆడకూతురికి అంతకన్నా చదువు అనవసరం:" అంటావిడ పరంధామయ్యగారితో.

ఆవిడ మాటకు ఎదురు చెప్పగల ధైర్యం అన్నపూర్ణమ్మకు కాని, పరంధామయ్యగారికి కాని లేదు. ఆవిడకు ఎదురు చెప్పగలిగినవాడల్లా కొండ్రావు. రుక్మిణి అన్నగారి సహాయాన్ని అర్థించింది. తగిన సమయం చూసి మేనత్తను ఒప్పించగలిగాడు కొండ్రావు.

"ఒరేయ్ కొండా .... నీ మాట కాదనడ మెందుకని వూరుకున్నాను కాని

ఆడకూతురికి అంతకన్నా చదువు అనవసరంగా .... పనేకానీ ...." అంది అనసూయమ్మ.

ఫలితం — రుక్మిణి కాలేజీలో చేరింది.

కొండల్రావుకు ఆంధ్రా యూనివర్సిటీలో 'ఎమ్మే'కి సీటు వచ్చింది అతడు పై వూరు వెళ్ళడం అనసూయమ్మకు ఇష్టం లేదు. కానీ పై చదువుకు వెళుతూండడంవల్ల ఎదురు చెప్పలేకపోయింది. కొండల్రావు విశాఖపట్నం వెళ్ళిపోయాడు. వెళ్ళేముందు వారానికో ఉత్తరం వ్రాస్తానని మేనత్తకు మాట ఇచ్చాడు కొండల్రావు. అతడు యిచ్చినమాట నిలబెట్టుకున్నాడు అనసూయమ్మ ఉత్తరం అందడమే తరువాయి సమాధానం వ్రాసి పడేసేది. వేళపట్టున భోజనం చెయ్యమనీ, రాత్రిపూట ఎక్కువసేపు మెలకువగా వుండద్దని, పళ్ళు, ఫలాలూ, పాలూ తీసుకోమనీ, ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోమనీ మరీ మరీ వ్రాసేదావిడ.

మూడు నెలలు గడవకుండానే జ్వరం పడి ఇంటికి వచ్చేశాడు కొండల్రావు. అనసూయమ్మ అతడిని చూసి, 'బంతిలా ఉండే పిల్లాడు పుల్లలా అయిపోయాడ'ని కళ్ళ నీళ్లు పెట్టుకుంది. అనసూయమ్మ శుశ్రూషవల్లనైతేనేం, మందువల్లనైతేనేం, కొండల్రావు జ్వరం నాలుగో రోజుకల్లా తగ్గింది.

"అన్నయ్యా" .... పిల్లవాడిని ఆ "హాస్టలు" భోజనం పడ్డంలేదు....నే వెళ్ళి వేడికింత వండిపెడతాను...." అంది అనసూయమ్మ

"వదినకు వాడంటే ఎంత ప్రేమ" అనుకుంది అన్నపూర్ణమ్మ.

"ఎందుకే అనసూయా....అనవసరపు శ్రమ..." అన్నారు పరంధామయ్యగారు.

"శ్రమేమిట్రా అన్నయ్యా వాడు లేకపోతే నాకు తోచడంలేదు నువ్వు నామాట కాదనకు...."

పరంధామయ్యగారు ఎదురు చెప్పలేకపోయారు. కొండల్రావు ఎగిరి గెంతు వేశాడు. అతడు విశాఖపట్నం వెడుతూ.

"ముందు నే వెళ్ళి ఓ చిన్న వాటా

అద్దెకు చూస్తాను అత్తా....ఆ తర్వాత నువ్వు వచ్చేద్దువు గాని..." అన్నాడు.

వెళ్ళిన వారం రోజులకల్లా అద్దె ఇల్లు కుదుర్చుకుని, రాజమండ్రి వచ్చి [illegible] మరునాడే మేనత్తను తీసుకుని [illegible] వెళ్ళిపోయాడు [illegible].

కొండల్రావు "ఎమ్మే" ప్రీవియస్ పాసయ్యాడు. [illegible] "[illegible]" పాసయింది.

[illegible] పెళ్ళి [illegible], వసంత [illegible] చేరింది.

మరో [illegible] గడిచాక కొండల్రావు 'ఎమ్మే' ఫస్టు క్లాసులో పాసైనాడు. అన్నపూర్ణమ్మకేమి, [illegible] తెలిసిన వాళ్ళందరికీ కొండ ఎమ్మే ఫస్టుక్లాసులో పాసైనట్లు చెప్పుకుంది.

వసంత పి యు సి పాసై, బి ఎ లో చేరింది.

ఆ తర్వాత కొద్దిరోజులకు కొండల్రావుకు రాజమండ్రిలోనే ఓ "బ్యాంకి"లో ఉద్యోగమొచ్చింది. అనసూయమ్మ సంతోషానికి అంతులేదు. మొదటి నెల జీతం రాగానే అతను ఓ నేతచీర కొనిపెట్టాడు. కొండల్రావు. "ఓ రేయ్ కొండా .... కొందర్లో నువ్వు "పెయింటు"లై పోవాలా [illegible]."

కొడుక్కి ఉద్యోగం రాగానే పెళ్ళి చేసేద్దామనుకున్నారు నరసింహయ్యగారు. నరసింహంగారు కూడా కూతురి పెళ్ళి చెయ్యాలన్న కంగారులోనే వున్నారు.

తన కూతుర్ని తన కోడలుగా చేసుకుంటామని అక్కా, బావగారూ మాట ఇచ్చారు. అంతవరకూ బాగానే వుంది. అయితే మేనల్లుడు "ఎమ్మే" పాసయి "బ్యాంకి"లో ఉద్యోగస్తుడు అయినప్పటి నుండి పిల్లనిస్తామంటూ ఎక్కడెక్కడినుంచో వచ్చేవాళ్ళ సంఖ్య రోజురోజుకీ ఎక్కువై పోతోంది [illegible] ఇస్తామని వస్తున్నారు [illegible] [illegible] ఏమంత తొందరొచ్చింది అంది.' అయితే ఆమె ఇంకా చదవడానికి నరసింహంగారు ఒప్పుకోలేదు. కాంతమ్మ "[illegible]" అంటూ విసుక్కుంది.

ఆఖరికి వసంత కొండల్రావుతో అంది

"నాకు బి.ఎ పూర్తిచెయ్యాలని వుంది బావా....మన పెళ్ళి మరో మూడేళ్ళు వాయిదా పడేటట్టు చూడు...."

"సరే"నని ఆమెకు మాటిచ్చి మేనమామతో అన్నాడు కొండల్రావు.

"పాపని చేసుకునేది నేను మామయ్యా అదింకా చదువుకుంటాననిచెప్పింది వదిలేయండి....ఇంకెంత మూడేళ్ళే కద...దాని బి.ఏ పూర్తవగానే చేసుకుంటాను. మరో

సంబంధం ఒప్పేసుకుంటానేమోనని బెంగ పడక్కర్లేదు ... నేను పాపను తప్ప మరో పిల్లను చేసుకోను..."

నరసింహంగారు అతడి మాటను కాదనలేకపోయారు.

"అనసూయమ్మకు "టైఫాయిడ్" జ్వరం వచ్చింది. పరంధామయ్యగారు తన్నుకు మానుకొని వైద్యం చేయించారు. అన్నపూర్ణమ్మ ఎల్లవేళలా ఆవిడ మంచం దగ్గరే కూర్చునేది. ఇక కొండలరావు సంగతి సరేసరి. "బ్యాంకి"కి వెళ్ళినా అతడి మనసు మాత్రం ఆవిడ దగ్గరే వుండేది. వారం రోజులు జ్వరంతో బాధపడి శాశ్వతంగా కన్నుమూసిందావిడ. ఆఖరి క్షణంలోకూడా "కొండా" అని కలవరిస్తూనేవుంది.

అనసూయమ్మ మరణం తర్వాత కొండలరావులో చలాకీతనం అదృశ్యమైంది. ఎల్లవేళలా ఆవిడను గురించే కలవరిస్తున్నాడు. అతడు ఈ దెబ్బనుండి కోలుకునేసరికి పరంధామయ్యగారికి కేన్సర్ వ్యాధి వచ్చింది. వ్యాధి ముదిరేవరకు కనుక్కోవడంవల్ల ఎంత డబ్బు ఖర్చుపెట్టినా, పట్నంనుండి పెద్ద డాక్టర్లను పిలిపించి మందులు తీసుకున్నా వ్యాధి తగ్గుముఖంపట్టిందికాదు. సుమారు నాలుగు నెలలు మంచంలో తీసుకుని మరణించారాయన.

కొండలరావు ఉద్యోగంలో చేరి మూడేళ్ళుకావస్తున్నది. వసంత బి.ఏ పరీక్షలు ముగిసాయి.



కాంపౌండర్: 'ఎందుకు డాక్టర్ అంత [illegible] మీ [illegible] మీరు చేశారు, ఆ రోగి పోయాడు [illegible] మరీ అంత బాధపడకండి డాక్టర్!

డాక్టర్: అసహ్యం కాదు నా బాధ నీకేం తెలుస్తుంది. నా బిల్లు చెల్లించకముందే రోగి పోయాడని [illegible] ఏడుస్తుంటే!

నరసింహంగారూ, అన్నపూర్ణమ్మ "కొండలరావు-వసంతలపెళ్లి ఎప్పుడు చేసేద్దామా?" అన్న ఆతృతతో వున్నారు.

కొండలరావు వసంత తనది ఎప్పుడవుతుందా? అన్న ఆతృతతోనే వున్నాడు మరి వసంత?-

కాలేజీలో చేరేంతవరకూ ఆమె మనసు వంకనూ కొండలరావే ఆక్రమించుకున్నాడు కానీ ఆ తర్వాత హిందీ, ఇంగ్లీషు, తెలుగు సినిమాలు తెగ చూసింది; తెలుగు నవలలు చదివింది. అన్నింటిలోనూ నాయకుడు అందగాడు. ఏ నాయకుడికీ పళ్ళెత్తులేదు. మరి కొండ

బావ పళ్ళు భరించలేనంత ఎత్తు. ముందు పై పళ్ళు మరీను. కొంచెం పెదవి కదిలితే చాలు అవి బయటపడతాయి. అందుకు తోడు ఆమె స్నేహితురాళ్ళు తరచుగా అనేవారు "మీ బావకి పళ్ళు అంత ఎత్తేమిటే వసంతా? అతగాడు నీకు భర్త అవుతాడంటే మాకు నీ మీద జాలిపుట్టుకు వస్తోందే"

కొత్తల్లో వాళ్ళు అలా అంటూంటే వసంత వూనకొనేదికాదు. వాళ్ళమీద తిరగబడేది. రానురాను వాళ్ళ మాటల ప్రభావం ఆమెపై పడింది. అతడిని చూసినప్పుడల్లా వాళ్ళమాటలే గుర్తుకి వచ్చేవి. రానురాను అతడి పళ్ళను చూస్తుంటే రోత పుట్టుకురాసాగింది. అయితే యీ విషయం తల్లిదండ్రులకుగాని, కొండల్రావుకుగాని చెప్పలేదు. 'తన చదువు పూర్తి అయ్యేవరకు వాళ్లు పెళ్ళిసంగతి ఎత్తరు. ఆ తర్వాత సంగతి చూసుకోవచ్చు' అనుకుందామె.

కొండల్రావుకు 'తనపళ్ళెత్తు' అన్న సంగతి 'బ్యాంకి' లో ప్రతి రోజూ ఎవరో ఒకరు గుర్తుచేస్తూనే వుంటారు. ఎవరినైనా తనదగ్గిరకు పంపవలసి వచ్చినప్పుడు 'ఆ తెల్లచొక్కా ఆయనదగ్గిరకి' అనో, 'గళ్లచొక్కా ఆయన దగ్గిరకి' అనో అనరు. 'ఆ పళ్ళెత్తాయన దగ్గిరకెళ్ళండి' అంటారు. వాళ్ళలా అన్నప్పుడు వాళ్ల పళ్లు రాలగొట్టాలనిపిస్తుంది కొండల్రావుకు!

* * *

'బి. ఏ.' రిజల్ట్సు వచ్చాయి. వసంత సెకండు క్లాసులో పాసైంది. నరసింహంగారు కూతురి పెళ్ళి త్వరలో చేసెయ్యాలన్న నిర్ణయానికి వచ్చారు. సంబంధం చూసుకోవాల్సిన అవసరంలేదు. తన కొడుకు పెద్దచదువు చదివినా, మంచి ఉద్యోగంలో వున్నా అక్కగారు మంచిది కాబట్టి తన కూతురుని కొడుక్కి చేసుకుంటానంది. తను ఆట్టే కట్నం ఇవ్వలేనని ఆవిడకి తెలియదు కనుకనా!

"వచ్చేనెలలో రెండు మూడు ముహూర్తాలున్నాయి. పాప పెళ్ళి చేసేద్దాం..." అన్నారాయన శాంతమ్మతో.

శాంతమ్మ కూతురి పెళ్ళి చేసేద్దామని భర్తదగ్గిర నాలుగేళ్ళుగా పోరుతూనే వుంది. ఆవిడ భయమల్లా వదినగారు కట్నం ఆశతో పై సంబంధం ఒప్పేసుకుంటుందేమోనని! ఆవిడ భయపడినట్లు జరగలేదు. అయితే యిప్పటికే ఆలస్యమైంది ఇంకా ఆలస్యం చేస్తే సంబంధం చెయ్యిజారవచ్చుకూడా!

ఆవిడ సంతోషంతో తల వూపింది

"దానికూడా చెప్పు" అన్నారాయన.

ఆవిడామాట చెప్పినప్పుడు-

"ఈ పెళ్లి నాకిష్టంలేదమ్మా"

అంది వసంత.

శాంతమ్మ నిర్ఘాంతపోయింది. తన కూతురికేమైంది? ఎప్పుడూలేనిది ఇవ్వాళ ఇలా మాట్లాడుతోందేమిటి?

ఆ తర్వాత శాంతమ్మ నయాన,భయాన

చెప్పిచూసింది. వసంత మనసు మారలేదు. నరసింహంగారు నరసింహావతారమే ఎత్తారు. లాభం లేకపోయింది, వసంత ఏడ్చి రాగాలు పెట్టింది; అన్నం తినకుండా పస్తులు పడుకుంది.

చివరకు నరసింహంగారికి విసుగెత్తి 'దాని ఖర్మ' అనుకొని వూరుకున్నారు. ఈ విషయం అన్నపూర్ణకు కానీ, కొండలరావుకు కాని తెలీదు.

వారం రోజులు గడిచిపోయాయి. ఓ రోజు సాయంత్రం నరసింహంగారు అన్నపూర్ణమ్మ ఇంటికి వెళ్ళారు. ఆ సమయాన కొండలరావు ఇంట్లో లేడు. కొంచెం సేపు అక్కతమ్ముళ్ళు లోకాభిరామాయణం మాట్లాడుకున్నారు. ఆ తర్వాత అన్నపూర్ణమ్మ అంది:

'ఇంతకాలమూ పిల్ల చదువుకుంటోందని పెళ్ళి వాయిదా వేశాం. ఇప్పుడు దాని చదువు పూర్తయింది.... వాళ్ళిద్దరికీ ముడిపెట్టేస్తే మన బాధ్యత తీరుతుంది.... నాకా వయసు పైబడుతోంది. వచ్చే నెలలో ముహూర్తాలున్నాయట .. పురోహితుడిని కలుసుకొని ఓ ముహూర్తం స్థిరపరచు....

నరసింహంగారు చాలాసేపు మాట్లాడలేదు.

"ఏమిటి తమ్ముడూ ఆలోచిస్తున్నావ్? కట్నాలూ, కానుకలూ, అడుగుతానని భయపడుతున్నావా?....నువ్వు ఆ భయం పెట్టుకోనక్కర్లేదు ...."

అక్కగారి మంచితనానికి నరసింహంగారి కళ్ళు చెమర్చాయి. ఆవిడవైపు ఒక్కసారి చూసి, తలదించుకుంది.

'దానికి ఈ పెళ్ళి ఇష్టం లేదట అన్నయ్యా....' అన్నారు.

అన్నపూర్ణమ్మ విస్తుపోయింది. ఆయన మాటలు ఆవిడకు నమ్మశక్యం కాలేదు.

"ఏమిటంటున్నావ్ తమ్ముడూ...."

"అవునే అక్కయ్యా .... అది కొండలను చేసుకోడానికి ఇష్టపడ్డంలేదు...."

"ఎందుచేత?..."

"ఏమోనే అక్కయ్యా .... వాడికి ఇంక్కా చెప్పినట్లు చెప్పాను. ' ఈ చదువుకున్న పిల్లకి వద్దురా బాబూ'' అని ... చెప్పాను....లేదు... ఆ చదువు ఫలితం అది... దానికి నయానా, భయానా చెప్పి లాభం లేదు ...దాని మనసు మారింది కాదు. దాని పద్ధతుల నాకు తెలుసు . ఏ వంశాన పెళ్ళిచేసినా, ఏ మూతిగానో మారుతుంది. నా భయం

అన్నపూర్ణమ్మ దీర్ఘంగా నిట్టూరుస్తూ,

'దానికిష్టంలేని పెళ్ళి చెయ్యను కుదురులే... అంది.

"కొండకు వెంతక్కావే అక్కయ్యా లావకాకపోతే మరో పిల్ల దానికి నీ కుంచితనమూ ఏడి మంచితనమూ అర్థం కావడంలేదు ...నదేదాని ఖర్మ... కొండకి ఎంతక్కావా మంచి ఉద్యోగంలో వున్నాడు బుద్ధిమంతుడు ... వాడికి రాజాలాంటి సంబంధం చూస్తాను....వచ్చే నెలలోనే వాడి పెళ్ళి చేసేద్దాం....నువ్వేం దిగులు పడకు...."

రీకటి వర్షంతో నరసింహంగారు వెళ్ళిపోయారు. అన్నపూర్ణమ్మ చాలా సేపు ఆలోచిస్తూనే కూర్చుండిపోయింది

* * *

ఓ రోజు సాయంత్రం కొండల్రావు ఇంటికి వచ్చేసరికి అన్నపూర్ణమ్మ పెళ్ళిళ్ళ పేరయ్యగారితో మాట్లాడుతోంది. కొండల్రావు ఆశ్చర్యపోయాడు. తన తల్లి పెళ్ళిళ్ళ పేరయ్యగారితో మాట్లాడవలసిన అవసరమేమిటో ఆ తర్వాత 'తల్లిది నలుగురికి సహాయంచేసే మనస్తత్వం కాబట్టి ఎవరికో సంబంధాలు అడుగుతోందని సమాధానపడ్డాడు. తన గదిలోకి పోయి కూర్చున్నాడు.

"పిల్ల చదువుకుంది. బుద్ధిమంతురాలూ చక్కనిది, అయితే చాలు ....కొత్త మంచి వంశంలోని పిల్లని చూడండి—"

"ఆ అర్హతలున్న పిల్లలు చాలా మంది వున్నారమ్మా. కానీ ఓ విషయం ముందు చెప్పాలి. అబ్బాయి "ఎమ్మే" పాసయ్యాడు... 'బ్యాంకి'లో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ రోజుల్లో 'బ్యాంకి'లో ఉద్యోగంచేస్తున్న అబ్బాయిలకి పదివేలూ పదిహేనువేలూ కట్నం కావాలంటున్నారు. మీ మనసులో ఏముందో చెప్పండి—మీ అబ్బాయికి ఏపాటి కట్నం కావాలో...


కొండల్రావు ఉలిక్కిపడ్డాడు.

అన్నపూర్ణమ్మ నవ్వింది

"కట్నం ఆశ నాకు లేదండీ....అయిన కాస్త ఇచ్చేవెళ్ళారు....వాడికా ఉద్యోగం వుంది....ఏదో మా అంతస్తుకు తగినట్లు లాంఛనాలు జరిపితే అంతేచాలు..."

"దేశంలో మీలాంటివారేవుంటే, ఆడపిల్లల తండ్రులు పిల్లల పెళ్ళిళ్ళకోసం ఇన్ని అవస్థలు పడటమెందుకమ్మా... చూడండి .... మన కొండల్రావుకి మంచి సంబంధం తీసుకొస్తాను ....మరి నేను వెళ్ళిరానా అన్నపూర్ణమ్మగారూ..."

"మంచిది..."



కొండల్రావు ముఖం పాలిపోయింది. కొద్దిసేపు ఆలోచిస్తూ కూర్చున్నాడు. తల్లి తనకు పై సంబంధం చూసినట్లు చెప్ప వలసిన అవసరమేమిటి తల్లీ, మామయ్యా మాట మాట అనుకున్నారా? లేచి హాల్లోకి వచ్చాడు. ఇంతలో కాఫీ గ్లాసు పట్టుకుని అన్నపూర్ణమ్మ వచ్చింది. గ్లాసు అతడి చేతికిచ్చి

"అలా ఉన్నావేంరా కొండా..." అంది.

కొండల్రావు మారు మాట్లాడకుండా కాఫీ త్రాగాడు. ఖాళీగ్లాసు తల్లిచేతికిచ్చాడు. ఆవిడ వెనుతిరిగి వెళుతూ ఉంటే

"ఎవరికమ్మా సంబంధం చూడమని పెదయ్యగారికో చెబుతున్నావ్.." అన్నాడు.

"నీకేరా...."

"నాకా...?"

"అవున్రా కొండా...విన్నూ లేమకోటాని పాప ఇష్టపడటంలేదట నీకేంతక్కువ ... ఆ కాకపోతే మరొకర్తె ... దానికన్నా అందమైన పిల్లనితెచ్చి పెళ్ళిచేస్తాను ... నువ్వు అనవసరంగా మనసు పాడుచేసుకోకు ......"

కొండలావు పాలిపోయిన ముఖంతో ఆవిడవైపు చూసాడు. ఆవిడలోపలికి వెళ్ళిపోయింది.

కొండల్రావు కొంతసేపు ఆలోచిస్తూ కూర్చుండిపోయాడు. ఇంత క్రితం తల్లి మామయ్యా మాటా మాటా అనుకున్నారేమో? అనుకున్నాడు. అది కాదు విషయం. పాప ఇష్టపడటంలేదట. ఆ విషయం తను ఎలా నమ్మగలడు? పాపకు

తనంటే ఎంత ఇష్టమో తనకు తెలుసు. అలాంటిది ఒక్కసారిగా దాని మనసు ఎందుకు మారిపోయింది?

"పాపను అసలు విషయం అడగాలి" అనుకున్నాడు కొండల్రావు. వెంటనే ముఖం కడుక్కొని బట్టలు మార్చుకున్నాడు. బయల్దేరుతుంటే,

"ఎక్కడికిరా వెళుతున్నావ్ కొండా. వంటయింది. భోజనం చేసి వెళ్ళకూడదూ?" అంది అన్నపూర్ణమ్మ.

కొండల్రావు తల్లిపై విరుచుకు పడ్డాడు.

"గోడాట్లోకే అమ్మా... పనిమీద వెడుతున్నప్పుడు ఎక్కడికి వెళుతున్నావని అడగొద్దని ఎన్నిసార్లు చెప్పాను?...."

అన్నపూర్ణమ్మకు అతడికి అంత కోపం ఎందుకువచ్చిందో అర్థంకాలేదు. కొండల్రావు గబగబా అడుగులు వేస్తూ వెళ్లిపోయాడు.

* • *

"రారా కొండా.... ఈ మధ్య నువ్వు మా ఇంటికి రావడమే లేదు..." అన్నారు నరసింహంగారు.

"పాప ఇంట్లో వుందా మావయ్యా?"

"మేడమీద వున్నట్టుంది చూడు."

కొండల్రావు వడివడిగా అడుగులు వేస్తూ మేడమీదకు దారితీశాడు. నరసింహంగారు అతడివైపు చూస్తూ నిలబడ్డారు. కొండల్రావు వెళ్ళేసరికి వసంత వారపత్రిక చదువుతోంది.

"పాపా...."

వసంత తలెత్తి అతడివైపు చూస్తూ,

"రా బావా. నువ్వీమధ్య మా ఇంటికి రావడమే లేదు." అంది,

కొండల్రావు వెళ్ళి ఆమె పక్కన కూర్చున్నాడు. కొద్ది క్షణాలు వారిద్దరి మధ్యా మాటల్లేవు.

"పాపా! ఓ మాట అడుగుతాను. చెబుతావా?"

"ఏమిటది బావా?"

"మన పెళ్ళికి నువ్వు ఇష్టపడలేదట. నిజమేనా?"

వసంత చూపు మరోవైపు మరల్చుకుని మెల్లిగా

"నిజమే బావా." అంది.

కొండల్రావు మాటలు తడుముకుని,

"ఎంచేత పాపా?" అన్నాడు.

వసంత మాట్లాడలేదు.

"ఎంచేత పాపా .... ఇంతకాలమూ నిన్నే మనసులో దాచుకున్నాను. నువ్వు కూడా నేనంటే ఇష్టపడుతున్నావనుకున్నాను. నేనంటే నీకెందుకు ఇష్టం లేదు? నా చదువు కాదా? నా ఉద్యోగం చాలదా? నేను మంచివాణ్ణి కానా? చెప్పు పాపా?"

వసంత కాసేపు ఆలోచిస్తూ వుండిపోయింది. చివరకు

"నువ్వు చాలా మంచివాడివి బావా. నీలాంటి వాళ్ళు అరుదుగా కన్పిస్తారు. నువ్వు చదివిన చదువు చిన్న చదువు

కాదు. ఎమ్మే పాసయ్యావు నీ వుద్యోగం చిన్నది కాదు. బ్యాంకిలో చక్కటి ఉద్యోగం. కానీ .... " అంది.

"కానీ .... ఏమిటది పాపా?"

"నీ పళ్ళు బావా .... ముందుకు పొడుచుకొచ్చి చాలా అసహ్యంగా వుంటాయి బావా. ఆ పళ్ళు సరిగా వుండి వుంటే నువ్వు చాలా అందగాడివై వుండే వాడివి."

"... ...."

"కోపం వచ్చిందా బావా .... నువ్వు చాలా మంచి వాడివి. నువ్వంటే నాకు చాలా యిష్టం. కాని పెళ్ళి మాత్రం చేసుకోలేను. నన్ను అపార్థం చేసుకోకు బావా "

కొండలావు దీర్ఘంగా నిట్టూర్చి, "వస్తాను పాపా," అంటూ లేచాడు

అతడు వెళ్ళిపోతూంటే నరసింహం గారు పిలిచారు. అతడు వినిపించుకోలేదు. ఆయనకు కూతురిపై ఎక్కడలేని కోపమూ వచ్చింది

ఆ రాత్రి కొండలావుకు నిద్ర పట్టింది కాదు. తన పళ్ళపై ఎక్కడలేని కోపమూ

వచ్చింది. కసిగా ముందు పళ్లు చేత్తో లాగి చూశాడు. అవి బలంగా వున్నాయి.

• • •

ఆ మరునాడు కొండల్రావు తన ప్రేమ కథను మిత్రుడైన ప్రకాశానికి చెప్పి, "ఈ పళ్ళవల్ల నా ప్రేమ భగ్నమవుతోంది ప్రకాశం" అన్నాడు.

"రూపంలో ఏముంది కొండల్రావ్? మనసు మంచిదవ్వాలి. ఈ చదువుకున్న అమ్మాయిలింతే. వాళ్ళకు పైపై మెరుగులు కావాలి. ఆ తర్వాత అనుభవిస్తారు. నువ్వు అనవసరంగా బెంగపడకు. నాకు తెలుసున్న పళ్ళ డాక్టరుగారున్నారు. సాయంత్రం ఆయన దగ్గరకు వెడదాం" అన్నాడు ప్రకాశం.

ఆ సాయంత్రం ప్రకాశం కొండల్రావును పళ్ళ డాక్టరుగారి దగ్గరకు తీసుకు వెళ్ళాడు. ఆయన పేరు దశరథరామయ్య. అరవయ్యేళ్ళ వయస్సు వాడాయన. తన పళ్ళ ఎత్తు తగ్గడానికి మార్గం అడిగాడు కొండల్రావు. ఆయన అతని పళ్ళను పరీక్షించి చూసారు. 'చూడు బాబూ! ముందు పళ్ళమీద ప్రయోగాలు చెయ్యటం ప్రమాదం. కొత్త కదుల్తూంటే అవి పీకేసి కొత్త పళ్లు కడుతాను. నీ పళ్ళు చాలా బలంగా వున్నాయి, అవి పీకితే కంటి చూపు దెబ్బతినే ప్రమాదం వుంది. నువ్వింకా కుర్రాడివి. ఆ పళ్లు కాస్త ఎత్తుగా వుంటే నీకు నష్టమేమిటి?" అన్నారాయన.

'నీ నీతి బోధలు ఎవడిక్కావాలి?' అని కసిగా అనుకున్నాడు కొండల్రావు. రాత్రి కంటిపై కునుకులేదు.

• • •

ఆ మరునాడు సాయంత్రం ప్రకాశం కొండల్రావును మరో పళ్ళ డాక్టరు దగ్గరకు తీసుకు వెళ్ళాడు. ఆయన యువకుడు. కొండల్రావు పళ్ళు పరీక్షించి "దానికేం" అనేశాడు.

కొండల్రావుకు సంతోషమైంది. 'యంగ్ బ్లడ్'ను మెచ్చుకున్నాడు. ముందు రోజు చూసిన డాక్టరు ముసలివాడు కాబట్టి తనవల్ల కాదని చెప్పలేక భయపెట్టేశాడు.

"పై పళ్ళకి 'క్లిప్' అమరుస్తాను... కొద్ది రోజుల్లోనే మీ పళ్ళ ఎత్తు తగ్గుతుంది, అసలు మీ పళ్లు ఎత్తుగా వుండేవంటే ఎవరూ నమ్మలేరు. అయితే నా 'ఫీజు' యాభయి రూపాయలు."

కొండల్రావు అయిదు పదులూ తీసి ఆయన చేతిలో పెట్టేశాడు. ఆయన 'క్లిప్పు' అమర్చి, ఓ పదిరోజులు పోయాక కనిపించమన్నాడు.

ప్రకాశమూ, కొండల్రావూ ఇళ్ళకు బయలుదేరారు. దారిలో కొండల్రావు ఆ డాక్టరుగారిని తెగ మెచ్చుకున్నాడు. అలాంటి డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళినందుకు ప్రకాశానికి అభినందనలు తెలుపుకున్నాడు.

తను 'క్లిప్పు' అమర్చుకున్నట్లు కొండల్రావు తల్లికి చెప్పలేదు. కొద్ది

రోజులు పోయాక తల్లి తనను చూసి ఆశ్చర్యపోవాలి. పాప వచ్చి 'నాకు నువ్వే కావాలి బావా' అనాలి!

ఆ రాత్రి అందమైన కలగన్నాడు కొండల్రావు. దాన్లో తనూ, పాపా ఒకరి ప్రక్క ఒకరు ఓ నందనోద్యానవనంలో విహరిస్తున్నారు పాప తనపై వాలిపోయి అరమోడ్పు కన్నులతో 'నీ హృదయంలో కాస్త జాగా ఇయ్యి బావా' అంటోంది.

* * *

తెల్లవారేసరికి, పక్కెత్తు మాట దేవు డెరుగు! కొండల్రావుముఖం ఇంత లావున వాచి, జాంబవంతుడి ముఖంలా తయారైంది. పళ్ళపోటు ఆరంభమైంది దానికి తోడు జ్వరంకూడా తగిలింది, కొండల్రావు ఆవిషయం తల్లికి చెప్పక తనలోనే దాచుకున్నాడు, బాధ ఓర్చుకున్నాడు, బాధ పడితేనే కదా ఫలితం దక్కేది?

పళ్ళు తోముకుంటూంటే పళ్ళు బాధ పెట్టాయి. కాఫీ త్రాగుతూంటే పళ్ళు 'జివ్వు' మన్నాయి. అతడి ముఖాన్ని చూసి,

"అదేమిట్రా కొండా... ముఖం అలా వాచిపోయింది!" అంటూ కంగారు పడిపోయింది అన్నపూర్ణమ్మ.

"ఆ... ఏమీ లేదమ్మా. రాత్రి దోమలు తెగకుట్టేశాయి," అంటూ అబద్ధమాడాడు కొండల్రావు.

ఆఫీసువేళకి నాలుగు మెతుకులు కొరికి భోజనమయిందనిపించాడు కొండల్రావు. ఆ తర్వాత అద్దంలో తన ముఖాన్ని చూసుకుని, బ్యాంకిలో అందరూ తనని చూసి నవ్వుతారని. బ్యాంకికి సెలవు చీటీ పంపాడు ఏం తోచక పడుకున్నాడు. అంతకంతకూ పళ్ళ సలుపు ఎక్కువైంది దానికి తోడు జ్వరమూ ఎక్కువైంది. ఆ సాయంత్రానికి పళ్ళ కాలే జ్వరం వచ్చేసింది అన్నపూర్ణమ్మకు ఏం చెయ్యడానికి తోచక నరసింహంగారికి కబురు పంపింది. ఆయన వచ్చి మేనల్లుడి పరిస్థితి చూశారు ఉన్నట్టుండి జ్వరం ఎందుకు వచ్చిందో, ముఖం ఎందుకు వాచిందో ఆయనకు అర్థమైంది కాదు.

"మొహం వాచిందేమిట్రా కొండా" అన్నారాయన.

'పాపను చేసుకోవడానికి కారణం నా పక్కెత్తు మామయ్యా ....

మూడు రకాల ఉపన్యాసాలు

మూడురకాల ఉపన్యాసాలున్నాయి. ఒకటి ముందుగా మాట్లాడదామనుకునేది, రెండోది నిజంగా మాట్లాడేది. మూడోది అంతా అయిపోయాక 'ఇలా' ఉపన్యసిస్తే బాగుండేది అనుకొనేది,

అంతేత పళ్ళు ఎత్తు తగ్గడానికి 'క్లిప్స్' పెట్టించుకున్నాను. దీనికంత కంగారు పడా ల్సింది లేదు' అన్నాడు కొండలరావు.

మేనల్లుడి మనస్సు తెలిశాక నరసింహం గారి కళ్ళు చెమర్చాయి. 'పాపం వీడి కెంత ప్రేమ! దానికోసం ఏదైనా చేస్తాడు. అలాంటివీడి దానికి అర్థం కావడం లేదు. బాహ్య సౌందర్యానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తోంది. అనుకూలుడైన భర్త దొరుకుతుంటే ఆడదానికి కావ ల్సిందేముంది!' అనుకున్నారాయన.

నరసింహగారు ఇంటికి వెళ్ళి శాంత మ్మతో అన్నారు.

"కొండకి జ్వరమొచ్చిందే శాంతా.... వాడికి పళ్ళెత్తు అంటే కాబోలు పోయి డాక్టరు దగ్గరకు వెళ్ళి 'క్లిప్స్' తగిలించు కున్నాడు. ఇప్పుడు లొంగుతుంటే లొంగు తాయా...? ముఖం వాచి, జ్వరం వచ్చి పడింది పాపం. వాడి మనసు అర్థంకావడం లేదు."

"దానికి నచ్చచెప్పాను. ఆడదానికి అనుకూలమైన భర్త దొర కడమే కావాల్సిందేముంది? పిచ్చిపాపి అందం కన్నా ఆ పిల్లాడికి దొరికేది ఏదో మేనమామ కూతురన్న అభిమానం తప్పితే...? దీనికి ఆ పిల్లాడి మనసు అర్థం కావడం లేదు."

తల్లి తండ్రుల సంభాషణ వసంత చెవిన పడింది. తను ఒక్కొక్కటి... అనవసరంగా 'క్లిప్స్' పెట్టించుకున్నాడా బావ? తన బావ ఎంత అమాయకుడు! పాతకేళ్ళ వస్తూనే ఆ పళ్ళు లొంగుతాయా

వసంత చాలాసేపు ఆలోచిస్తూ కూర్చుండిపోయింది. తనకు కాబోయే భర్తకు అందం వుంటే చాలా? అందం వుండి గుణం లేకపోతే? తన బ్రతుకు నరకం కాదా? బావకు తనంటే ప్రాణం. తనను పువ్వుల్లో పెట్టి చూసుకుంటాడు. తనను సుఖపెడతాడు. పెద్ద చదువు .... మంచి పుద్యోగం... ఆస్తి... అంతస్తు .... గుణం... ఇవి వున్నాయి కావలసినన్ని. పళ్ళు కాస్త ఎత్తయితే మాత్రం నష్టమేమిటి!

వసంత ఓ నిర్ణయానికి వచ్చి చీరా కొత్తది మార్చుకుంది. ముఖం శుభ్రంగా దిద్దుకుంది. జడలో మల్లెలు తురుముకుంది. జోళ్ళు వేసుకొని బయలుదేరుతూ, "ఓ సారి అత్తయ్య గారింటికి వెళ్ళొస్తానే అమ్మా" అంది తల్లితో.

శాంతమ్మ జవాబు చెప్పలేదు. ప్రశ్నా ర్థకంగా కూతురు వైపు చూస్తూ నిలబడి పోయింది.

వసంత వెళ్ళేసరికి అత్తయ్య హాల్లో దిగాలుగా కూర్చుని ఉంది.

"అదేమిటి అత్తయ్యా అలా కూర్చు న్నావ్....?" అంది వసంత.

"కొండకి జ్వరం వచ్చింది పాపా ......"

"మరేం భయం లేదులే అత్తయ్యా...."

అంటూ కొండలరావు గదిలోకి వెళ్ళింది వసంత.

వసంతను చూస్తూనే కొండలరావు లేచి

కూర్చున్నాడు. వసంతకుర్చీ అతడిమంచం దగ్గరకు జరుపుకుని కూర్చుంటూ.

"ఏమిటిబావా...ఇలాతయారయ్యావ్.." అంది.

"ఏంలేదు పాపా....నాకుపళ్ళెత్తుకాబట్టి కద నువ్వు పెన్నుచేసుకోటానికి ఇష్టపడ్డం లేదు....అంచేతక్లిప్పు పెట్టించుకున్నాను... కొద్దిరోజుల్లోనే పళ్ళెత్తు తగ్గు తుందని చెప్పారుడాక్టరుగారు...."

"నువ్వెంత అమాయకుడివి బావా.... ఎవరుబావా ఆడాక్టరు?....ఈవయసులోపళ్ళెత్తు తగ్గుతుందా? నీ అమాయకత్వాన్ని పూతంగా తీసుకొని డబ్బు గుంజాడు ఆడాక్టరు.."

కొండల్రావు వసంతవైపు జాలిగా చూస్తూ అన్నాడు.

"అయితే నాపళ్ళెత్తు తగ్గదా పాపా.... ఎప్పుడూ పోంచే మార్గమేలేదా?...."

"నీకు పళ్ళెత్తయితే వచ్చిన నష్టమేమీ లేదు బావా .. ముందుఆడాక్టరుదగ్గరకువెళ్ళి 'క్లిప్పు' తీయించేసుకునిరా. .."

"పాపా...."

"ఇన్నాళ్ళ నా మనసును కప్పిన తెర తీసి వేయండి బావా....నీ మంచి మనసుంది.., పళ్ళుకాస్త ఎత్తు గావుంటే నష్టమేమీ లేదు మా అమ్మ ఏమందో తెలుసాబావా?...."

"అత్తయ్య ఏమంది పాపా...."

"అదనానికి అనుకూలుడైన భర్తదొరకటం అదృష్టమట .... అంచేతనేనో నిర్ణయానికి వచ్చాను...."

కొండల్రావు ఉత్సాహంతో

"ఏమని పాపా...."అన్నాడు.

వసంత బోల్డుసిగ్గు పడిపోయి, చెంగు చెంగున గుమ్మందగ్గరకు వెళ్ళి, అతడివైపు చూసి కవ్వింపు స్వరంతో

"అమ్మ....ఆశ.... నేచెప్పను ...." అనేసి అన్నపూర్ణమ్మదగ్గరకు వెళ్ళింది. ఆవిడగుండెల్లో ముఖాన్ని దాచేసుకుంటూ,

"నన్ను క్షమించావని చెప్పు అత్తయ్యా...." అంది.


అన్నపూర్ణమ్మకు ఆమె మాటలు అర్థమైనాయి కాదు ఆమె జుత్తునిమురుతూ,

"ఎందుకే పిచ్చి పిల్లా...." అంది.

"మూర్ఖత్వంతో నీ మనసూ, బావ మనసూ, అమ్మ మనసూ నొప్పించాను అత్తయ్యా. ఇక మీ మాట కాదనను."

అన్నపూర్ణమ్మ వసంతను గాఢంగా కౌగలించుకుంది. వసంత మృదు మధుర మైన స్వరంతో మెల్లిగా అంది.

"ముందు బావను డాక్టరు దగ్గరకు వెళ్ళి ఆ 'క్లిప్పు' తీయించేసుకుని రమ్మని చెప్పు అత్తయ్యా. ఇప్పుడు నా కళ్ళకి బావ నవమన్మధుడిలా కన్పిస్తున్నాడు."



గణేష్ పాత్రో

(గత సంచిక తరువాయి)

24

"అందచేత మైడియర్ ఫ్రెండ్స్! ఇది చాలా సిల్లీగా కనిపించే వ్యవహారం. గానీ మనం సీరియస్‌గా తీసుకుని పూను కోవాలి లేకపోతే మనం నిజంగానే నవ్వుల పాలైపోతాం. ముందు చల్లగా వుండగా 'బంగారు' చుక్కలు సేవించండి. ఆ తర్వాత నా బంగారంలాంటి పథకాన్ని మీకు తెలియజేసాను." అంటూ సుబ్బారావు, అక్కడ చేరిన మిత్రులందరికీ గోల్డ్ స్పాట్ బాటిల్సు అందించాడు. అది సుబ్బారావింట్లోనే మేడ మీద హాలు. సుబ్బారావు పిలుపుమీద సుమారొక అరవైమంది హాజరయ్యారక్కడ. పది మంది వరకూ ఆడపిల్లలుకూడా వున్నారు. అందులో ఒకతె సుజాతకూడా వుంది. అబ్బాయిల్లో కృష్ణమోహన్ కూడా వున్నాడు.

పానీయాలు సేవించడం పూర్తి అయిన తర్వాత ప్రశాంతంగా కబుర్లు చెప్పుకుంటున్నట్టు ప్రారంభించారు చర్చలు.

"దేశాన్ని, ప్రపంచాన్ని తీసుకెళ్ళి మన పెద్ద చెరువులో ఎత్తెయ్యండి వాటిసంగతి మనకొద్దు. మన ఊరు మనం తీసుకుందాం ఏం? గజిబిజిగా మహా కంగారుగా సుళ్ళు తిరిగి పోతోంది మనూరు. ఏం జరిగింది?

సీరియస్

జరిగిన కథ

శ్యామలరావు, కృష్ణమోహన్ స్నేహితులు. మానసికంగా బాధపడే అమ్మాయిని మాత్రమే పెళ్ళి చేసుకోవాలని శ్యామలరావు ఆశయం. కృష్ణమోహన్ ప్రేమించిన సరోజనికి ఫిట్స్ జబ్బు వుండడంతో వారి పెళ్ళికి అతని తల్లి ఒప్పుకోదు. శ్యామలరావుకు సౌదామిని విచిత్రంగా పరిచయమవుతుంది. ఆత్మహత్య చేసుకోబోతున్న సౌదామినిని ఆ ప్రయత్నం నుంచి విరమించేలా చేశాడు. చిన్న వయసులోనే విధవైన తన చెల్లెల్ని చేసుకొమన్న స్నేహితుడు సాహూ కోరికను నిరాకరిస్తాడు శ్యామలరావు. ఫిట్సు జబ్బు వున్న సరోజను చేసుకోవాలని నిశ్చయించుకుంటాడు. కృష్ణమోహన్ తల్లి ఆడిన నాటకంతో శ్యామలరావు, సరోజల పెళ్ళి జరిగిపోతుంది. సరోజ నెమ్మదిగా కృష్ణమోహన్‌ని మరచిపోయి శ్యామలరావుని హృదయపూర్వకంగా ప్రేమించసాగింది. కృష్ణమోహన్ తన భర్త స్నేహితుడనీ, అతనికి తెలియకుండా ఎన్నో నాటకాలాడి తన పెళ్ళి జరిపించారని తెలిసిన సరోజ కృంగిపోతుంది. కృష్ణమోహన్‌కి సాయం చేసే ఉద్దేశంతో అతని మేనమామ కూతురు ముకుందను తీసుకొచ్చి తమ యింట్లోనే పెట్టుకొనే నిర్ణయానికి వస్తారు కృష్ణమోహన్ తల్లిదండ్రులు. ముకుంద తన చిలిపితనంతో కృష్ణమోహన్‌ని ఆకట్టుకోసాగింది. శ్యామలరావు హైదరాబాదు కాపురం పెట్టాడు. పత్నితోపాటు సాహూ అతని చెల్లెలు కూడా వెళ్ళారు. శ్యామలరావుకి సరోజనికీ మధ్య కృష్ణమోహన్ విషయంపై ఘర్షణ వచ్చింది. ఆ ఎవరితోనో ప్రేమ కలాపాలు సాగిస్తున్నావని ఆరోపించి దండించిన అన్ననూ, హితబోధ చెయ్యబోయిన శ్యామలరావునీ, వితంతువైన ఆడదానికి రక్షణ యివ్వని మగాళ్ళు, ఆ ఆడదానిపై నిందవేసి హింసించడానికి మాత్రం సిద్ధమౌతారని విమర్శించింది కుముదిని.

పిచ్చికుక్క కరిచేసినట్టు బెంబేలెత్తి పోతుంది ఎవడు కొడతాడు చెప్పుదెబ్బ? హూ బెల్స్ ది కేట్? అయ్య బాబోయ్ అని అందరం గుండెలు బాదేసుకుంటే ఎంత కాలం సాగుతుంది వ్యవహారం? ఏమిటి రెమెడీ? దానికెవడు రెడీ!! అదీ మన ప్రస్తుతాంశం. మైడియర్ కృష్ణమోహన్ సాబ్! కొంచెం పెళ్ళికొడుకు పోజు వొదిలేసి కాస్త కుర్రాడిలాగ కూర్చో కబుర్లు చెప్పు..." సుబ్బారావు పురమాయించాడు.

"ఉద్యమాలు అనేక రకాలుగా సాగిపోతున్నాయి బ్రదర్! అవన్నీ నాకు తెలియవుగానీ నామట్టుకు నేను అసహ్యించుకునేవి సమ్మెలు! సత్యాగ్రహాలు!! ఇవి ఘోరంగా వున్నాయి. మనూర్లో మొన్న మొన్న ఉల్లిపాయల ధర తగ్గించాలని

చెప్పి, ఊరంతా హోరెత్తించేశారు కుర్రాళ్లు."

"రైతో, చాలు. మచ్చుకొకటి చొప్పున మనవూర్లోని సమస్యల వివరాలు తీసుకుందాం ముందు." సుబ్బారావు వగంలో అపాడు, మోహన్ చెప్పింది ప్రాబ్లమ్ ఆఫ్ ఫోర్ మోస్ట్ ఇంపార్టెన్స్ నంబర్ వన్, పమ్మెలు. టూ. తంబూ మవ్వు చెప్పవోయ్!"

"లోకల్ ఎలక్షన్స్!" తంబూ చెప్పాడు.

"బావుంది. స్థానిక రాజకీయాలు. హఠాత్తుగా స్వతంత్రమొచ్చిన ప్రభావమని పెద్దలు చెప్తున్నారు. మూడు, స్టీవెన్స్"

"ఉద్యోగాలు దొరకటంలేదు గురూ!"

"కాదు" తంబు అడ్డించాడు, "దొరుకుతున్నాయిగాని అందరికీ దొరకడంలేదు. ఏటమిన్లు పుష్కలంగా వుండాలి. డబ్బు, పిపార్స్"

"రైటే గాని డబ్బుమీదకి మనం దండెత్తొద్దు. అది హెల్ప్‌లెస్ ప్రాబ్లమ్. జరుగుతూన్న అన్యాయాల్ని స్థూలంగా పరిశీలిద్దాం. నిరుద్యోగ సమస్య! మరింకేవిటి!" సుబ్బారావు సభ్యులవైపు చూశాడు.

"హెచ్చు ధరలు."

"రోగాలు"

"అప్పులు"

"సైక్లోనులు, దానమ్మ సిగ్గో సిరి!"

"జాతి బాధలు!"

"కక్షలు కావేషాలు!"

"అత్యాశలు"

"లవ్వు! తన్నల్ చెక్కా..."

"హత్యలు"


"అనాచారాలు"

అలా తలా ఒక్కొక్క సమస్య చెప్తూపోతూంటే — కృష్ణమోహన్‌కి ఆశ్చర్యంవేసింది. సుగి ఇన్ని సమస్యలతొటి సమాజమేనా ఏమీ లేనట్టు తప్పుకుపోతుంది? ఈ సమస్యలు చెప్తున్న ఒక్కొక్కడూ రవలాగనే ట్వీడు సూట్లు కట్టుకుని గోల్డ్‌స్పాట్‌లు చప్పరిస్తున్నారు నిర్వికార నిరంజనుల్లాగ, చిదానంద చిద్విలాస పురుషుల్లాగ! ఎంత వింత! గొంతులో కేన్సరొచ్చిన రాక్షస్ పిదమ్మ మాటి మాటికి నెక్‌టై బిగించి సర్దుకుంటున్నాడు ఎంత ఆశ్చర్యం!

"అమ్మాయిలు మరిలాగా మీకు సమస్యలున్నాయా?" సుబ్బారావు నవ్వుతూ అమ్మాయిలవంక చూశాడు.

"అయ్య బాబోయ్! సమస్యలన్నీ మావే. ఆల్ ది ప్రాబ్లమ్స్ ఆర్ అవర్స్!" హడావుడిగా రెండు భాషల్లో ఉద్ఘాటించింది సుజాత.

"ముఖ్యమైన సమస్య మాకు కట్నాల సమస్య! దేశంలో జనాభా సమస్యలాగే మా కట్నాల సమస్యకూడా దినదినాభివృద్ధి చెందుతూంది. ఇదిగో, ఇలాంటి సమావేశాల్లో కబుర్లు చెప్పే మహా మహోపన్యాసులంతా, వెనక నుండి కట్నం డబ్బుకి ముష్టి వెధవల్లాగ చేతులు చాపుతారు



జార్జి బెర్నార్డ్‌షా చెప్పినట్టు మీలో సగం మంది ఫూల్స్, వుత్తి వెధవలు. సారీ.'

"మళ్ళీ "సారీ" చెప్పకూడదు" నవ్వుతూ అన్నాడు సుబ్బారావు "తెగే మా మొహం మీద మిమ్మల్ని తిట్టే తెగువ మీకు లేకపోబట్టే మేం సగంమంది ఫూల్స్. ఆ తెగువ చెయ్యడానికి మీ ఆడవాళ్ళందరకూ భయమే. అంచేత మీరంతా ఫూల్సే. వీరికి ఫూల్స్ మనం ఆవేశంపడ్డం లేదుగదా, సమావేశపడ్డాం. అంచేత మీ ఫూలిష్ సెంటిమెంట్లకి స్వస్తి చెప్పండి మాలో సగం మందే కాదు, అందరూ ఫూల్సే అన్నా నేను ఆవేశపడను ఆ ధైర్యం మీకు లేకపోయింది మరి."

"ఉండండేనండీ, టేకిట్ ఇన్ గుడ్ స్పిరిట్. మీరు కొంచెం కేటైన ఫూల్ లాగ మాట్లాడుతున్నారు కదా? మరి మిమ్మల్ని కూడా మిగతా సగంలో ఎలా చేర్చను.'

అందరూ నవ్వారు. సుబ్బారావుకూడా నవ్వాడు.

'అంచేత మీ ప్రాబ్లమ్ కట్నాలు"

"కట్నాలు." తలూపింది సుజాత

"మరేంలేవా?"

"ఉన్నాయిగాని మాష్టారూ, అవి మీరు తీర్చలేరు మా పిల్లల్ని కనే ప్రాబ్లమ్‌ని మీరు కాదు, దేవుడైనా తీర్చగలడా? మేమెలాగో తంటాలు పడతాము గానీ

ముందు ఈసమస్య సంగతి ఆలోచించండి:"

"సమాన హక్కులేవో అంటారు...."

డాక్టర్ రామ్ అర్ధోక్తిలో ఆగాడు, మరొక మారు పైపై సర్దుకుంటూ.

"ప్లీజ్," సవరించుకుంది సుజాత, సమాన హక్కులేమిటి? అసలు హక్కు లేంటి? ఒకరిమీద మరొకరికి హక్కు ఎలా ఏర్పడుతుంది? "రిలేషన్ షిప్ ఈజ్ నెవర్ ఎ రైట్!" సమాన హక్కులు ఆడవాళ్ళకి లేవని ఏడవ డంలోనే, మగవాళ్ళ హక్కుల్ని గుర్తించ డం జరిగిపోతుంది గదా, ఐ హేట్ ఇట్ పెర్సనలీ. ఇద్దరు స్త్రీ పురుషుల మధ్య పవిత్రమైన సంబంధాలుంటాయి. ఆ సంబంధాలు కొన్ని బాధ్యతలనేర్ప రుస్తాయి. బాధ్యతలు కొందరికి ధర్మా లుగా స్వీకరిస్తారు. దేర్ ఎండ్స్ ది మేటర్ హక్కులు ప్రసక్తే లేదు.

ఆడపిల్లలంతా సుజాత మాటలకి పొంగిపోయారు.

మోహనొక్కడే అంతకు రెండింతలు గర్వపడ్డాడు.

"సుజాతా దేవిగారికి...."

"దేవి కాదండి! నా పేరు వుత్తి సుజాత" సవరించింది.

సుబ్బారావు నవ్వాడు. "వెల్! సుజాతగారికి హక్కుల మీదగల అభి ప్రాయం చాలా అందంగా వుంది. గానీ అందరికీ అంపనదిగా వుంది. ఆలోచించి. అయితే మన వూరి ఆడపిల్లల సమస్యల్లో చాలా ముఖ్యమైన సమస్య కట్నాల సమస్య అని—మీరంతా అంగీక రిస్తారు.' ఆడపిల్లలవైపు చూస్తూ అడి గాడు. అందరూ ఔనన్నారు.

"బాగుంది ఇప్పుడు వినండి. అన్ని సమస్యలూ టూరింగ్ మినిష్టరుగారిలాగ మినిట్స్ బుక్‌లో నమోదు చేశాను. ఏం? ముఖ్యమైన సమస్యలు ఇరుపత్రాల కల్లోల పరచేవి. నిరుద్యోగ సమస్య, కట్నాల సమస్య! పోతే సామాన్యంగా తీసుకున్న స్ట్రైకు, సమ్మెల సమస్య! వీటి మీద మనం యుద్ధం చేద్దాం. మూడు సమస్యలని పరిష్కరించడానికి పద్ధతు లాలోచిద్దాం."

పరస్పరం అభిప్రాయాలు చెప్పుకోవ డంతో చాలా సేపు గడిచిపోయింది. చివర కొక తీర్మానం చేశారు.

సమ్మెలు ఆపే సమ్మెలు జరపాలి! సమ్మెచేసే జనంలో సగానికి పైగా ప్రతి కూలులే వుంటారు. వాళ్ళని వ్యతిరేకించి సమ్మెలు పడగొట్టాలి. శాంతియుతంగా కార్యసాధనకు సమకట్టాలి. గొడవ పడడం పశితనం—లేదా, పశుత్వం.

నిరుద్యోగులు ఉద్యోగాల్లో ఎవరికి వారు నియమించుకోవాలి. జోడు పాలిష్ చెయ్యడం దగ్గర్నుంచి, ప్రైవేటు కంపెనీల్లో పార్ట్‌టైమ్ క్లార్కులుగా చేరడం వరకూ సిద్ధపడాలి.

ఆడపిల్లలు కట్నాలు కోరని వాళ్ళనే పెళ్ళి చేసుకుంటామని భీష్మించాలి ఏడాదికి వెయ్యి పెళ్ళిళ్లు జరిగితే తమ

ఊళ్లో—మగ మహారాజులు ఎలా పెళ్లి మానుకుని కూచుంటారో! దీనికి ఆడ పిల్లల్లో తెగువ కావాలి! ధైర్యం కావాలి. తల్లిదండ్రుల ఏడుపుల మొరల్ని పెడ చెవిని పెట్టి — కొత్త సమాజం కోసం కొత్త పుంతలు నిర్మించడంలో సమైక్యంగా కృషి చెయ్యాలి. ఇది ఒక్కరో కొందరో చేస్తే నిశ్చయంగా నష్టపోతారు. కలిసి కట్టుగా చేస్తే నిరాక్షేపణగా విజేతలౌతారు. ఈ ప్రయత్నంలో కొంతలో కొంత ఏదైనా నష్టపోవడం జరిగితే, అందుకు కూడా సిద్ధపడాలి. పెళ్లిళ్లు ఆగిపోవు. జరుగుతాయి ఆలస్యంగా జరుగుతాయి.. అదేం నష్టం కాదు!

ఆమోదించిన తీర్మానాలూ ముందు అమలు జరపడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ సమితి పేరు శాంతి సమితి! దీనికి అందరూ కార్యకర్తలే. శాంతి సమితి కార్యక్రమాలు కూడా ఎన్నికలతోనే మొదలు కారాదని అలా నిశ్చయించారు.

నవ్వుతూ మళ్లా 'బంగారు చుక్కలు' సేవించి ఆ నాటికి సమావేశం ముగించారు.

'బావా! మహానుభావా! పొద్దుటినుంచీ నువ్వు అయిపులేవని అత్తయ్య చిందులు

కొక్కు-చున్న వి. సుబ్బారావుగారిమీద: ప్లీన్ అండ్ పెప్పర్స్! ఇదిగో నీకేదో ఉత్తరం వచ్చింది. ఎక్స్‌ప్రెస్ డెలివరీ! లాయరు నోటీసుగా [illegible] బావా! ఎవరో శ్యామ్‌ప్రసాదరావు ఎం. ఎ. బి[illegible] " పుస్తకాల్లోంచి ఒక ఉత్తరం తీసి, [illegible]కి నవ్వుతున్న కృష్ణమోహన్‌ని [illegible]సుచరితా, చేతికిచ్చింది.

"[illegible] నోటీసు కాదు [illegible] శ్యామ్‌ప్రసాద్ అంటే [illegible] స్నేహితుడు" చెప్తూ ఉత్తరం అందుకొని చింపాడు. చదువుతూనే [illegible]గాడు.

"మైడియర్ మోహన్‌రావ్!

ఒక్కమాటు రావోయ్! నా బతుకేదో గందరగోళంలో పడిపోతుంది. స్నేహితులు, హితైషులు చెప్పిన [illegible] నాకు విశ్వరూప సాక్షాత్కారమిస్తోంది. మంచి వాళ్ళకి కష్టాలొస్తాయంటారు కదూ? కష్టాలు నాకు మాత్రం వస్తున్నాయి. మేథమెటికల్‌గా నేను మంచివాణ్ణి.

'ఏదోలాగ మంచివాణ్ణి కావాలని తపనపడటం శుద్ధ వెర్రి మోహన్! నువ్వన్నట్టు మంచితనం కొలవటం పట్టిపోదూ, కుళ్ళిపోయి పాడైపోదు.

"సరోజనికి నువ్వే కావాలట!

"నిన్ను మరవదట"

"నిన్ను ప్రేమిస్తూనే వుంటుందట."

"నువ్వు నిర్దోషివని సరోజనికి చెప్పటం నేను చేసిన నేరమట!

"నన్ను గౌరవిస్తుందట, నిన్ను ప్రేమిస్తుందట."

"ఇది అమెరికా అయిపోతే ఎంత బావుండి పోయేది మోహన్! భూభాగంలో సగ భాగంలేని సాంప్రదాయం, ఉన్న అవకాశం—మన భారతభూమిలో మాత్రం వుంది, లేకపోయాయి. (క్రమాలంకారం (బదర్!) నేను నిజంగా కంగారు పడుతున్నానురోయ్! భయంవేసినప్పుడు నాకు నేనే వీపు తట్టుకోవాలి గదా? నాకెవరున్నారిక్కడ! అందుకే ఇలా కులాసాగా రాస్తున్నాను గానీ గుబులు గుండెల్లోకా [illegible] ఈ ఉత్తరం చాలా సిన్సియర్‌గా రాస్తున్నట్టు నీకు తట్టాలి మరి! అందువల్ల వెంటనే బయలుదేరాలి నువ్వు. ఏదో చెయ్యాలి! సమస్య నీకంటే మీద వడటం తెచ్చుకోవటం నాకిష్టంలేదు. కమాన్! నీకోసం చాలా ఆతృతగా ఎదురు చూస్తుంటాను.

ఆ

"శ్యామ్"

"ఏమిటి బావా ఉత్తరం?" ఉత్తరం చదువుతున్నంతసేపూ మోహన్ ముఖంలో రంగులు మారటం చూస్తున్న సుజాత అడగకుండా ఉండలేకపోయింది.

"ఏంలేదు....ఏంలేదు!" రుమాలుతో మొహం తుడుచుకున్నాడు.

ఉత్తరం మడిచి జేబులో పెట్టుకున్నాడు. ఇప్పుడేం చెయ్యాలి? వెళ్ళాలా? ఎందుకు? సుఖంగా సంసారం గడుపుకుంటున్నారు, సమస్యలేవీ వాళ్ళకిలేవనుకుని సరిపుచ్చుకున్నాడు తను. గానీ ఇంటి

ప్రమాదకరంగా సరోజిని ప్రవర్తించగల
దని కలలో కూడా అనుకోలేదు.

గానీ తను వెళ్ళాలి. శ్యామలరావు చాలా కల్లోలపడుతూండడం స్పష్టంగా కనిపిస్తూంది. స్నేహితుడిగా కనీసం శ్యామలరావుని ఓదార్చటానికైనా వెళ్ళాలి. సరోజినిని హెచ్చరించడానికికూడా వెళాలి.

"సుజీ! నువ్వు ఇంటికి వెళ్ళు. నేను టెలిగ్రాఫ్ ఆఫీసుకెళ్ళి ఇప్పుడే వొస్తాను" అని సుజాతతో చెప్పాడు. "సరే" అంది సుజాత

సుజాతని రిక్షా ఎక్కించి పంపించాడు.

మోహన్ టెలిగ్రాఫ్ ఆఫీసుకెళ్ళి ఫారం తీసుకున్నాడు. తిన్నగా శ్యామలరావు ఇంటికెళ్ళడంకంటే, ఏదైనా హోటల్లో కలిసి మాటాడాలనిపించింది. తనని చూసి సరోజిని కావాలనే రెచ్చిపోయినా మళ్ళా హిస్టీరియా వాటిపడొచ్చునని స్ఫురించింది సరోజినిని హెచ్చరించడంకంటే శ్యామలరావుని ఓదార్చడం ముఖ్యమనిపించింది. గానీ, అంతేనా సరోజిని ఆరోగ్యంమీద జాలితోనా తాను చూడబోవడం? కాదు! తనమీద తనకే అపనమ్మకం కూడా! గాయం ఇంకా పచ్చి పచ్చిగానే వుంది. పూర్తిగా మానిపోయేదాకా కట్టు కట్టుకోవలసిందే!

"ఎరైవింగ్ ఎక్స్‌ప్రెస్ మన్‌డే. మీట్ కింగ్‌కోఠీ తాజమహల్" టెలిగ్రామిచ్చి, రశీదు తీసుకున్నాడు.

బయటికి నడిచాడు.



బ్యాంకి కాషియర్ భార్య
రేఖ
ప్రసిద్ధ సినీతార
అను
అభినవ లక్ష్మీదేవి

అయితే శ్యామలరావోడిపోయాడన్న మాట!

అభాగ్యుడు!

కానీ కాకూడదు.

మంచితనం క్రూరంగా వంచింపబడకూడదు. దేనిదైనా శ్యామలరావుకి మేలు చెయ్యాలి. తను చెయ్యగలిగిందంతా చెయ్యాలి"

అకస్మాత్తుగా మోహన్ మనస్సులో సుజాత మెదిలింది.

25

నాంపల్లి స్టేషన్‌లోనే కలిసింది శ్యామలరావు. "హోటల్లో కలవమన్నావేం?" అడిగాడు.

"నేనా స్టుప్పట్లు సరోజకి తెలియడం ఇష్టంలేక," జవాబు చెప్పాడు మోహన్.

"అలే వాటికే పెళ్ళికాం ముందు దూసింది సరోజనే" అంటూ శ్యామలరావు నవ్వాడు.

మోహన్ ఉలుకుపడ్డాడు. 'బట్...' అనబోయాడు. పిల్లి పట్టాడు. 'అది కాదు శ్యామూ.... ఇప్పుడు నేను సరోజతో మాటాడలేనేమో" అన్నాడు.

"అక్కర్లేదులే. ఇప్పుడు నువ్వు మాటాడలేవుగా. నీ పెళ్ళాం ఎంతవ కొన్ని గంటల్లోకి పట్టాలి. వదిలోయింది. ... హిస్టీరికగా ఏదాక్ అయింది. ఇప్పుడు ... ఇంట్లో వుంది.."

"అలే...." చావవద్దాడు మోహన్.

"డోంట్ వర్రీ బ్రదర్. నీ పెళ్ళాం విచిత్ర మాత్రం. మన మంతా విచిత్ర మాత్రులం. కమాన్ కమాన్, దేవటికంతా ఇంటికి తీసుకొస్తామలే.'

స్టేషను బయటికి వచ్చారు. ఒక టాక్సీ మాటాడుకొని కాచిగూడవైపు పోతున్నాడు.

"చాలా కాలమైంది మోహన్, మనం కలిసి కులాసాగా వున్నావా" కారులో కూర్చుని అడిగాడు శ్యామలరావు.

"విన్నాను. కానీ నువ్వు చిక్కిపోయావేం శ్యామలరావ్?" అన్నాడు మోహన్.

"నేనా?" శ్యామలరావు పక పకా నవ్వాడు, "లోలెక్కన్ని చిక్కుల్లో చిక్కిపోయి చిక్కిపోయానంటే" జవాబిచ్చాడు.

చాలా మామూలుగా ప్రవర్తిస్తున్నాడు శ్యామలరావు మామూలుగానే మాట్లాడే ప్రయత్నించాడు గానీ మోహన్‌కి ఏదో బెరుగ్గా వుంది. మాటార్థం కష్టంగా వుండి ఆగి ఆగి జవాబులు చెప్పాడు.

స్టేషన్ నుంచి రాజభవన్‌లో ... ఉంటగా, టాక్సీ ఎక్కి ... తన్నాడు. ... తర్వాత ... శ్యామలరావు ఉన్న ఇంటివైపు నడిపిస్తాడు.

హైదరాబాదు ... ఎలా ... ఆకాశం, వెనక ... నుస్తూ ... పాతకాలం ... ఇప్పుడు ... ఆరోగ్యంగా ... ఆధునికంగా వున్నారు.

..., కార్లు ... హడావుడిగా పరుగులు పెడుతున్నాయి.

ఈ పూర్తిగా ... చెప్పిపట్టు ప్రపంచమంతా ... తూనేవుంది. గానీ ఎక్కడికి వెళ్తాముంటా?

మరి కాసేపు మౌనంగా ... ఇద్దరూ నడక సాగించారు.

"నా పరిస్థితిలో వుంటే నువ్వేం

శ్యాం

"చేస్తావు మోహన్?" శ్యామలరావు హఠాత్తుగా ఆ ప్రశ్న వెయ్యడంతో మోహన్ ఉక్కిరిబిక్కిరయ్యాడు.

"ఏమిటి?"

"అదే! సరోజిని సంగతి" జేబులోంచి సిగరెట్టు తీసి వెలిగించాడు.

"నేనేం చెప్పలేను శ్యామలరావ్! చాలా ఆలోచించాను, గానీ ఈ సమస్య నాకు కొరకరాని కొయ్యగా తయారయింది. అసలిలాంటి సమస్యని నేను కలనైనా ఊహించనైనా లేదు" గబగబ జవాబు చెప్పాడు మోహన్.

"గానీ ఏదో ఒకటి చెయ్యాలి, సరోజినిని నేనేలుకోలేను" కుండ బద్దలుకొట్టినట్టు చెప్పాడు శ్యామలరావు.

"శ్యామూ!" ఆశ్చర్యపోయాడు మోహన్.

"తప్పుకో, కారొస్తూంది!" మోహన్ భుజంమీద చెయ్యివేసి పక్కకి లాగాడు. "అవును. అంటే సరోజినికి నీతో ప్రణయముందేదనే కుంటిసాకుతో కాదు, ఏలుకోలేననేది! అలాంటి కారణాల్ని నేనసలు పరిగణించను గానీ నువ్వు చెప్పు-హృదయపూర్వకంగా నువ్వు చేదీసిన అదది నిన్ను గాఢంగా ప్రతిఘటిస్తూంటే ఎంతకాలం కాపురం చెయ్యగలవు? ఆలోచించు! సరోజిని స్వచ్ఛంగా నిర్భయంగా నాతో చెప్తుంది. తాను నీకోసమె పుట్టిందట! ఉత్తి పెళ్ళి కారణంతో ఆవిడ్ని నేనెలా నా సొంతమనుకోను?" సిగరెట్టు గట్టిగా పీల్చాడు.

"నేను నీతో వాదించలేనేమో శ్యామూ!" మోహన్ మధ్యలోనే అన్నాడు, గానీ మనసు ఒక్క మనిషి కట్టడిలోనే వుంటుందిరా! పెళ్ళిమాత్రం అలా కాదు. నీ చుట్టూవున్న సంఘం ఏర్పరచిన కట్టడి."

"తీసి పారేయ్!" విసుక్కున్నాడు శ్యామలరావు, 'కట్టడికి గౌరవం ఎప్పుడు! నీకు సుఖంగా వున్నప్పుడు! కష్టందవల సొచ్చినప్పుడు, ఒక్కడివే కష్టపడతావు గానీ సంఘంఅంతా నీతో కష్టపడుతుందా! నేను చాలా మంచిమనసుతో సరోజినిని ఆదరించాననుకున్నాను. గానీలేదు ఆవిడకి కష్టమే కలిగించాను. ఆ సంగతి తెలుసుకున్న తర్వాత కూడా నేనింకా తప్పు చేస్తానా? దిద్దుకోవద్దూ!"

"అంటే సరోజినిని విడిచిపెడతావా?" ఆతృతగా అడిగాడు మోహన్

"అవును" నిశ్చలంగా శ్యామలరావు జవాబు చెప్పాడు "విడిచిపెడతాను. గానీ అంతకుముందు కొన్ని ఏర్పాట్లు జరగాలి ఆవిడ జీవితం ఒక్క కొలిక్కి రావాలి

---

* ఏదైనా పార్టీల సందర్భంలో హఠాత్తుగా ఉపన్యసించవలసినప్పుడు మాట్లాడేది ప్రేమలేఖకి పోల్చదగ్గ ఉపన్యాసం. ఏం చెప్పబోతున్నామో తెలియని స్థితిలో మొదలుపెట్టి ఏంచెప్పామో తెలియని స్థితిలో ముగించడం.

నావద్ద సుఖపడ లేక పోతోందని మాత్రమే గానీ, సరోజని మీద ఎలాంటి కక్షతోనూ, అసహ్యంతోనూ, ఆమెని విడిచిపెట్టడం లేదు నేను. గనక ఆ సుఖం మరొక చోట ఆవిడకు నమ్మకంగా భరోసావుంటే గానీ, ఎలా విడిచిపెడతాను? అలా విడిచి పెడితే ఏమై పోతుంది సరోజని? తుచ్ఛంగా నాసుఖంకోసం ఆమె మెడకోసి మాంగల్యం తెంపేసి, గాలిలో వదిలేసి పాపం పోసుకోను. ఆమె బ్రతుక్కి ఒక భద్రత ఏర్పడాలి, లేదా, అది దొరకనప్పుడు పరవా లేదు మోహన్, దొరకదని స్పష్టంగా సరోజనికి తెలియపర్చాలి, మా యిద్దరి మధ్య రాజీ ఏర్పడి నిర్మలమైన సఖ్యత కుదరాలి. అప్పుడు నిక్షేపంగా నా భార్యని నేను పునఃస్వీకరిస్తాను పెళ్లిలో సరోజ మోహగింపబడిందని ఇన్ని పద్ధతుల ఆలోచిస్తున్నాను గానీ, ఉత్తి తిక్కతోనే అయితే, ఒకటే పద్ధతి అవలంబించేవాడ్ని!'

"వదిలేసేవాడివేగా!" ఉండబట్టలేక మోహన్ అడిగాడు.

"కాదు! దగ్గిరుండి, మెడబట్టి వదిలి వాతోనేవృష్ణుని పెళ్లి చేసేవాడిని. అదంతే చేస్తాను కూడా. ఇప్పుడు నీకు చెప్పిన రెండు పద్ధతుల్లోనూ నేను సరోజ యమేగాని ఇంటే, అంతేగానీ విడిచిపెట్టేయడం వెధవలు చేసేపని మోహన్! మనకున్న మంచి చట్టాలన్నీ, ఉత్తి మంచికోసమే వాడుకోవాలి. స్వార్థపడి గానీ, విలాసానికి గానీ దుర్వినియోగం చేసుకుంటే చట్టానికి గౌరవమేమిటి? చూడు, చాలా తెలివైన కర్తలు, భావాలు కలిసి ఏర్పరచిన విడాకుల చట్టాన్ని అనవసరంగా వాడుకో కూడదు. అవసరానికి వాడకుండా కూడా వుండకూడదు, కుడి పక్కా తిరుగు మోహన్! ఆ కనిపిస్తున్నదే మనకొంప" అంటూ తోవచూపాడు శ్యామలరావు.

మోహన్‌కేమీ అర్థం కావడంలేదు ఏం చెయ్యాలనుకుంటున్నాడు! ఆ అనుకుంటున్న దాంట్లో తన పాత్ర ఏమిటి!

సరోజని బవంతం మీద మర్నాడు పొద్దున్నే హాస్పిటల్ నుండి డిశ్చార్జి చేయించి, సరోజనిని ఇంటికి తీసుకొచ్చాడు శ్యామలరావు, చాలా నీరసంగా వుంది. పూర్తిగా విశ్రాంతి తీసుకోమని, ఎక్కువగా పని చేయడంగానీ, మాట్లాడడంగానీ చెయ్యొద్దని డాక్టర్లు చెప్పారు.

"ఇప్పుడేం మాట్లాడొద్దు సరోజా! మోహన్ బాగుండాలంటాడులే." అని శ్యామలరావు వారిస్తూనే వున్నాడు గానీ, సరోజ పూరుగోడమే చూస్తున్న సరంగా లక్ష్య ప్రశ్నలు వేసింది తను పెళ్ళి ఎలా తప్పించారో, ఎంత నాగరంగా తప్పించారో తెలుసుకుని కుళ్ళి కుళ్ళి ఏడ్చింది.

శ్యామలరావు కంగారుపడ్డాడు.

మోహన్ తానొచ్చిన పనికి ఉన్నాను నిందించుకున్నాడు.

"నిద్రపో ఎహోయిసీ!" బ్రతిమాలాడు.

"నిద్ర రాను. నాకు నిద్రపట్టదు బావా

కోతి

కిందటి మారు నిన్ను ఇలాగే చూశాను. మంచం మీదికి వంగి నన్ను ఓదారుస్తూ 'నిద్రపో సరోజినీ' అని బుజ్జగిస్తూ చూశాను. మళ్ళీ నిన్ను చూడబోయే సరికి, అదిగో అదే సంఘటన. అదే సందర్భం. నా పక్కన ఆయనుండటం, ఆయన పక్కన నేనుండటం తప్పించి మిగతా అంతా అదే పరిస్థితి బావా. [illegible] తెగిపోయిన దారాన్ని ముడి పెయ్యి. ఇక్కడ మధ్యలో చిక్కుపడిన మాట మరిచిపోదాం. ఆ కాలాన్ని మన ఆయుర్దాయంలో నుంచి తొలగించుకుందాం. నన్ను తీసుకు పో బావా. నీతోనే తీసుకు పో" విలపించింది సరోజిని.

నేనేం జవాబు చెప్పగలను? ఎలా ఓదార్చగలను? గానీ [illegible] తనొప్పుకోకపోతే ప్రాణాలు మీదకొచ్చేటట్టు కనిపిస్తూంది సరోజిని అవస్థ.

"తప్పక. అలాగే సరోజినీ. నీ [illegible] కోరికలన్నీ తప్పకుండా అలాగే చేస్తాను [illegible]

[illegible] లేచింది సరోజిని. [illegible] బావా? ఎవరికి [illegible] దేనికి బాధపడుతున్నది మన [illegible] బాగు పడవలసిందీ [illegible] అదే మాటంటున్నారు బావా! ఆయన నిజంగా దేవుడు బావా!" ఏడ్చింది సరోజిని.

దేవుడికి ఓటమి వుంటుందా?

దేవుడి కెప్పుడయినా నిరాశలెదురౌతుంటాయా?

ఈ బాధలన్నీ మానవ [illegible] నీవు కూడా ఇన్ని బాధలు పడి ఏడుస్తూ వుంటే, చూడాలని వుంది మాకు. మానవ జీవితం జీవించడం అంటే అవతారాలెత్తి దైవాంశతో లీలలు జరిపేయడం కాదే!

శ్యామసుందరానికి దేవుడిమీద కోపం ముంచుకొచ్చింది. సరోజిని దేవుడితో తనని పోల్చడం చిరాకేసింది.

"చూడు సరోజినీ! నువ్వు [illegible] పిచ్చిపోయి [illegible] - మళ్ళా [illegible] దేవుడు కాదు. దేవదేవుడయినా నిన్ను రక్షించలేడు." అన్నాడు

"[illegible] ఏమవుతుందో బావా" అతని మాట పూర్తిగా వినిపించుకోకుండానే [illegible] వెళ్ళిపోయింది సరోజిని.

"[illegible] నువ్వే"

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] సరోజిని, [illegible] శ్యామసుందర రావు. శ్రీమోహన్ వాళ్ళొచ్చి చూసి వెళ్ళారు.

(సశేషం)


'ఢిల్లీ కా లడ్డూ'

సీలిమ దేవి

ముందే చెబుతున్నాను
నేనేమీ మహత్తమైన సంగతులు ఏకరువు పెట్టడంలేదు
శాస్త్రాల రహస్యాన్నిగానీ, వేదాల సారాన్నిగానీ
లేక యింకేవో జాతిని ఉద్ధరించే మాటలుగానీ చెప్పడంలేదు
చెప్పేది విన్న ఒక సామాన్యమైన పదాలమాల దానిపై నా ఆలోచన
హిందీలో ఒక సామెత ఉందట:
(మీకు తెలీదని కాదు, కేవలం ఉటంకిస్తున్నా)
"ఢిల్లీ లడ్డు తినని వాళ్ళందరూ
పశ్చాత్తాప పడతారట
అరే అందలేదే అని;
ఇక తిన్నవాళ్ళంటారా?
వాళ్ళూ పశ్చాత్తాప పడతారట
ఎందుకు తిన్నామా అని" *
దీన్ని వింటుంటే నా కనిపిస్తోంది
ఈ ప్రపంచంలో
జీవించడం ఢిల్లీ లడ్డయితే
మనమంతా దాన్ని తిన్నవాళ్ళమవుతాం
అప్పుడు పశ్చాత్తాపపడడం రైటే అవుతుంది
ఈ లడ్డును రుచి చూడకపోయుంటే
అప్పుడూ పశ్చాత్తాపం తప్పేదికాదు గదూ—....?

(* ఢిల్లీకా లడ్డూ జో ఖాతాహై ఓ పఛతాయాహై, జో నహీఖాతాహై ఓభీ పఛతాయాహై)

ఇది ఒక వింత ప్రపంచం



సేకరణ: మేధావి

టొరేంటో, కెనడాకు చెందిన జాన్ న్యూటన్ ఒక పెద్ద కోటీశ్వరుడు. ఆయనకు గుర్రాలంటే మహాపిచ్చి. ప్రపంచం నలు మూలలా తిరిగి అత్యుత్తమమైన గుర్రాల్ని కొని వాటికి మంచి శిక్షణ యిచ్చి, గుర్రపు పందేలలో పాల్గొనడం ఆయనకు అలవాటు. ఒక మంచి రేసుగుర్రం వుందంటే దానికి ఎంత డబ్బైనా సరే వెచ్చించి కొంటూంటాడు.

అది 1965వ సంవత్సరం. ఆ ఏడాది ఆగష్టు నెలలో వెస్ట్‌బరీ పట్టణంలో గుర్రపు పందాల సీజన్ ఆరంభం కాబోతున్నది. ఆ రేసులో పాల్గొనడానికి ఒక అత్యుత్తమమైన గుర్రాన్ని సంపాదించాలని ఆయన ప్లాను వేశాడు. చివరకు న్యూజిలాండులో ఒక స్వంతదారుని దగ్గర మేలుజాతి గుర్రాలు కొన్ని వున్నాయని విని ఆయన, తన ట్రైనర్ డొనాల్డ్ మెక్‌నట్‌ని వెంటబెట్టుకొని బయలుదేరాడు.

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో జరిగిన రేసులు అన్నీ తిలకించారు. ఆ స్వంతదారుడికి చెందిన 'బ్లూమూన్' అనే ఒక గుర్రం ఆ సీజన్‌లో మిగిలిన అన్ని గుర్రాలనీ ఏదో ఒక రేసులో ఓడిస్తూనే వచ్చింది. "ది బెస్ట్ ఆఫ్ ది సీజన్" గోల్డ్ కప్పు కూడా దానికే లభించింది.

జాన్ న్యూటన్‌కి ఆ గుర్రాన్ని చూడగానే కళ్లు జిగేలుమన్నాయి. దాన్ని తన స్వంతం చేసుకోవాలనే ఇక ఆయనకు నిద్ర పట్టదు. ఆయన ట్రైనర్ డొనాల్డ్‌తో 'బ్లూమూన్' యజమానిని కలుసుకొని బేరం పెట్టాడు. మొదట ఆ స్వంతదారుడు అంగీకరించక పోయినా, న్యూటన్ పేరు ప్రతిష్ఠలు విని కాదనలేక అమ్మడానికి అంగీకరించాడు.

చివరకు ఆ ఒక్క గుర్రానికి న్యూబన్ ఖరీదు క్రింద దెబ్బైఅయిదువేల డాలర్లు అంటే సుమారుగా ఆరు లక్షల రూపా యలు స్వంతదారుడికి చెల్లించాడు.

ఆ తరువాత మరో ఆరు గుర్రాలని కూడా ఎన్నికచేసుకొని — మొత్తం ఏడింటినీ—విమానంద్వారా సాన్‌ఫ్రాన్ సిస్కోకు తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు ఆ సమయంలో న్యూబన్ డబ్బు నీళ్లలా ప్రవహించింది. అంచె లంచెలుగా హోటల్ బిల్లు ప్రయాణం గుర్రాల ఖరీదు, అద్దెలు,— ఒక టేమిటి— డబ్బు విచ్చలవిడిగా వెదజల్లుతూంటే పనులన్నీ చక చక జరిగిపోయాయి.

చివరకు ఆ నాడు మే నెల ఆరవ తేదీన ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగర విమానాశ్రయం నుండి గుర్రాల రవాణాకనే ప్రత్యేకంగా అద్దెకు తీసుకున్న విమానం DC—4 నెమ్మదిగా బయలుదేరింది. కేప్టన్ ఆర్ట్‌బెర్ తన విమానాన్ని పశ్చిమానికి మళ్లాచాడు.


విమానం లోపల న్యూబన్, ట్రైనర్ డొనాల్డ్ మరి కొంతమంది పనివాళ్ళు వాళ్ల సీటల్లో కూర్చొని — ఆ ఏడు గుర్రాలనీ అతి జాగ్రత్తగా గమనించ సాగారు. అయినా ప్రయాణానికి ముందే "ప్రశాంతవనే మెడిసిన్" క్రింద డొనాల్డ్ ఆ అశ్వాలన్నింటికీ మత్తుమందు ఇంజె క్షన్లు ఇచ్చివుంచటంవల్ల, గుర్రాలన్నీ ప్రశాంతంగా కనిపించాయి కదలకుండా చక్కగా నిలబడి అన్నీ వాటి వాటి ఆలో చనల్లో మునిగివున్నాయి.

ముప్పావువంతు ప్రయాణం నిర పాయంగా సాగిపోయింది. మరో 700 మైళ్ళు దాటితే గమ్యస్థానం చేరినట్టే.

అంతే! ఆ క్షణంలో ఏంజరిగిందోతెలి యదు. "బ్లూమూన్" గుర్రం ఒక్కసారిగా తల విదిలించి, భయంకరంగా సకిలించింది. కాళ్లను ఆడిస్తూ అటూఇటూ అసహనంతో కదలసాగింది ట్రైనర్ డోనాల్డ్ వెంటనే పరిగెత్తుకువెళ్ళి, జూలు నిమిరి, మెల్లగా మాటలతో దానిని శాంతపరచి, మరోసారి మత్తుమందును ఇంజక్టుచేశాడు. మరి కొంతసేపటికి అది మౌనంగా నిలబడి పోయింది.

విమానం గతితప్పకుండా ప్రయాణం చేస్తున్నదల్లా, ఎదురుగా రెక్కలువిరిగిన పక్షిలా తూలుతూ, దూసుకుంటూ వస్తున్న మరో విమానాన్ని చూడగానే ఎటుకున్న ప్రక్కకు తప్పుకుంది. విమానం ఒక్కసారిగా మలుపు తిరగ్గానే లోపల వున్నవారంతా రెండు క్షణాలు ముందుకు తూలారు, ఆకాశిలా రొద పెడుతూ ఎదురొచ్చిన విమానం వాళ్ళ ప్రక్కనుండి దూసుకుంటూ పోయింది, ఆ చప్పుడుకు బ్లూమూన్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తోక నిటారుగా పైకి లేచింది. దాని చెవులు నిక్కబొడుచు కున్నాయి భయంతో గట్టిగా సకిలించింది.

డొనాల్డ్ మెక్‌నబ్ మళ్ళీ దాని దగ్గ



రకు వచ్చాడు. అదుపు తప్పుతున్న సూచ నలు చూడగానే "గివ్ మీ ఎ హేండ్. ఈ గుర్రాన్ని మనం అదుపులో పెట్టాలి. లెటజ్ మేక్ హిమ్ లై డౌన్". అంటూ దానికి కట్టివున్న బెల్టును కొద్దిగా సడలించాడు, పనివాళ్ళలో ఒకడు దాన్ని వెన్ను నిమురుతూ "ఈజీ, ఈజీ" అనసాగాడు.

వంటిమీద చేయి పడగానే, గుర్రం ఒక్కసారిగా ఎగిరిపడింది. గిట్టలతో నేలను తన్నుతూ, హఠాత్తుగా వెనుక కాళ్లతో దగ్గరకు వస్తున్న మరొకడిని ఎగిసి తన్నింది, దెబ్బకు అతను ఎగిరి అల్లంతదూరంలో పడ్డాడు. అంతటితో ఆగ లేదాగుర్రం. దెబ్బతిన్న పులిలా కదను తొక్కింది. గట్టిగా సకిలిస్తూ, మెడ విదిలిస్తూ, ఎగిరెగిరిపడింది. స్టీల్ స్టాండుకి కట్టివున్న కట్లను త్రెంచుకోడానికి ప్రయత్నించింది. మెడచుట్టూ ఉచ్చులా బెల్టు బిగుసుకుపోతూంటే భయంకరంగా వెనక్కి జరిగింది.

అంతే! బెల్టు ఫట్ మని తెగిపోయింది. కట్లు త్రెంచుకోగానే పంజరంలోనుండి బయటపడ్డపక్షిలా ఆ గుర్రం ప్రక్కనున్న మిగిలిన గుర్రాలమీదపడింది. వాటినన్నింటినీ తలతో కుమ్మి, ఏం చేయడానికీ తోచక బిత్తరపోతున్న పనివాళ్ళమీద పడింది.

అంతా అర నిముషమే. ఆ అర నిముషంలోనే విమానంలో అంతా భీభత్సమయిపోయింది. ఒకడు దానికాళ్ళకిందపడి రక్తం కక్కుకున్నాడు, మరొకతని మొహంపచ్చడయింది, వేరొకతను కడుపు

చేత బట్టుకొని నేలకూలాడు. సోఫాలు సూట్‌కేసులు అంతా చిందర వందరగా నేలమట్టమయ్యాయి. ఎంతో విలువచేసే గాజు సామానులు, మత్తు పానీయాల సీసాలు అన్నీ ముక్కలయ్యాయి. న్యూటన్ అల్లంత దూరంలో రొప్పుతూ రోజుతూ నిలబడిపోయాడు.

స్టైవర్ డొనాల్డ్ ఎలాగో ఆ గుర్రం పక్కకు చేరుకుని ఒక కాలుని గట్టిగా ఒడిసి పట్టుకొని, నేలమీద దొర్లుతూ గుర్రాన్ని కదలకుండా చేయాలని శత విధాలా ప్రయత్నించసాగాడు. గుర్రం సకిలింపుతో, నేలమీద పడివున్న దెబ్బ తిన్న పనివాళ్ళ మూల్గులతో ఆ చోటంతా మ్రోగిపోయింది,

పైలెట్ కేబిన్‌లో కూర్చుని విమానం నడుపుతున్న కెప్టెన్ ఆర్ట్‌బెల్‌కి లోపల జరుగుతున్న గందరగోళం అంతా విన్పిస్తూనే వుంది. గుర్రం అసహనంగా నేలను పట్టి పట్టి తన్నుతూంటే విమానం అంతా '...డన్!' మనే శబ్దంతో ఊగిపోతోంది. ఆర్ట్‌బెల్ ఆశ్చర్యపోతూ ప్రక్కనున్న అసిస్టెంటుకి కంట్రోల్ సీటు యిచ్చి, లేచి వచ్చాడు

అతను కేబిన్ డోర్ తెరిచి లోపలికి వస్తూంటే బ్లూ మూన్ డొనాల్డ్ పట్టు విడిపించుకుని ముందుకు దూకింది. ఆర్ట్‌బెల్ కూడా ధైర్యంగా దానికి ఎదురు వెళ్ళాడు. ఈ లోపలే డొనాల్డ్ లేచి రొప్పుతూ, తన సీటు దగ్గరికి పరిగెత్తాడు. అయితే అతవాడించిన 'మందుల ట్రే' కనిపించలేదు. అది అల్లంత దూరంలో పడి వుంది. అందులోని మత్తుమందు సీసాలు, యింజక్షన్ సిరంజీలు అన్నీ పగిలి, ఎందుకూ పనికి రాకుండా చెల్లాచెదరై వున్నాయి.

ఆ విధంగా అరగంటకి పైగా జంతువుకీ మనుషులకీ మధ్య ఆ పోరాటం అలా సాగుతూనే వుంది. 'బ్లూ మూన్' వికారం చూసి, మిగిలిన గుర్రాల్లో కూడా అలజడి ప్రారంభమైంది. అవి కూడా ఏ క్షణంలోనైనా ఎదురు తిరగవచ్చు. ఆ ఆలోచన రాగానే ఎవరికి వారే వణికిపోతూ నిలబడిపోయారు.

ఆ పాటికే విమానం కొద్ది కొద్దిగా ఊగిసలాడుతోంది. అదుపు తప్పిన ఆ అశ్వాన్ని కంట్రోల్ చేయడానికి ఎవరి తరమూ కాలేదు. అప్పుడే గుర్రం కాలి గిట్టల తాపుకు విమానం బాడీలో ఒకచోట వున్న కారుబోర్డు కవరు 'ఫట్'మని విరిగిపోయింది. లోపనున్న కొన్ని వైర్లు తెగి కిందకు జారాయి. లోపల పైలెట్ చేతిలో విమానం కంట్రోల్ తప్పింది.

'ప్రయోజనం లేదు. యిలాగే వుంటే ఈ విమానం యింక ఎంతోసేపు వుండదు. అందరం వున్నచోటనే కట్టకట్టుకుని నిలువునా పోతాం.'' అన్నాడు పైలెట్ ఊగిసలాడుతున్న విమానాన్ని చూసి.

''మైగాడ్! ఈ రోజుతో మన పని అయిపోయినట్టే. దాన్ని చంపండి. పిలువనా కాల్చేయండి'' అన్నాడు డొనాల్డ్. రక్తం వర

దళ్లై పారుతున్న తన మొహాన్ని తుడుచుకుంటూ.

"మనం కూలిపోతాం. తప్పదు." అన్నారు మరెవరో.

అందరూ తలా ఓ మాట అంటూనే వున్నారు. గుర్రం సుత్తితో కొట్టినట్టుగా విమానాన్ని కదిలించేస్తూ రివ్వు రివ్వుమని ఎగురుతూనే వుంది. చేతులు దాటి పోతున్న పరిస్థితిని గ్రహించి న్యూమన్ నోరు తెరిచాడు. "కిల్ హిమ్! డామిట్, కిల్ దట్ బ్రూట్" అన్నాడు అతనికి మరో గత్యంతరం లేక.

ఆ యజమాని మాటలకోసమే ఎదురు చూస్తున్న పైలెట్ "ఐయామ్ సారీ సర్. మనకు ఏరోదాని లేదు" అన్నాడు మెల్లగా,


"ఒక్క పిస్టల్ తూటా చాలు దాని పని సమాప్తం" అన్నాడు డొనాల్డ్.

అనుకోవడమైతే సరేగాని ఆ గుర్రాన్ని చంపడం మాత్రం ఎలాగా? ఆ సమయంలో ఎవ్వరి దగ్గర కూడా ఒక పిస్టల్ గానీ, తుపాకీగాని లేదు. ఆ తరువాత ద్రీ ఏదో ఒక ఆయుధం దొరక్కపోతుందా అని తలా ఒక దిక్కుకు పరిగెత్తారు.

పైలెట్ కళ్ళు పగిలిపోయిన విస్కీ బాటిల్స్ మీద పడ్డాయి. చటుక్కున అతను ముందుకు వంగి, మూతి విరిగిపోయి మొనగాలా కనిపిస్తున్న ఒక సీసాను అందుకున్నాడు. సింహంలా వురికి పైలెట్ ఆ సీసాను బ్లూమూన్ కడుపులోకి బలంగా గుచ్చాడు. ఫస్ మని చాకు కత్తిలాంటి సీసా ముక్కలు దాని మెత్తని శరీరంలోకి గుచ్చుకున్నాయి. చిల్లపడ్డ నీళ్ళ కుండలా ఎర్రని రక్తం సర్రుమని కారింది. గుర్రం నిప్పులో దూకినట్టుగా ఎగిరిపడింది.

పైలెట్ వణికిపోతూ, కళ్ళు మూసుకుని చేతిని వెనక్కి లాగాడు. ఊహుం ఆ సీసా మళ్ళీ బయటికి రాలేదు. గుర్రం విసురుకు అతను వెల్లకిలా పడ్డాడు. అతని బరువుకు విమానం మళ్ళీ ఉయ్యాలలా ఊగిసలాడిపోయింది.

"బి క్విక్! తొందరగా దాని ప్రాణాలు తీయండి" అని అరిచాడు న్యూమన్. ఆ గుర్రం ఇంకా చావలేదు.





"మీరు చూడని పుస్తకమంటూ లేదంటున్నారు! పుస్తక ప్రియులా?"

"లేదు లైబ్రరీలో ఉద్యోగం గురువుగారూ!"

అప్పుడే డొనాల్డ్‌కి టూల్ బాక్సు లోని చిన్నసైజు గొడ్డలి చేతికందింది. దాన్నందుకుని గుర్రం దగ్గరకు పరిగెత్తుకు వచ్చాడు. గొడ్డలిని రెండు చేతులతోనూ బిగించిపట్టుకొని, ఒంట్లోని సత్తువనంతటినీ చేతుల్లోకి తెచ్చుకున్నాడు. గుర్రం నుదుటి మీదకు గురిపెట్టి ధన్‌మని గొడ్డలిని క్రిందకు దించాడు, దెబ్బ సూటిగా, బలంగా బ్లూమూన్ కళ్ళమధ్యన మొహం మీద పడింది. రక్తం విరజిమ్ముతూంటే నిస్సత్తువతో ఆ గుర్రం దభీలు మని నేల కూలింది. ఒక్క క్షణం గిలగిల కొట్టుకొని ప్రాణాలు విడిచింది — బ్లూమూన్.

ఆ తర్వాత అంతా నిశ్శబ్దం. హోరు మని గాలిని చీల్చుకుంటూ రొద పెడుతూ వెళుతున్న ఆ విమానం యొక్క చప్పుడు తప్పితే మరెవ్వరూ నోరు పెగల్చలేదు. అందరూ శిలా విగ్రహాల్లా నిలబడి పోయారు.

న్యూటన్ కళ్ళముందు కొన్ని లక్షల రూపాయలు మంటల్లోపడి భగ్గుమన్నాయి. కళ్ళల్లో నీళ్లు తిరుగుతూంటే, మెల్లగా అడుగు ముందుకు వేసి, నిర్జీవంగా పడి వున్న బ్లూమూన్ శరీరాన్ని ఆప్యాయంగా నిమిరాడు "నాకు డబ్బు పోయిందన్న బాధలేదు. నా ప్రాణంకన్నా మిన్నగా చూసుకోవాలనుకున్నాను దీన్ని. దిసీజ్ ఎ బ్యాడ్." అన్నాడు మెల్లగా,

"అయాం సారి వెరీవెరీ సారీ సర్ మనకు మరోదారి లేకపోయింది. ఒకటి విమానం కూలిపోవాలి, లేదా దాన్ని చంపాలి. మనుష్యులమైన మనకి ప్రాణం మీద తీపి అనేది సహజగుణం. ఇతరుల ప్రాణం తీయడంలో మనం పేరుపడ్డాం కదూ! అదే రుజువైంది" అన్నాడు డొనాల్డ్ విక్లిష్టంగా, బొంగురుపోయిన గొంతుతో

ఆపద నెదుర్కొన్న విమానం, ఆ తర్వాత ప్రశాంతంగా తన ప్రయాణాన్ని ముందుకు కొనసాగించింది. కాని అందులోని వారికి మాత్రం ప్రశాంతత కరువైంది. అందమైన "బ్లూమూన్" గుర్రం రూపం వారి కళ్లముందు అలాఅలా కదులుతూనే వుంది.

‘‘.........ఆంధ్ర యువతీ యువకులంతా యువ సేనలో చేరండి అకుంఠిత దీక్షతో ఈ ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని జయప్రదం చేయండి. ఆంధ్రులందరూ...........’’ చెప్పుకు పోతున్నాడా యువకుడు. చెప్పేకొద్దీ అతనిలో ఆవేశం ఎక్కువవుతోంది. మైక్ ద్వారా వచ్చే కంఠధ్వని, దాని ప్రతిధ్వనీ తప్ప అంతా నిశ్శబ్దంగా ఉంది....



వేగాది ప్రజలు ఉత్కంఠతతో ఏకాగ్రతతో వింటున్నారు. విపరీతతడు అవేశానికి ప్రతిరూపమే అయాడు. ఉగ్రంగా అరుస్తున్నాడు. మధ్య మధ్య కళ్ళమీద పడుతున్న వెంట్రుకల్ని చేతితో వెనక్కు నెట్టుకుంటున్నాడు. ఆ ఆవేశంలో ఎంతో ఆకర్షణీయంగా ఉన్న అతన్ని చూసి నాకు ముచ్చటేసింది. ఈ ఉద్యమం మొదలైన తర్వాత నేను ఇతని ఉపన్యాసం ఇంకో సారి వింటున్నాను. ఎప్పటి విషయమో ఇప్పుడు ఇతడు ప్రజల ముందుంచే ధోరణి అద్భుతంగా ఉన్నది. వ్యాఖ్యానించే విధానం రమణీయంగా ఉన్నది. ఇందుకు తోడు అతను నిండైన ఆకర్షణీయమైన రూపం గలిగి శ్రోతల్ని ఆకట్టుకోగలుగుతున్నాడు.

ఈ రోజెందుకో అతనితో పరిచయం చేసుకొని అభినందించాలనిపిస్తుంది. బహుశా నా యీ కోర్కె అర్థంలేనిదే. మానవుడు తన తృప్తికోసం ఎన్నో అర్థంలేని పనులు చేస్తున్నాడు చేయబోతూ కూడాను. కాని ఆ అర్థంలేని పని ఏ అనర్థం సృష్టించకుంటే సరి. కొంచెం దూరంలో ఉన్న రాజును పిలిచి "ఆ ఉపన్యాసమిచ్చే అతను నీకు తెలుసా?" అన్నాను.

"తెలుసు. పేరు కృష్ణమూర్తి. యువసేన నాయకుడు."

"అతనిదీ వూరే కదూ?"

"అవును."

"అతను నీకు బాగా తెలుసా?"

"కొంచెం పరిచయంకూడా ఉన్నది. ఏం?" అన్నాడు రాజు కొంచెమాశ్చర్యంగా.

"రాజూ! దయచేసి అతన్ని ఒక్కసారి పరిచయం చెయ్యి" అన్నాను ప్రాధేయపడుతున్నట్లుగా.

తప్పదన్నట్లుగా రాజు వేదికవైపు బయలుదేరిపోయాడు. పది నిముషాల్లో ఉపన్యాసం అయిపోయింది. ఒక్కసారిగా చప్పట్లు మ్రోగాయి. 'జై ఆంధ్ర, జై జై ఆంధ్ర' నినాదాలతో ఆ ప్రదేశమంతా మారుమోగిపోయింది. ప్రజలంతా వెళ్ళిపోతున్నారు. నేనొక చెట్టుక్రింద నిలబడి వాళ్ళ రాకకోసం ఎదురుచూస్తున్నాను. నేనున్నచోటు గుర్తించుకొని రాజు అతణ్ణి వెంటబెట్టుకొచ్చాడు.

"ఈమె మిస్ లక్ష్మి. నా స్నేహితురాలు" అని పరిచయం చేశాడు.

ఆ పరిచయ పదాలలోని చివరి పదాన్ని వింటూ దర్పంగా మందహాసం చేస్తూ నమస్కరించాను.

అతడుకూడా చేతులు జోడించి నమస్కరించాడు.

"మీ ఉపన్యాసం అద్భుతంగా ఉన్నది. ప్రబోధం మీ ప్రతిమాటలో ప్రతిధ్వనిస్తుంది. మీవంటి వారిని కలుసుకోగలగటం నా అదృష్టంగా భావిస్తున్నాను." అన్నాను అభినందన పూర్వకంగా.

"థాంక్స్. వస్తాను" అని చెప్పి వెళ్ళిపోతున్నాడతను. అతడు చూపిన అలక్ష్యానికి ఆశ్చర్యపోయాను.

వెంటనే అతనికి ఎదురుపోయి "రేపు

సాయంత్రం మా యింటికి టీకి రావాలి." అన్నాను.

అతను నా కోరవకు ఆశ్చర్యపోయా డనుకుంటాను. "టీకా" ఒక క్షణం నా ముఖంలోకి విచిత్రంగా చూసి "సరే, వస్తాను. అడ్రసు చెప్పండి" అన్నాడు.

ఒక స్లిప్ మీద అడ్రసు వ్రాసి ఇచ్చాను. అతడది చూడనైనా చూడకుండా జేబులో పడవేసుకొని హడావిడిగా వెళ్ళిపోయాడు.

• • •

వాలుగుర్చీల వెంటనే ప్లాస్టిక్ వైర్‌తో అల్లిన రెండు కుర్చీలు, వాలుగు కుర్చీ [illegible] తెప్పించాను. [illegible] పరిగెత్తి [illegible] అందంగా అమర్చాను. [illegible] వార పత్రికలు ఉంచాను. [illegible] ఇంటిగదిలో [illegible] తీసుకురావటానికి వచ్చేమ్మ సిద్ధంగా ఉన్నది.

నాలుగున్నర గంటల రాజా వచ్చాడు. ఏదో పిచ్చాపాటి మాట్లాడుతూ కూర్చు న్నాం. ఐదవుతుంది. కాని ముఖ్య అతిథి (మూర్తి) రాలేదు. అతను ఇన్ని చూపిన నిర్లక్ష్యం గుర్తుకు వచ్చింది. నాలో వైరాగ్యం మొలకెత్తుతుంది. చివరికి రాజును అతని దగ్గరకు పంపిదామని అనుకుం టున్నాను. ఇంతలో మూర్తి వచ్చాడు. సాదరంగా ఆహ్వానించుకున్నాం.

ఫలహారాలూ, టీ కార్యక్రమాలు జరిగి పోయాయి. మూర్తి ఎక్కువగా మాట్లాడే తత్త్వం కలవాడు కాదనుకుంటాను. పేపర్ తిరగేస్తూ కూర్చున్నాడు. రాజా నేను మాత్రమే ఎక్కువగా మాట్లాడు కుంటున్నాం. అతణ్ణి మా మాటల్లోకి దించాలని ఎన్నో వైవిధ్యం గల విష యాలు మార్చి మార్చి మాట్లాడుతున్నాము. కాని మూర్తి ఏవిధమైన ఇంటరెస్టు చూపించలేదు. ఇంత ఉదాసీనత భరించటం నాకు కష్టమే అయింది.

"మూర్తిగారూ! మీరు వచ్చినప్పటి

నుండి మౌనంగానే కూర్చున్నారు. ఈ పార్టీ మీకు తృప్తి కలిగించలేదనుకుంటాను" అన్నాను చొరవగా అతని చేతిలో వున్న పేపరును లాక్కుంటూ.

"ఓహ్ క్షమించాలి. దయచేసి మీరలా అనుకోవద్దు. ఇద్దరూ క్రొత్త కావటం వలన నేను ఎక్కువగా మాట్లాడలేక పోతున్నాను" అన్నాడు.

తర్వాత కూడ పరిస్థితులలో మార్పేమీ లేదు. బంతిపూలనీ, చెట్లూ పరిసరాల్నీ చూస్తూ కూర్చుండిపోయాడు. నా ఉత్సాహం అంతా చప్పబడిపోతుంది. ఆయన రాకముందూ వచ్చిన తర్వాత కూడా ఒకే రకంగా వుంది వాతావరణం, స్తబ్దంగా.

"మూర్తిగారూ! మా బంతి చెట్లన్నీ పూసిన పూలెన్నో లెక్క పెడుతున్నారా మీరు?" అన్నాను పరిహాస ధోరణిలోకి అతన్ని దింపదలచి.

అప్పుడతను నావైపు చూసి చిన్నగా నవ్వి "లేదు. ఈ ముద్దబంతిపూలు పరిపూర్ణంగా, అందంగా ఎంత బాగా విచ్చుకున్నాయా అని చూస్తున్నాను" అన్నాడు. అయితే అతనే ధోరణిలో అన్నాడో నాకర్థం కాలేదు.

అతను ఏదో ఆలోచిస్తూ పరధ్యానంగా వుండటం, అక్కడున్న చెట్లని, పూలని తదేకంగా గమనించటం చూసి, "మీరు సాధనజేసినట్లయితే మంచి కవులవుతారు." అన్నాను.

అతడు బిగ్గరగా నవ్వి "మీరు ఘోరంగా శపిస్తున్నారు నన్ను. ఇది శ్రీ కృష్ణదేవరాయల కాలమనుకున్నారా?" అన్నాడు.

నేనుకూడ నవ్వి "మీరు చాలా నేర్పుగా మాట్లాడుతారు." అని అతని ముఖంలోకి చూశాను. ఇంతకు ముందులేని ప్రసన్నత గోచరించింది

ఇంతలో చీకటి పడింది. మూర్తి లేచి నిలబడి నా దగ్గర, నాన్న దగ్గర సెలవు తీసుకుంటూ "మీరీ పార్టీ యిచ్చినందుకు నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. చిన్నదీ, హార్దికమైనదీ, గొప్పదీ అయిన ఈ పార్టీని నేనెన్నటికీ మరువలేను," అన్నాడు.

నాకెంతో తృప్తిగా వుంది. అతనితో రోడ్డువరకు వచ్చి "మీరు తరచూ మా యింటికి వచ్చిపోతూ వుండండి. మీ రాక కోసం నేను కాచుకుని వుంటాను" అన్నాను.

ఈ కొద్ది పరిచయంతోనే నేను అతనితో అన్న మాటలు ఎంతవరకు సమంజసమనే ఆలోచనే నాకు రాలేదు. నేనాతనిని ప్రేమిస్తున్నానా?

నాలో వివేకమింకా చావలేదు. ఈ మూడేళ్ళ కాలంలో ఏ ఒక్కక్షణం ప్రమత్తతతో వున్నా నా జీవితం అన్నివిధాలా అధఃపతనమై వుండేది. నా వారు అని చెప్పుకోదగ్గ ఒకే ఒక అమ్మ మూడేళ్ళ క్రితం మరణించటంతో లక్ష కొలది ఆస్తికి, వేలకొలది సాలుసరి ఆదాయానికి

ఏకైక వారసురాలినయాను. ఇందుకుతోడు వయసు ప్రసాదించిన యవ్వనం, శరీర మిచ్చిన అందం నాకు సంక్రమించాయి. పైగా ఏకాకిని కావటంతో ఎందరో వ్యక్తులు రకరకాలుగా ఆశించి నన్ను చేరటానికి ప్రయత్నించారు. రామకృష్ణ, అప్పారావు రమణమూర్తి మధు వీళ్ళం దరూ నా ఆస్తినో, శరీరాన్నో పొందాలని నా దగ్గరకు చేరారు. వారి వారి అభిరుచుల ప్రకారం నన్ను మెప్పించి వారి ఆశలు తీర్చు కోవాలని చూశారు. కాని వీళ్ళందర్నీ వివే కంతో అర్థం చేసుకొని తగిన విధంగా బుద్ధి చెప్పి మళ్ళీ నా దరి జేరకుండా చేయ గలిగాను. కాని ఇప్పుడు మూర్తివైపు నా మనసు ఆకర్షింపబడుతోంది. దీని పర్యవ సానం కాలమే నిర్ణయించాలి

* * *

ప్రత్యేకాంధ్ర ఉద్యమం సాగుతూనే వుంది. రాను రాను ఉధృతమవుతోంది. విద్యార్థులతోపాటు అన్ని ముఖ్య శాఖల లోని అన్ని వర్గాల ఉద్యోగులు సమ్మె ప్రకటించారు. ప్రభుత్వం యావత్తు స్తంభించి పోయింది. ఈ పరిస్థితుల్లో మూర్తి నాకు రెండు మూడుసార్లు బజార్లో కనిపించాడు. ఉద్యమంలో అతడు ఇప్పు డొక ప్రముఖపాత్ర వహిస్తున్నాడు ఎప్పుడు కనబడినా హడావిడిగా రెండు మాటలు మాట్లాడటం వెళ్ళటం జరుగు తుంది. అయితే ఆ రెండు మాటలయినా తృప్తిగా బాగానే మాట్లాడాడు.

జ్యోతి



"సుశీ నన్ను పెళ్ళి చేసుకొంటే నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తాను."

"మీ నాన్నగారు పువ్వుల వ్యాపా రమేమైనా చేస్తున్నారేమిటి?"

నిన్నటిరోజున ఒంగోలు, తెనాలి ఆదోని పట్టణాలలో ఉద్యమ కారులపై పోలీసుల కాల్పులు జరిపారు. చాలా మంది పౌరులు మరణించారు పెక్కు మంది గాయపడ్డారు ప్రత్యేకాంధ్ర ఉద్య మంలో ఇదొక ప్రధాన ఘట్టం. సామాన్య ప్రజలకు కూడ మరణించిన వారిపై సాను భూతి, ప్రభుత్వంపై నిరసన ఏర్పడ్డాయి విద్యార్థుల, ఉద్యోగుల ఉద్యమం ప్రజా ఉద్యమంగా రూపొందింది. కాల్పుల వార్తలు తెలిసిన ఉద్యమ కారులంతా ఈ రోజు ఉదయం ఆ క్రూర చర్యకు నిరస నగా ఇక్కడి పోలీసు స్టేషనుకు నిప్పు పెట్ట ప్రయత్నించారు. కాల్పులు జరి గాయి ఒక విద్యార్థి మరణించాడు

పన్నెండుమంది గాయపడ్డారు గాయపడిన వారు ప్రభుత్వ హాస్పిటలులో చేర్చబడ్డారు. గాయపడిన వారిలో మూర్తికూడ వున్నాడని తెలిసి పరుగు పరుగున హాస్పటలుకు వెళ్ళాను

మూర్తి నన్నాశ్చర్యంగా చూస్తూ "మీరు నన్ను చూడటానికి పనిగట్టుకొని ఇంతదూరం వచ్చారా లక్ష్మీ" అన్నాడు. చేతికి చిన్న బేండేజ్ మాత్రం చుట్టి వున్నది. పెద్ద దెబ్బలు తగలలేదనుకొని తృప్తిపడ్డాను

"ఎలా గాయపడ్డారు" అన్నాను కష్టంగా.

"నో. నో తుకుంచాలి మీరు మీవంటి వారి అభిమానాన్ని పొందగలిగిన నేను అదృష్టవంతుణ్ణి" అన్నాడతను వినయంగా. తర్వాత "నాకేం పెద్దదెబ్బలేంతగలే లక్ష్మీ. ... హాస్పిటల్‌నుండి డిశ్చార్జి చేశారు కూడాను." అన్నాడు నన్ను అనునయిస్తున్న ధోరణిలో.

"సరే పదండి ముందు మా యింటికి. తర్వాత మీ ఇష్టం" అన్నాను.

"మీ ఇష్టం" అన్నాడతను తమాషాగా భుజాలెగరేస్తూ, ఇంటికివచ్చి తృప్తిగా గుండెనిండా మాట్లాడినతర్వాత అతన్ని పోనిచ్చాను.

రోజులు గడిచిపోతున్నాయి. ఆందో ళన తీవ్రతరమైంది. రైళ్ళు బస్సులు నిలిపివేయబడ్డాయి. రాష్ట్రంలో రవాణా సౌకర్యాలు పూర్తిగా బంద్ అయినాయి. పోస్టల్ సౌకర్యాలకి విరోధాలు ఏర్పడ్డాయి. మూర్తిని గురించి నాకు భయంగా వున్నది నాలుగురోజులనుండి కన్పించడంకూడా మానుకున్నాడు. అందులోను మూర్తి ఉద్యమ సాధనలో ముఖ్యుడు నేనే అతని ఇల్లు తెలుసుకొని వెళ్ళాను

అదొక చిన్న పెంకుటిల్లు ... రిపేర్లేవీలేక శిథిలావస్థలో ఉన్నది. ఈ ఇంటిని బట్టి మూర్తి స్థితి ఎటువంటిదో కొంచెం ఊహిస్తూ నిలబడ్డాను ఇంతలో అతను బయటికివచ్చి నన్ను చూసి ఉత్సాహంతో "ఓ. లక్ష్మీ. ... దేవతలే స్వయంగా రావటం పూర్వ ...న్నివేశం. నేను ఈ పూజా... ... పాపమైం..." అన్నాడతను నవ్వు... నవ్వుతో జవాబిస్తూ నేను కూడా నవ్వుతూ—.

"నీవు ఏదేవాలయంలో పూజారివి?" అంటూ లోపలికెళ్ళాం.

ఇంతకు ముందు మూర్తి కుటుంబస్థితి నాకు తెలియదు ఈనాడే అతని కుటుంబం మొత్తం చూశాను గొప్ప దైన్యావస్థలో ఉన్న రోగిష్టి తల్లి పెళ్ళికి ఎదిగి నిండుగా బట్టలుకూడా నోచుకోని చెల్లెలు తొమ్మిదవ తరగతి చదువుతున్న తమ్ముడు— మూర్తికి రెండెకరాల మాగాణి మాత్రమే వుంది మేమిద్దరం అతని తల్లితో మాట్లాడి బయటికి వచ్చిన తర్వాత

'మూర్తీ! నేను చాలాసార్లు అడగాలని అనుకుంటున్నాను. నీవేం చదువు

కున్నావు?" ఈ మధ్య మేమిద్దరం ఏకవచనంలో పిల్చుకొనే చనువు ఏర్పడింది.

"బియస్సీ" అన్నాడతను నిర్లిప్తంగా.

"బియస్సీనా?" అన్నాను ఆశ్చర్యంగా. అతన్ని గ్రాడ్యుయేట్ గా ఊహించలేను ఇంతకు ముందు.

ఐదేళ్ళక్రితం ఫస్ట్‌క్లాస్ డిగ్రీ పుచ్చుకున్నాను" అన్నాడతను మళ్ళీ.

నేను మళ్ళీ ఒకసారి ఆశ్చర్యపోయాను. "అయితే మీరు ఐదేళ్ళనుండి ఏ ఉద్యోగములోను చేరలేదన్నమాట." అన్నాను అతని కుటుంబపరిస్థితులు జ్ఞప్తికి వచ్చి, అతన్ని మందలించాలనే ఉద్దేశంతో.

"ఉద్యోగమా?" అన్నాడతను నిర్లక్ష్యంగా క్షణం తర్వాత బిగ్గరగా నవ్వాడు

నాకు గొప్ప చిరాకేసింది. "మూర్తీ! నేను చాలాసార్లు గమనించాను నిన్ను. నీవు ఎక్కువగా నవ్వే స్వభావం కలవాడివి కాదు. కాని అసందర్భంగా ఎందుకు ఇగల నవ్వుతావు." అన్నాను

"నా జీవితంలో నవ్వవలసిన సందర్భం ఎప్పుడూ రాలేదు గనుక" అన్నాడు తీవ్రంగా.

నాలో ఉన్న చిరాకు కాస్తా పటాపంచలైంది. అతనిముఖంపై తొంగిచూసే బాధ గాఢంగా గోచరించిన అతని హృదయం నాకు గోచరించింది. లోపలో నిద్రాణమై ఉన్న వేదనను కట్టివేసేందుకు నవ్వుతున్నాను. ఎంతోమంది ఎన్నో సంఘంపెద్దల్లో పెద్దహోదాల్లో ముసి ముసిగానో, బిగ్గరగానో



నవ్వటం జరుగుతూనే ఉంటుంది. ఈ సుదినాల పవిత్రభారతంలో ఉద్యోగానికి అర్హత ఫస్ట్‌క్లాస్ డిగ్రీమాత్రమేకాదని నేను మరచిన సత్యం గుర్తుకొచ్చింది. నేను ఆప్యాయంగా అతని చేతిని నా చేతిలోకి తీసుకున్నాను. మొదటినుంచి ఇతని విషయంలో ఎక్కువ పొరపాటని అనవసరంగా తీసుకున్నాను. ఇంతజరిగిన తర్వాత ఇప్పుడు అత్యవసరంగా తీసుకోవలసి వచ్చింది

"మూర్తీ! నీ బాధ గ్రహించలేకపోయాను. క్షమించు. కాని నీ కుటుంబాన్ని చూసిన తర్వాత నీ ఆత్మీయునిగా ఒక మాట చెప్పదల్చుకున్నాను "ఇంట గెలిచి రచ్చ గెలువు" అని సామెత. దయచేసి బాధపడకు. విద్యాధికుల కలవాడివి నీవు. నీ శక్తియుక్తులు నీకు సరిగా చేయగల శక్తియుక్తులు నాలో లేవు. నీవు ఉద్యోగాన్ని బ్రహ్మాండంగా, విజయవంతంగా నడిపిస్తున్న సత్యాన్ని ఎవరూ కాదనలేరు. కాని మూర్తీ, నీవు నీ ఇంటి

విషయంలో ఇంతటి ఉదాసీనత ఎందుకు చూపిస్తున్నావో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఏ పనైనా జేసి నీ కుటుంబాన్ని సుఖసంతోషాలతో గడపటం నీ కర్తవ్యం కాదూ? నీ కుటుంబాన్ని సంస్కరించుకోలేని నీవు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి ఏంచేయాలనుకుంటున్నావు? లక్షలాదిగా ఇట్టి నిరుపేదకుటుంబాలు కలిగిన రాష్ట్ర సంస్కృతి ఎంత అభ్యుదయకరంగా ఉంటుందో ఊహించు నువ్వు ప్రతి ఇంటి అభ్యుదయకర సంస్కృతే, రాష్ట్ర, దేశ సంస్కృతులని తెలియటంలేదూ?" ఇలా ఆవేశంగా మాట్లాడాను.

మూర్తివైపు చూశాను. నేలచూపులు చూస్తూ తలవంచుకున్నాడు. "మూర్తీ నాథ కలిగించాను. నన్ను క్షమించు. ఆలోచించు. వస్తాను రేపు యింటికి వస్తావు కదూ" అంటూ అక్కడనుంచి వచ్చాను. నా కర్తవ్యాన్ని ఆలోచించుకుంటూ పడుకున్నాను.

* * *

మళ్ళీ పదిరోజుల తర్వాత రోడ్డుమీద త్వరత్వరగా వెళ్తూ కనిపించాడు మూర్తి. మనిషి నీరసంగా ఉన్నాడు. ఈ పదిరోజులు కనబడకపోవడానికి కారణం [illegible] గాను. అతడు రోజూ ఏదో ఒకపనిచేసి కుటుంబపోషణ చూస్తున్నాడట. ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనటంలేదట. ఉద్యమానికి సంబంధించిన ఊహకూడ ఇప్పుడు తన మనసులోకి దూరటంలేదట. నాకు గొప్ప సంతోషమైంది. నా హితబోధవల్ల అతణ్ణి మార్చగలిగానని గర్వం నాకులేదు. తృప్తి తప్ప.

ఇంతటితో అతనిపై నాకుగల దృష్టి మరొక మలుపుతిరిగింది. అతణ్ణిపెళ్ళిచేసుకొని అతణ్ణి, అతనికుటుంబాన్నీ సుఖసంతోషాలతో ముంచాలనుకున్నాను. తద్వారా నేను కూడా సుఖిద్దామని నిర్ణయించుకున్నాను. మూర్తిసంపూర్ణ మహామానవుడు. అతణ్ణి పెళ్ళాడడానికి కనిపించే అవరోధం అతనిపేదరికం. కాని అదొక అవరోధంగా నేను భావించడంలేదు. నన్ను పెళ్ళాడిన తరువాత అతడు పేదవాడనే విషయమే రాదు.

నా నిర్ణయం మూర్తితో చెప్పాను. అతను పరమానందంతో ఒప్పుకున్నాడు. అతను ఒప్పుకోకపోవడానికి నాదగ్గర అనర్హతలేవీ నాలో లేవు. పైగా నన్ను కోరడానికిగల అంతస్థులే నాలో ఎక్కువ. అయితే అతను నా అంతస్థులను జూచి అతని ఆశయాలకు విరుద్ధంగా నాతో పెళ్ళికి ఒప్పుకున్నాడనలేను. అతను నా మీద [illegible] వాలని అనుకొని ప్రేమాభిమానాలు అతని మనసులో దాగి ఉన్నాయి నామీద. అనే విషయం గ్రహించిన తర్వాతనే ఈ ఒప్పందం కుదుర్చుకున్నాను. అతని చెల్లెల్ని రాజాకిచ్చేట్లు నిర్ణయించేశాం.

* * *

ముహూర్తాలు పెట్టుకొని మూర్తి, రాజు, నేను చేయవలసిన ఏర్పాట్లను గురించి చర్చిస్తూ కూర్చున్నాం. ఇంతలో ఒక పోలీస్ జీవ్ వచ్చి ఇంటిముందాగింది

పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు, ముగ్గురు పోలీసులతో మా దగ్గరకు వచ్చి, "మిస్టర్ కృష్ణమూర్తి మీరేననుకుంటాను మిమ్మల్ని అరెస్టు చేయవలసిందని మాకు ఆర్డర్స్ అందాయి" అన్నాడు.

నా కాశ్చర్యం వేసింది. ఇన్ని రోజుల నుండి ఉద్యమానికికూడ అతను దూరంగా ఉంటున్నాడు. 'కారణం చెప్పగలరా ఇనస్పెక్టర్" అన్నాను.

'నిన్న సాయంత్రం టెలిఫోన్ ఎక్ఛేంజిని, ఈరోజు ఉదయం తాలూకా ఆఫీసును తగులబెట్టిన సంఘటనలలో కృష్ణమూర్తిగారి పాత్ర ప్రముఖంగా ఉన్నదని విశ్వసనీయంగా తెలుస్తున్నది" అన్నాడు ఇనిస్పెక్టరు.

"కాని ఇనస్పెక్టర్! వీరిమధ్య...."

"ఐయామ్ సారీ మేడమ్. మీరిప్పుడు నాతో ఏం చెప్పినా ప్రయోజనముండదు. కృష్ణమూర్తిగారూ! దయచేసి ఇక మీరు బయలుదేరాలి" అన్నాడుఇన స్పెక్టరు దృఢంగా.

మూర్తి లేచి నిలబడ్డాడు. మనసు మొద్దుబారిపోయింది. తలలో ఏవో మెరుపులు మెరిసినట్లయింది. అంతా చీకటి ఆవరించింది. కళ్ళు మూతలుపడ్డాయి. ఇంకేం తెలియలేదు. స్పృహ తెలిసేటప్పటికి హాస్పటల్లో ఉన్నాను నర్సు చెప్పింది. మొన్నటి రోజున స్పృహలేని నన్ను రాజు హాస్పటల్లో చేర్చాడట. అయితే రెండు రోజులు నేను స్పృహలో లేనన్నమాట మూర్తిని పోలీసులుతీసుకుపోయే వుంటారు. మళ్ళీ కళ్ళు మూతలు పడుతున్నాయి. మైకం వస్తోంది ఫిట్ వస్తుందనుకుంటాను.

రెండు రోజులు గడిచాయి. రోజు మొత్తంమీద ఏడెనిమిదిసార్లు ఫిట్స్ వస్తున్నాయి ఇదేం జబ్బో నాకు తెలియదు హిస్టీరియా కావచ్చేమో! డాక్టర్ని అడగదలచుకోలేదు. రాజు వచ్చాడు. రేపు కృష్ణమూర్తిని ప్రత్యేకంగా విచారిస్తారట. ఏమిటని విచారిస్తారు వీళ్లు? అతడు ఓర్పుతో ఉద్యమంలో ఇప్పుడతనికి పాత్రేలేదు. రేపు తప్పక విడుదల చేస్తారు. నా కిప్పుడు చాల ఉత్సాహంగా వుంది. రాత్రంతా ఫిట్స్ చాల తక్కువగా వచ్చాయి.

భారంగా తెల్లవారింది రాజు తెచ్చే వార్తకోసం ఎదురు చూస్తూ కూర్చున్నాను. ఒంటి గంటకు రాజు వచ్చి దీనంగా తలవంచుకొని "కృష్ణమూర్తికి ఆరు నెలలు శిక్ష వేశారు," అన్నాడు. నా నెత్తిన పిడుగు పడినట్లయింది. అంతా చీకటి కమ్మినట్లుంది. ఫిట్ వచ్చింది,

భగవాన్! నాకేమిటీ యీ శిక్ష! ఆరు నెలలు గడపటం పెద్ద కష్టం కాదు. మూర్తి విడుదలై వచ్చిన తర్వాతైనా మా పెళ్ళి జరుగుతుంది కాని అంతవరకు నా ప్రాణాలు నాలో వుంటాయనే నమ్మకం నశిస్తుంది ఏ ఫిట్‌లోనో .... ఏమవుతుందో .... ఏమి చెప్పగలం! ఈ ఉద్యమానికి ఫలితం ఎట్లా వుంటుందో నాకు తెలియదు .... ఇక్కడ ఫిట్ వచ్చేట్లుంది, కళ్లు మూతలు పడుతున్నాయి. ఈ ఉద్యమం నా కొక మహా మనిషిని ప్రసాదించింది. కాని ఈ ఉద్యమమే ..... నా ....



టింగరి పెళ్ళికొడుకు

బి. లలిత

అక్కగారి మాటలూ, పిల్లల అరుపులూ కలిసి సుందరానికి జోల పాట పాడుతున్నాయి. ఒత్తిగిలి నిట్టూర్చాడు....ఎంతో మంచి కల రాబోయింది. ఈ గోలలో దొరకకుండా పోయింది. అక్కయ్య ఏమిటో అంటోంది....

"రేయ్, అలా తిరిగి పడుకోడమేనా? లేచెళ్ళి తెచ్చిపెట్టరా-మళ్ళీ లేటయితే సూపర్ మార్కెట్టు మూసేస్తారు....సుందరం, లేవరా ప్లీజ్—"

"ఏమిటే నీ కాకిగోల..." విసీ విని పించనట్టు విసిగాడు సుందరం. సెలవుల్లో కూడానా రోడ్లు కొలవడం- ఒకరోజు హాయిగా నిద్రపోదామనుకుంటే ...

'సుందరం ఈ లిస్టు పట్రాకపోతే పీకిరోజు అన్నం నీళ్ళు లేవు, జాగ్రత్త' బెదిరించింది

లేచికూర్చున్నాడు సుందరం. 'అక్కా నువ్వో రాక్షసివే నిజంగా...." అన్నాడు విసుగ్గా.

సత్య నవ్వింది. 'రేయ్- నీ కంటే పెద్దదాన్ని. కళ్ళుపోతాయి జాగ్రత్త...." అంది.

'ఆఁ- రెండేళ్ళు ముందు పుట్టావులే- నా ప్రాణాలు తోడడానికి" అక్కగారు విసిరిన తాళంచెవి పట్టుకున్నాడు సుందరం.

'ఆ లిస్టివ్వు- బావగారితో చెప్పి నిన్ను తన్నిస్తాఁగాని...." సత్య నవ్వుకుంది. వీడికి మంచి సంబంధం వకటి వెతకాలి-అనుకుంది. ఆ ఆలోచన సుందరానికి తెలిసివుంటే కొన్నివందలమైళ్ళు పారిపోయి వుండును.

'మామయ్యా, మేమూ వస్తాం ..." అంటున్న అల్లుళ్ళకి కారులో సూపర్ మార్కెట్‌కి వెళ్ళడంకన్నా యింట్లో క్రికెట్ ఆడుకోడం ఎంతమంచిదో పావు గంటసేపు బోధపరచి బయలుదేరాడు సుందరం. టాపులేని చిన్న స్పోర్ట్సు కారు- బావగారిది- మంచి కండిషన్‌లో వుంది.

"సుందరం, ప్రేమారావు కనబడితే లిఫ్టివ్వు. మిసెస్ రాజేశ్వరరావుకి వద్దు. తర్వాత....ఐస్‌క్రీం తినకు. డబ్బువేస్టు" అక్కగారి హెచ్చరికలవి వినకుండానే కారు స్టార్టుచేశాడు 'పర్లేవే నాకు ఏమీ తెలియదని నీ వుద్దేశం..." అంటూ.

సాయంత్రం నాలుగింటికి కూడా సూపర్‌మార్కెట్‌లో అంత రష్ వుండడం చూసి ఆశ్చర్యపోతూ సత్య రాసిన

లిస్టుప్రకారం ఐటమ్స్ కొనడం మొదలెట్టాడు.

"అమ్మో- ఏ రెండో మూడో అను కుంటే కారు చాలనన్ని సామానులు చేరాయ్" అక్కగారి మనసులో నే తిట్టుకున్నాడు సుందరం. పెళ్ళయేసరికి ఎలా మారిపోతారో అమ్మాయిలు. మొదటి కొడుకు పుట్టేవరకూకూడా అక్క ఎంతో ఫాషనబుల్ గా బట్టలూ అవీ వేసుకు తిరిగేది. పాప పుట్టాదోలేదో ఫస్ట్‌క్లాస్ అమ్మ లక్కలా తయారయింది. ఎంతసేపూ పిల్లలూ పెంపకం- వంటలూ వార్పులూ! పలానావంట పలానావిధంగాచేస్తే తక్కువ సేపు పడుతుందా ఎక్కువ టైమవుతుందా బట్టలు ఎలా సులువుగా ఆరేయడం?

ఆలోచనల్లో మునిగిపోయి కారు దగ్గరికి నడిచాడు సుందరం. చేతులనిండా సామానులు పట్టుకొని కార్లోకి ఎక్కడానికి కొంచెం వెతికాడు.

వస్తున్నపుడు కారు పార్కు చేసే స్థలం లేక ఒక అంబాసిడర్‌కి ఫియట్‌కి మధ్య వున్న అతి కొంచెం స్థలంలో మూడు కార్ల తలుపులూ తియ్యడడానికంత దగ్గిరగా తన కారును దూర్చేశాడ. బానెట్ మీద నుంచి దూకి బయటపడ్డాడు ఇపుడు లోపలికి ఎలా ఎక్కడం?

జాగ్రత్తగా పాకెట్లన్నీ బానెట్ మీద పెట్టి, ఒలకనివి పగలనివి అని తేల్చుకుని కొన్నిటిని లోపలికి సీటు మీదకి విసిరాడు. జాగ్రత్తగా బానెట్ మీద నుంచి సీటుమీద కెక్కి మిగతా పాకెట్లు బాక్ సీట్ మీద పేర్చాడు. కారు స్టార్టు చెయ్యబోయి ఆగిపోయాడు.

ఎదురుగా ఒక అందమైన అమ్మాయి. మొహాన్ని విసుగ్గాపెట్టి తనకేసిచూస్తోంది. సుందరం బుర్రలోకి ఒక ఆలోచన మాత్రమే దూరింది. అక్క స్నేహితురాలి పిల్ల, లిఫ్టు కోసం....


ముందుకి వంగి చిరునవ్వు నవ్వాడు. "లిఫ్టు కావాలా?" అతి తియ్యగా అడిగాడు, అక్కకిలాంటి అందమైన స్నేహితులున్నారని ఇంతదాకా తెలియలేదేం తనకి?

"మా అక్క చెప్పింది - మీరు కనబడితే తప్పక లిఫ్టిమ్మని - రండి కారు రివర్సు చేస్తాను ఎక్కడి దుగాని ..."

ఆ అమ్మాయి తీక్షణంగా అంది 'మీ అక్కెవరు?"

'పక్కవర్ది. టి నగర్ లోనేగా మీరూ వుండేది' రివర్సుచేసి, దిగాడు సుందరం. ఆ అమ్మాయి పక్కన పేవ్‌మెంటు మీదున్న సామాన్లని చూసి మూర్ఛపోయినంత పని చేశాడు ఈమెకింత సామాన్ల గేమిటి? ఒకవేళ పెళ్ళయిందేమో - ఛాన్సు పోయిందేమోనని ఒక క్షణం బాధపడ్డాడు.

ఆ పిల్ల యింకా తీక్షణంగా సుందరు పిల్లించింది "నేనుండేది టి. నగర్‌లోనే



గాని నాకు మీ అక్కవరో తెలీదు మీ లిఫ్టూ అక్కరలేదు."

"మరి .... మరి .... ?"

"మీ కారు పార్కు చేసిన అందంవల్ల నా డోర్ తెరవలేక మీరొచ్చేంతవరకూ ఆగాల్సి వచ్చింది," మంచు ముక్కల్లా వణికించేలాగా వున్నాయా మాటలు ఆ అమ్మాయి పక్కనున్న ఫియట్ తాళం తీస్తోంది.

సుందరం ఆశ్చర్యంలో మునగబోయి తేరుకున్నాడు. ఆ అమ్మాయి సామానులు కారు లోపల పెట్టి పెట్టాడు. 'దేవుడా ఈ అమ్మాయి పేరు తెలుసుకునే ఛాన్సు యివ్వు" అని తనెప్పుడూ లేదని వాడించే దేవుణ్ణి ప్రార్థించాడు.

కారు తలుపు దభేలుమని వేసుకుంది. "థాంక్స్ చెప్పరా?" సుందరం లోపల ఎంతో ఆత్రంగా వున్నా బయటికి కామ్‌గా మొహం పెట్టాడు.

"అడగకుండా చేసిన పనికి థాంక్స్ చెప్తావని ఎలా ఎదురుచూసారు? మీ కారు తీసుకుంటే నేను రివర్సు చేసుకోవాలి...." కరవబోయేలా మాట్లాడుతున్న ఆ అమ్మాయి చాలా ఆకర్షించింది సుందరాన్ని.

తల అభివాదం చేస్తున్నట్లు వంచి, చిరునవ్వుతో అన్నాడు. 'మళ్లీ మీ పరిచయ భాగ్యం దొరుకుతుందా?"

ఆ అమ్మాయి తలుపు తెరిచి విసురుగా దిగి సుందరం కారెక్కి స్టార్టు చేసి ముందుకు పోనిచ్చింది. తన కారును రివర్సుచేసేందుకు చాలిన స్థలం వుండేలా ఆపి, దిగి తన కారుకేసి నడిచింది. డోర్‌కి అడ్డంగా వున్న సుందరాన్ని మోచేత్తో పక్కకి తోసి సీట్లోకి ఎక్కింది. సుందరం

తెల్లబోయి చూస్తూ వుండగానే, కారు రివర్స్ చేసుకుని ట్రాఫిక్ లో కలిసి పోయింది

సుందరం తెరుచుకుని వుండిపోయిన నోట్లోకి ఒక ఈగ దూరేప్రయత్నంచేస్తే మెలకువచ్చి కళ్ళు నులుముకుని పక్కనున్న ఐస్ క్రీంషాపులోకి దూరాడు.

కోన్ ఐస్ క్రీం సగం అయాక జరిగిన విషయాలని ...తని పెదడు ఒక వరసలోకి తెచ్చి 'సుందరేశ్వర్—నీకు బుద్ధిలేదు.'' అని ఒక సర్టిఫికెట్టు పారేసింది

'నాకు తెలుసు లెద్దూ'' అనుకున్నాడు సుందరం. ఈ అమ్మాయి టి నగర్ లో నేగా వుంటోంది? మళ్ళీ మీటయ్యే అవకాశాలు వున్నాయి. రేపట్నుంచి రోడ్లు సర్వే మొదలెట్టాలి అక్కకీవిషయం చెప్పే ప్రయత్నం చెయ్యలేదు సుందరం. ... మాట అలావుంచి వేళాకోళం చేసి చంపుతుంది.

ఆ తర్వాతో నాలుగురోజులపాటు ఆ అమ్మాయికోసం టి. నగరంతా వెదికాడు బావగారిని బ్రతిమాలి—అక్కతో చెప్పవని ఒట్టేయించుకుని విషయం చెప్పి కారు అరువు పుచ్చుకున్నాడు అల్లుళ్ళని కార్లో తిప్పేమిషతో రోజూ అన్ని వేళల్లోనూ టి. నగరంతా చుట్టాడు. అంతా వేస్ట్. ఆ ఫియట్ కారు, ఆ అమ్మాయి కాని కన్పించలేదు. కారు పెట్రోలు కి దగ్గరున్న డబ్బంతా ఖర్చయిపోయింది. ఆ ప్రయత్నం మానేద్దామని నిర్ణయించుకున్నాడు.

ఆ ...ర్నాడు ఒక స్నేహితుడిని ఢిల్లీకి పంపించడానికి ఎయిర్ పోర్టుకి వెళ్ళాల్సి వచ్చింది. చేతిలో డబ్బులేవు గదాని ఎగ్గొడదామంటే, వాడు టాక్సీలో వచ్చి కూర్చున్నాడు. "తయారుకా వెళ్దాం'' అని వాడిని కూర్చోబెట్టి అక్కగారిని కాకాపట్టి పదిరూపాయలు పుచ్చుకున్నాడు. త్వరత్వరగా తయారయి బయల్దేరాడు.

స్నేహితుడిని ప్లేనెక్కించి, 'హమ్మయ్య'' అనుకుని గట్టిగా ఊపిరి పీల్చబోయి ఎదురుగుండా లాంజ్ లోమూల సోఫామీద ఆ అమ్మాయిని చూసి ఆగి పోయాడు

అదే అమ్మాయి ...దే నీలం ...లి ఫెంటాలు లేత నీలం బుట్టచేతుల టాప్- అదే రెండు జడలు అదే స్ట్రా హేట్— అయితే ఈసారి ఆ మొహం వ్యంగ్యంగా.

ఆ అమ్మాయిచూపులు సుందరంమీద ...డ్డాయి. ఒకక్షణంలో ఆ మొహం ఆనందంగా మారిపోయింది. పలకరింపుగా నవ్వి లేచి నిలబడింది. సుందరం ఆశ్చర్యపోయి, చూపులు ఆ అమ్మాయి మీదనుంచి పక్కకి తిప్పేశాడు. ఎవరో అనుకుంది కాబోలు అంది మెదడు.

అదే సోఫాలో ఇద్దరు పెద్దవైజు ఆడవాళ్ళున్నారు, ఆ అమ్మాయి వాళ్ళతో ఏదోచెప్పి మళ్లీ తలకేసి తిరిగింది. బంధు

వులేమో సుందరం మళ్లీ ఆ అమ్మాయి మీదనుంచి కళ్ళు తిప్పుకున్నాడు.

లాంజ్ అంతా చూసి మళ్ళీ ఆ అమ్మాయికేసి తిప్పాడు కళ్లని ఆ అమ్మాయి సినిమాల్లో హీరోయిన్‌లాగా మనుషుల్ని తప్పించుకుంటూ తనకేసి పరుగు నడకతో వస్తోంది

తనకో ఆరడుగుల దూరంలో వుండగా బండిచక్రమంత హాట్‌ని తీసి ఊపుతూ చేతులు చాపింది. "ఆనంద్" అంటూ. సుందరం ఆశ్చర్యపోయాడు ఈ పిల్లకేమన్నా పిచ్చా అనుకున్నాడు.

ఆ అమ్మాయి సుందరం దగ్గరగావచ్చి నవ్వుతూ బుగ్గమీద చిన్న ముద్దు పెట్టుకుంది. తర్వాత అతనికేసి జాలిగా చూసి- "ప్లీజ్, నవ్వుతూ మాట్లాడండి" అంది. సుందరం అర్థంటుగా చేతిని గిల్లి చూసుకున్నాడు, కలా నిజమా తేలడానికి.

"ఏమిటి?" అన్నాడు చిన్నగానవ్వి, "థాంక్స్" అంది. "చూడండి మీరు కొన్నాళ్ళపు నటించాలి, ఆనంద్‌లాగ. ఆనంద్ రాలేదంటే మా అత్తే ఇద్దరూ బాధపడతారు" అంది.

"స్టాప్-ఆనంద్ ఎవరు? నటించడమేమిటి? మీ అత్తలెవరు?" సుందరం యింకా నవ్వుతూనే వున్నాడు. ఆ పిల్ల విస్సహాయంగా చూసింది.

"ఆనంద్ నాకు మూడొంతులు కాబోయే భర్త. మా అత్తలే చిన్నప్పట్నించి నన్ను పెంచారు వాళ్ల చూడకపోతే బాగుండదు. వాళ్లు యిక్కడున్న వారం రోజులూ ఆనంద్ తప్పించుకు తిరిగాడు. వాళ్లీరోజు వెళ్లిపోతున్నారు. డింపడానికైనా వస్తానన్నాడు ఇంకా రాలేదు అరగంటే వుంది, వెళ్ళిపోయే లోపల ఆనంద్‌ని చూడకపోతే వాళ్ళిదరూ బాగా నొచ్చుకుంటారు. మీరు ఆనంద్‌లా నటించాలి. ప్లీజ్...."

పాఠం అప్పచెప్పేసింది తర్వాత ఊపిరి పీల్చుకుని "ఆ రోజులా ప్రవర్తించాను. సారీ ప్లీజ్, యీ వొక్క హెల్ప్ చెయ్యండి..." అని బ్రతిమాలింది.

సుందరం జాలిపడ్డాడు 'తర్వాత పెళ్ళప్పుడు ఏం చేస్తారు?' అనడిగాడు "నాకున్న ఏకైక బంధువులని అవమానించి చులకనగా యిలా చూసేవాడిని చేసుకోను నేను ఒక్కక్షణం అనాడు కోపంగా వున్న అమ్మాయిగా మారిపోయింది. తర్వాత బ్రతిమాలుతున్నట్టు చూసింది. "ప్లీజ్! ఈ చిన్న సహాయం చెయ్యండి. నాకు ఆనంద్ లేకపోయినా గొడవలేదు. కాని మా మధ్య కలతలున్నాయంటే అత్తలు బాధపడతారు, ఇంతవరకూ చూడలేదుగా ఆనంద్‌ని. అందుకే ధైర్యంగా మిమ్మల్ని అడుగుతున్నాను.

సుందరం మెంటకి, సోఫా దగ్గరికి నడిచాడు. 'ఆనంద్ పనేమిటి మిమ్మల్నేమని పిలవాలి?"

రిలీఫ్‌తో ఆమె కళ్లు మెరిశాయి. "ఆనంద్ కవి. రచయిత, పనేమీలేదు. మా గాంగుని పట్టుకుని వేళ్లాడుతాడు నా పేరు అనుపమ. అనూ అంటాడు ఆనంద్. నేను మిమ్మల్ని నువ్వు అంటాను. మీ రూ అంతే" అంది త్వరత్వరగా.

సుందరం తలూపాడు. ఎడ్వెంచర్లంటే సరదాగాబట్టి, ఈ విషయాన్నో పట్టుపడదా మన్న కుతూహలం అతనికి ఎక్కువ యింది అతని మొహదు చిన్నగా ఆ ఆనంద్‌నీ మె చేసుకోకపోతే నీ కో ఛాన్సుంది" అంది.

"ఆ విషయం తర్వాత. మొదట ఈ సహాయం చేసి పెడదాం," అనుకున్నాడు.

"అత్తా, ఆనంద్...." సంతోషంతో మాటలు రానట్టుంది అనుపమ మొహం. చిరునవ్వుతో అనుపమకేసి చూసాడు సుందరం. మెడిడు ఆన్ యువర్ మార్క్స్. గెట్ సెట్-గో అంది. గట్టిగా ఊపిరి పీల్చి అనుపమ అత్తలకేసి చూసి మర్యాదగా నవ్వాడు.

"నమస్కారమండీ, మరీ లేటయి పోయానా?" అని మొదలెట్టాడు. 'మీ రిన్నాళ్ళూ ఊళ్ళో వున్నా రావడం కుదర లేదండి .... ఈ రోజైనా ఎలాగేనా మిమ్మల్ని చూడాలని...."


అనుపమ అత్తలిద్దరికీ సుందరం మొదటి చూపులోనే నచ్చాడని తెలిసి పోయింది వాళ్ళ చూపుల్లోనే. "దానికేం నాయనా, నీ పని నీకుంటుంది గదా. అసలు నిన్ను చూడడం పడదేమో అనుకున్నాం. అనుపమ చెప్పినట్టే వున్నావు ... " వగైరా వగైరా మాట్లాడడం మొదలెట్టారు

అయిదు నిమిషాల్లో సుందరం "రండి, కాఫీ తాగుదాం" అని రెస్టారెంటుకేసి దారితీశాడు. అనుపమ కృతజ్ఞతగా చూసింది సుందరంకేసి కాని అత్తలిద్దరితోనూ ఆవకాయల్లో రకాలను డిస్కస్ చేస్తూ సుందరం ఆ చూపులని మిస్సయ్యాడు.

సుందరానికి అత్తలిద్దరూ నచ్చారు. సరదాగా మాట్లాడుతూ, మారుతున్న కాలంతోబాటు మారుతున్నవాళ్ళు అనుప మని ఎంత ప్రేమగా పెంచారో, విని ఆశ్చర్యపోయాడు–సుందరం అనుపమకి తల్లితండ్రి పోయినపుడు వీళ్ళదగ్గరే ఆమెను చేరదీశారట........

కాఫీ టిఫినులు అయేసరికి సుందరానికి అత్తలు చాలాకాలంనుంచి తెలిసినవాళ్ళని పించింది. "అలా రెండు నిముషాల్లో వస్తాను"అంటూ రెస్టారెంటునుంచి బయట పడ్డాడు. అయిదు నిముషాలలో కొన్ని పత్రికలూ పళ్ళు పట్టుకొచ్చాడు, "నాకు కొంచెం పనుంది. ప్రయాణం సుఖంగా జరుగుతుందని ఆశిస్తున్నాను" అన్నాడు సీరియస్‌గా.

సుందరానికి అత్తలిద్దరూ ఎంత నచ్చా



రంటే, అనుపమకి వారి కోడలవడమే పెద్ద క్వాలిఫికేషనుగా భావించడం మొదలెట్టింది అతని మెదడు. ఆ అమ్మాయి గొడవలు ఆమెవి, అనవసరంగా స్నేహాలు పెంచుకుంటే తర్వాత ఎదురి దెబ్బలు తగులుతాయి అని హెచ్చరించింది. సుందరం దాన్ని పాటి చాడు,

అత్తలు సుందరానికి చాలా ప్రేమగా వీడ్కోలిచ్చారు. 'ఈసారి మేం మద్రాసు వస్తే తప్పకుండా మమ్మల్ని చూడటానికి రావాలి నువ్వు. అనూ మా కసలు మద్రాసు చూపించలేము నువ్వే చూపించాలి. అనూ జాగ్రత్త. దానికేం తెలియదు. అంతా అమాయకం .... " వగైరా వగైరా చెప్పారు. అనుపమ సుందరంతోబాటు నడిచింది.

జ్యోతి

"చాలా థాంక్స్. మధ్యలో వెళ్ళిపోతారేం!' అంది సుందరం నవ్వాడు. "మీ అనంద్ ... లాగే చేసి వుండును కదూ?" అన్నాడు అనుపమ తలూపింది. "మళ్ళీ ఎప్పుడు కలుసుకుందాం" నాలిక చివరి దాకా వచ్చిన మాటలని ఆపుకున్నాడు సుందరం. 'లిఫ్టిస్తావా?" అన బోయిన మాటలని ఆపేసుకుంది అనుపమ. అది సుందరానికి తెలియ లేదు. "గుడ్ బై" అన్నాడు సుందరం. అనుపమ వెనక్కి తిరిగింది. లాంజ్ కేసి నడుస్తూ కళ్ళు తుడుచుకుందని సుందరంకి తెలియ లేదు

సుందరం వెళ్ళిపోయాడు.

రెండు రోజుల తర్వాత .... సత్య వినుకున్నాంటోంది. 'కుంభకర్ణుడి తమ్ము

డివి తయారయావురా నాకు. లేచి ఏదేనా పని సాయం చెయ్యరాదూ పార్టీ గురించి నాలుగు రోజుల్నించి మొత్తుకుంటున్నాను గదా-అసలేమాత్రం యింట్రస్టు చూపించవేంరా? మీ బావగారూ ఏమీ చెయ్యరు నువ్వూ హెల్ప్ చెయ్యవు. ఈ రాక్షసులిద్దరితోనూ ఎలా చచ్చేదిరా నేను?'

సుందరం వెత్తిగిలి సత్య కేసి చూశాడు. మంచి కల అనుపమతో బీచిలో వున్నట్టు రాబోయింది. ఈ గోలలో దొరకకుండా పోయింది. "ఏం చెయ్యమంటావిప్పుడు?" అసలు కుతూహలం లేదు ఆ కంఠంలో.

సత్యకి అమాంతం తమ్ముడిమీద ప్రేమ పుట్టుకొచ్చింది. 'నీకు పెళ్ళి చెయ్యాలనుకుంటున్నానురా. ఈ రోజు పార్టీకి నలుగురు ఎలిజిబుల్స్ వస్తున్నారు. చూసుకో-ఎవరో ఒకరేనా నచ్చకపోరు' అంది ప్రేమగా.

సుందరం మాట్లాడలేదు. నాకు ఇప్పుడే పెళ్ళి వద్దు. పిరుచుకు పడలేదు; కారు తాళాలూ చెప్పులూ వెతుక్కున్నాడు. "ఆ లిస్టు యిక్క-సామానులు పట్టుకొస్తాను" అన్నాడు.

లిస్టు అందిస్తూ సాయంత్రం ఆరు లోపల ఆ గడ్డం అదీ తీయించేసి శుభ్రంగా స్నానం చేసి తయారవమని హెచ్చరించింది సత్య. సుందరం నోరు విప్పలేదు. సత్య అనుమానంగా చూసింది.

సుందరం, ప్రేమలో పడ్డావా?" సుందరం ఎర్రబడిపోయి "నీ మొహం" అని వినిపించీ వినిపించనట్లు సణిగాడు. సత్య పార్టీకి రాబోయే అమ్మాయిలలో సుందరానికి ఎవరు వచ్చుతారన్నది ఆలోచించసాగింది.

సూపర్ మార్కెట్ అంతా తిరిగి, క్యూలలో నించుని నించుని, జబ్బు అవతారంతో బాటు నిజంగానే జబ్బు చేసినట్టు ఫీలవసాగాడు సుందరం. సామానులు కార్లో పడేసి కారు స్టార్టు చెయ్యబోతూ తలెత్తాడు.

'లిఫ్టిస్తారా?' సంకోచిస్తూనే నవ్వింది నుపమ. సుందరం కళ్ళు నులుముకుని, అరచెయ్యి గిల్లి చూసుకుని నిజమే అని తేల్చుకున్నాడు

అతని జవాబు కోసం ఆగకుండా ఎక్కి సర్దుకుని కూర్చుంది అనుపమ. అతని చేతిమీద చెయ్యి వేసింది.

"ఏమిటిలా మారిపోయారు? ఆ గడ్డం ఆ గురూ షర్టు వెనక దాగు పట్టేసింది తెల్సా-ఆ గళ్ళ లుంగీ ఏమిటి? సినిమాల్లో గూండాలాగా? వొంట్లో బాగా లేకపోతే పడుకోరాదూ' చనువుగా, ప్రేమగా మందలిస్తున్న ఆ కంఠం తన కలలోదేనా, నిజమూ తెలియక సుందరం తికమక పడ్డాడు.

"మా అత్తలు ఉత్తరం రాసి గ్రీన్ సిగ్నలిచ్చేసారు ఆనంద్ మరునాడు వచ్చి సారీ చెప్పుకుందామని చూశాడు. నేను గుడ్‌బై చెప్పేశాను. మా అత్తకి అంతా వివరిస్తూ రాయాలి. మీపేరేమిటి?' అంది

సుందరం కేసి బ్రతిమాలుతున్నట్టు చూసింది. "ఏమైనా చెప్పండి టెంపరరీ పెళ్ళికొడుకుగారూ ... అలా చూడకండి," అంది.

సుందరం నోట మాట రాలేదు. అనుపమ వేతివేళ్ళు లెక్కపెడుతూ కూర్చున్నాడు

"ఏమండీ-నాకో హెల్ప్ చేస్తారా? ప్లీజ్ ...'. అనుపమ కళ్ళు కొంటెగా మెరిశాయి. ఏమిటన్నట్లు చూశాడు సుందరం,

'నన్ను పెళ్ళి చేసుకోండి' సుందరం నవ్వేశాడు, "అయితే ఆ రోజు రూడ్‌గా మాట్లాడినందుకు సారీ చెప్పు" అన్నాడు.

"సారీ, వెరీ సారీ, వెరి వెరీ సారీ వెరీ వెరీ వెరీ సారీ' అనుపమ నవ్వింది

"మీ కోసం ఆ రోజు తర్వాత ప్రతి మధ్యాహ్నం సూపర్ మార్కెటులో కాపు కాశాను. అక్కడి వాళ్లు నాకు పిచ్చని నిర్ణయించుకున్నారు. అన్నట్టు మీకో రహస్యం చెప్పాలి....'

"మై టెంపరరీ ఫియాన్సీ - ఐ లవ్ యూ...'

• • •

"అక్కా - నీ ఎలిజిబుల్స్ అక్కర్లేదు, వాళ్ళకి నా గురించి ఏమీ చెప్పకు" కార్లోంచి సుడిగాలిలా బాత్రూం కేసి పరిగెట్టాడు సుందరం,

'ఆ సామానులు తెచ్చావా? అసలే మయింది నీకు," సత్య ప్రశ్నకి జవాబు దొరకలేదు, వీడికి పెళ్ళి చెయ్యకపోతే లాభం లేదు అని యింకోసారి నిశ్చయించుకుంది.

పార్టీ సమయానికి ఎలిజిబుల్స్ నలుగురికీ మీకోసం పెళ్ళికొడుకుని చూపిస్తానని చేసిన ప్రామిస్ సత్య నిలబెట్టుకోలేక పోయింది. కానీ సంబరం బీచ్‌కి తీసికెళ్తానని తన టెంపరరీ పెళ్ళికూతురికి చేసిన ప్రామిస్ నిలుపుకున్నాడు వచ్చినది మధ్యాహ్నమే అయినా తన కలని నిజం చేసుకున్నాడు.

★

వస్తు గుణ విశేషములు

— సుగుణ —

ఉసిరి పండ్లకు ఆరు రుచులలోను ఉప్పు రుచి తప్ప మిగిలిన అయిదు రుచులు గలవు. త్రిఫలములలోను ఒకటైన ఉసిరి పండు త్రిదోషహరమైనది. చైత్ర మాసములో పండిన ఉసిరికపండ్లు చాల ప్రశస్తమైనవి.

తెలుగువారి ఇండ్లలో ఉసిరిక ఊరగాయ లేని ఇల్లు సాధారణము కానరాదు. పాతది మరియు పథ్యకరమైనది, మేహశాంతి, పైత్య శాంతి కలుగజేసి రుచిని పుట్టించును, భోజనము మొదట, మధ్యను, చివరను కూడా ఈ పండును వాడిన సర్వ దోషములు హరించునని పెద్దలు చెప్పుదురు.

ఆయుర్వేద వైద్యులు ఈ పండ్లతో "చ్యవనప్రాశ" యను లేహ్యమును తయారుచేయుదురు. క్షయరోగ పీడితుడైన చ్యవన మహర్షి దీనిని వాడి ఆరోగ్యవంతుడు నవయవ్వనుడు అయ్యెనట. అందువల్లనే ఆ పేరు సార్థకమైనది. ఉసిరిక పప్పునకు కూడా పండుకు గల గుణములన్నియు గలవు.

భృంగామలక తైలము ఉసిరిక పండ్లతోనే చేయుదురు. ఈ తైలము తలకు మర్దన చేసిన కండ్లకు, తలకు చాలా మంచిది. చలవచేయును.

ఉసిరికపండ్లు నేతితో దోరగా వేయించి మెత్తగా నూరి తలకు పట్టువేసిన ముక్కునుండి ప్రవాహమువలె స్రవించు రక్తము కూడ కట్టును.

ఉసిరిక పప్పు నీటితో గాని పన్నీటితో గాని మెత్తగా నూరి కణతలకు పట్టువేసిన తలనొప్పి తగ్గును

ఉసిరిక పండ్లు తేనెలో ఊరనిచ్చి పరగడుపున తినిన మేహశాంతి నిచ్చును.

ఉసిరికపండ్లు దంచి మినపపిండితో కలిపి పెట్టిన వడియాలు మేహశాంతి కలుగజేయును తాపమునణచును మూలవ్యాధిని పోగొట్టును పైత్యమును తగ్గించును.

పండ్ల రసముగాని, మానుచెక్క కషాయముగాని చిక్కగా కాచి పూసిన [illegible], పొక్కులు మొదలైన అన్ని రకముల చర్మవ్యాధులు తగ్గును

ఆవనూనెలో ఉసిరిపండ్లను కొన్ని దినములు ఊరనిచ్చి ఆ నూనె మాడకు రుద్దిన మెదడులోని రక్తము క్రమముగా పారకుండుటవలన కలిగిన తలమంట, బుద్ధి వికారమును పోగొట్టును

అమృతతుల్యమైన ఈ పండు ఆయుర్వృద్ధినిచ్చును. శ్రమను పోగొట్టును. అతివేడిని తగ్గించును. మన పెద్దలు ఈ పండుగాని, పచ్చడిగాని, రాత్రివేళలందును, ఆదివారము రోజున వాడకూడదని చెప్పెదరు.



కె. రమేష్ కుమార్

"అబ్బబ్బ! వెధవ గొడవ! వెధవ గొడవ! ప్రాణాలు పోతున్నాయి ఈ వెధవ గొడవతో!" ఈ మాటలు అన్న దెవరో కాదు!! నేనే! అన్నట్లు నా పేరేంటో తెలుసా? గోపాలంగారు.

(అంతా రమణారెడ్డంటూ ఏడిపిస్తార్లెండి)

ఇంతకీ అసలు సంగతేవిటంటే మా ఎదురింట్లో ఒక రేడియో, ప్రక్కింట్లో ఒక ట్రాన్సిస్టరు, వెనుక పోర్షన్లో ఓ ట్రాన్సుమెయిన్సు (దీన్ని 'రేడియోట్రాన్సిస్టర్' అనికూడా అంటారట!) కంసి ఫుల్ సౌండులో వివిధ రకాల సంగీత ధ్వనులు చేస్తున్నాయి. మరో ప్రక్క వెంకటేశ్వర స్వామి గుళ్ళో ఎమ్మెస్ సుబ్బలక్ష్మి లాంటావిడ "వెంకటరమణా, వెంకటరమణా!" అంటూ (దగ్గరు దమ్....) హరేకృష్ణా, హరేరామ్! స్టైల్లో భజన చేస్తోంది. ఈ రకరకాల సంగీత ధ్వనులన్నీ కలిసి ఓ సంకర జాతి రకం సంగీతం ఏర్పడింది. ఆ సంకర జాతి సంగీతంమన గార్దభేశ్వర్రావుగారి సంగీతాన్ని పోలి వుంది. ఏం చేస్తాం చచ్చినట్లు వినాల్సిందే! ఖర్మ!

ఏం చేయాలి? ఏం చేయాలిప్పుడు?

ఆ ఐడియా! వెంటనే లేచి వెనుక

పోర్షన్లో వాళ్ళని 'కాస్త రేడియో సౌండ్ తగ్గిస్తారా ' అని ఎంతో వినమ్రతతో అడిగాను. కాని ఏం లాభం? వారు గీర్వాణ వంశానికి చెందిన వాళ్లు నేను చెప్పేమాట పూర్తి కాకుండానే గుడ్లురిమి 'ఏం? సౌండ్ తగ్గించాలా? మేమూ అద్దె ఇస్తున్నాము! తెల్సిందా?'' అన్నది రెండు పిప్పళ్ళ బస్తాల పరిమాణంలో వున్న పిన్నిగారు' రోడ్ రోలర్లా దొర్లుకుపోతూ,

నా ఐడియా ఫెయిలవడంతో నాకు వళ్లు మండిపోయింది, కాని ఏం చేస్తాను? ప్రక్కనే కిర్రు కిర్రుమంటూ మరో క్రొత్త రకం సంగీతాన్ని సృష్టిస్తున్న తలుపులపై నా ప్రతాపాన్ని కాల్తో చూపించాను

అంతే! అవి క్రీస్తు పూర్వం నాటి తలుపులేమో! ఒక్కసారిగా ఊడిపడ్డాయి కాళికావతారం దాలుస్తూ యిల్లుగల ఆడ ఉరుములా మెరుపుల్తో వచ్చింది. ఇళ్ళ గోడలూ, తలుపులూ యిల్లుగలావిడకి అవయవాల్లాంటివి. ఒక అవయవానికి దెబ్బ తగిలితే వెంటనే బాధనిపించదూ? అదే యిప్పుడు జరిగింది

"ఏమోయ్ గోపాలం! నా తలుపులన్నీ ఎలాగున్నాయో అలాగే బిగించు, లేకపోతే... ఊం ...కాపీ' అన్నది యిల్లుగలావిడ కళ్ళనుండి నిప్పులు కురిపిస్తూ, షర్జిస్తూ.

గోపాళం ఏంటి తెపాళంలా?' ' క కన్నీర్లో నాగభూషణం పక్కీలో అందామనుకున్నాను కాని అంటే ఎక్కడ కరుస్తుందో అన్న భయంతో యింట్లోకి వెళ్ళి స్క్రూడ్రైవరు తెచ్చి ఎవరు చేసినకర్మ వారనుభవించకా తప్పదన్నా' అని పాడుకుంటూ తలుపుల మరలు బిగించసాగాను బిగిస్తుంటే మర మేకులు పుటుక్కున విరిగిపోసాగాయి, బి, సి కాలం నాటివి కదా మరి!

ఇల్లు గలావిడవైపు చూశాను "క్రొత్త మేకులు తెచ్చి బిగించుకో!'' అన్నట్లు వురుముతూ చూసింది

"వెధవగోల! వెధవ అద్దెకొంప!" అని తిట్టుకుంటూ, ఏడ్చుకుంటూ సైకిలు తీసుకొని మరమేకులకొరకు బయల్దేరాను.

తీరా బజార్లోకొచ్చేసరికి తెలిసింది ఈరోజు ఆదివారమని! ఏం చేయాలి? మేకులు తీసుకెళ్ళకపోతే ఇల్లుగలావిడ చంపెయ్యదూ? పోనీ ఈ రాత్రి ఏ ఫ్రెండు కొంపలోనన్నా గడుపుదామంటే ఈవెధవ ఊళ్ళో నాకెవరూ ఫ్రెండ్సులేరే! మేకులు కొనాల్సిందే!

సైకిలు తొక్కుతూ ఊరంతా గాలించడం మొదలుపెట్టాను తొక్కుతుంటే 'క్రీక్ ..చుక్ క్రీక్ చుక్'' అంటూ సంగీతం ఆలాపించసాగింది, మా నాన్న చిన్నప్పటి సైకిలు ఇప్పటి ప్రస్తుతం నా సైకిలు!

"క్రొత్తసైకిలు కొనునాన్నా ' అంటే, "నీకొచ్చే మామగారే కొనిస్తార్రా!'' అంటాడు మా నాన్న రైలింజన్లా మట్టపొగొదుల్తూ. వెధవ సైకిలులాంటి చిన్న చిన్న వస్తువుల్ని మామగార్ని అడిగితే ఏం బావుంటుంది మీరైనా చెప్పండి?

హమ్మయ్య! కష్టాలు గట్టెక్కాయి. ఇక్కడ ఓ ఇనపకొట్టు తెరిచుంది గదా! తీరా మేకులు చూస్తే పాలిష్ అంతా కొట్టుకుపోయున్నాయి ఏంచేస్తాను? అవే కొన్నాను అవసరం అలాంటిది మరి

గాలితో పందెంవేసి ఆఘమేఘా మీద ఇంటికొచ్చిపడ్డాను. వెంటనే గబ గబా తలుపులు బిగించేశాను కాని, ఇల్లుగలావిడ ముఖంలో సంతృప్తి కనిపించలేదు. కొత్త తలుపులేయిస్తే సంతృప్తి చెందునేమో రాక్షసిముండ! అనుకుంటూ కోపంతో చేతిలోని స్క్రూడ్రైవర్ని నేలకేసి కొట్టాను బలమంతా ఉపయోగించి.

అంతే! తరువాత ఏం జరిగిందో తెలిసేసరికి గజగజా వణికిపోతూ ఇల్లుగలావిడ కాళ్ళమీదపడ్డాను ఒక్క తాపు తన్ని శాపనార్థాలు లంకించుకుంటూ, పెద్ద పెద్ద అంగలేస్తూ వెళ్ళిపోయింది ఇల్లుగలావిడ. (రక్షించింది! ఇంకానయం చంపేస్తుందేమోననుకున్నాను)

ఇంతకీ ఏం జరిగిందంటే నేను విసిరిన స్క్రూడ్రైవరు నేలని తాకి దాని పిడి పగిలి (ప్లాస్టిక్ది కదా!) ఒక ముక్క మా ఇల్లు గలావిడ మొహంపైపు అమెరికా వాళ్ళుపయోగించిన రాకెట్లా దూసుకుపోయింది అదండీ జరిగిన సంగతి! దీన్లోకూడా నా తప్పుందంటారా?

నా నెత్తిమీద శని కూచుందిగాబోలు. అసలు ఈ కొంపే శని!, వెంటనే గబ గబ సామానంతా పెట్టెల్లో సర్దేశాను, ఇల్లు ఖాళీ చేద్దామని. తీరా పెట్టెలెత్తుకుని ఇంట్లోంచి పోదామని బయల్దేరే సరికి అప్పుడు గుర్తుకొచ్చింది ఈ మహా పట్టణంలో కొంపల్దొరకవని, అక్కా!

పెట్టెలన్నీ ఓ మూల పారేసి మంచం పై పడి బావురుమని ఏడ్చాను ఈ అద్దె కొంప నా కాబోయే అత్తగార్లాంటిదను కుంటూ! నా ఏడుపుకి తగ్గట్టు ముందు, పక్క, వెనుక నున్న రేడియో, ట్రాన్సిస్టర్, ట్రాన్సుమెయినులు విషాద గీతం ఆలాపించసాగాయి నా ఏడుపు ఇంకా ఎక్కువయింది.

అర్ధరాత్రి సరిగా పదకొండుగంటల యాభై తొమ్మిది నిముషాల యాభై తొమ్మిది సెకన్లకి రేడియో, ట్రాన్సిస్టర్ ట్రాన్సుమెయినులు తమ సంగీతాన్ని ఆపాయి. నా దుఃఖం, ఏడుపు కూడా ఆగాయి, తలుపులన్నిటి గడలు వేసి (వేసినా వెయ్యకపోయినా ఒకటేలెండి!) హాయిగా నిద్రపోదామని పడకపై వాలాను.

ఇంతలో కుంభకర్ణుడిలా లేక పోరాటానికి తయారయిన వరాహంలా ఘుర్జిస్తూ మా పక్కింటాయన గురక మొదలయింది, తగ్గిపోయిన నా దుఃఖం తిరిగి మొదలయింది ఒంటి గంట .... రెండు గంటలగ్గాబోలు కలత నిద్రంటూరే లాంటిదేదో పట్టింది నాకు.

తాణాలో నాలుగ్గంటలు కొట్టారు (ఈ కాలంలో తాణాలేంటి! ఇదేదో కలలోగాబోలు)

అంతే! తిరిగి మా ముందు, పక్క వెనకింట్లోంచి రేడియో, ట్రాన్సిస్టర్, ట్రాన్సుమెయిన్ల సంగీత సుప్రభాతంలా మొదలయింది

వెంకటేశ్వర స్వామి గుళ్ళోకూడా అరిగిపోయిన రికార్డు ఇలా మొదలెట్టింది 'కౌసల్యా సుప్ర సు... సుప్ర.... సుప్ర(టుర్) జా రామా పూ.... మాపూ ....మాపూ ....''

పాప్యులర్ పాప్యులారిటీ పోటీ

ప్రవేశ రుసుములేదు   మీరు తప్పక బహుమతిని పొందగలరు

మొదటి బహుమతి ఒక స్కూటర్ వెస్పా లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్ లేక టెలివిజన్ సెట్ 2 వ బహుమతి ఒక టేప్ రికార్డరు లేక ఆటోమేటిక్ కెమేరా. 3 వ బహుమతి : (100) రూ.275/ ధరగల తోషిబా జపాన్ మోడల్ 3 బాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్స్ సగం ధరకే. ప్రతి కుటుంబానికి జీవితకాలపు బహుమతి.

మీరు చేయవలసినది. 4 (నాలుగు) నుంచి 19 (పందొమ్మిది) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డముగా అయిమూలగా ఎటుకూడినా 46 (నలభైఆరు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై గడులను పూరించవలెను. ఎంట్రీలు పంపుటకు సాదా తెల్లకాగితమును ఉపయోగించవలెను.

ఎంట్రీలు పంపు ఆఖరి తేది : 25-11-73   ఫలితముల తేది 27-11-78

సహాయము కొరకు ఉదాహరణ, మొత్తము 42.

7	10	13	12
14	11	8	9
16	17	6	3
5	4	15	18

పోటీ నిబంధనలు : (1) ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీలో ఇది ఒక ముఖ్యమైన షరతు (2) ఎంట్రీ యొక్క సక్రమమును మా అఫిషియల్ సీల్డు సొల్యూషన్ తో సరిపోల్చ బడును. (3) నగదు బహుమతి ఇవ్వబడదు. (4) మొదటి బహుమతి (1) అఫిషియల్ సీల్డు సొల్యూషన్ తో సక్రమముగా ఉన్నట్టు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. (5) రెండవ బహుమతి (1) పై అడ్డముగావున్న మూడువరుసలతో సమానముగావున్న దానికి ఇవ్వబడును 6) మూడవ బహుమతులు(100) మా అఫిషియల్ సొల్యూషన్ తో ఏ వరుసలోనైనా, సంఖ్యతోనైనా సమానముగా ఉన్నదానికి ఇవ్వబడును. (7) గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించవలెను. (8) ఫలితముల కొరకు 40 పైసల స్టాంపులు పంపాలి. (9) కటింగ్ లేక నిబంధనల కాపీ ఉపయోగార్థం మీవద్ద వుంచుకోండి.

MUSIC & SOUND (M J M—46)

POST BOX NO. 1576, DELHI-6

కబుర్లు

బాలసాని ప్రసాదరావు

వ[illegible]నాడి క్లాసు పుస్తకంలో బౌద్ధ మతాన్ని గురించిన పాఠం ఒకటుంది. అది రాసినాయన ఏ రెండు మూడు సాహిత్య అకాడమి అవార్డులు కొట్టేసిన బాపతో అయి ఉండాలి. బౌద్ధులు జీవకారుణ్యాన్ని బుడ్డోళ్ళ బుర్రల్లోకి సులువుగా ఎక్కించేందుకాయనగారు ఉదాహరణ పూర్వకంగా కథా కథనం చేశారు

బాలకులారా, చూడుడు అల్లదిగో ఆ జపానీయబాలుడు, వంగి నేలనొక రాయి తీయుచున్నాడు అయిననూ అతనికి అల్లంతదూరములోనే గల గజ్జికుక్క పారిపోవుటలేదేమి? ఏలననగా ఆ బాలుడు ఉగుపాలతోనే బౌద్ధమునూరి పోయబడినవాడు, అతడు అహింసావాది. జీవహింస చేయడు: కనుక, తనపై రాయి విసరడని ఆ కుక్కకు తెలియును."

సదరు పండితు వారి వివరణాత్మక కథకు ఆనందించగలిగినా, ఓ అనుమానం రాకపోలేదు. ఆ బౌద్ధ బుడ్డడు కుక్క తన మీదికి వచ్చినా సరే రాయి విసరడు గాక విసరడు. మరయితే శ్రమపడి ఓ రాయిని ఏరితీసి ఎందుకు హస్తభూషణుడై నాడూ? ఎవరూగానీ తమ బుర్రే బద్దలు గొట్టుకునేందుకుగాను రాళ్లు ఏరరు గదా! అదలా ఉండగా భూతదయకు సుప్రసిద్ధమైనదని మనపండితులవారు తెలవిస్తున్న జపానీయుల దేశంలో అసలు గజ్జికుక్కలు ఎలా ఉండగలిగాయి?" అని,

సదరు పండితులవారికి తోచలేదేమో గానీ మనల్ని మించిన అహింసావాదులూ, సహనశీలురూ మరెవరూ లేరు మన కుర్రాళ్ళు అడపాదడపా రాళ్ళేగాకుండా నాటు బాంబుల్ని కూడా ఏరికోరి హస్తభూషణులవుతూనే ఉంటారు. అయినా జీవకారుణ్యం వంటబట్టిన వారు. కనుక వాటిని తమను పీక్కుతినే తోడేళ్ళమీద గాకుండా బస్సులమీదా, రైళ్ళమీదా విసరేస్తుంటారు అహింసాత్మకంగా. మరి మన విద్యార్థి, యువజనుల్ని మించిన బౌద్ధులూ, బుద్ధిమంతులూ ఇంకెవరున్నారు!

నా మట్టుకు నేను బియ్యే పరీక్షకు

చదివేరోజుల్లో ఆ పుస్తకాల్ని బాయిలర్లో పడేసి వేణ్ణీళ్ళు కాచుకుని శుభ్రంగా స్నానం చేసి హాయిగా నిద్రపోవాలనిపించేది. ఛాన్సు దొరకాలేగానీ ఆ పుస్తకాలు తయారుచేసిన పండిత పీనుగుల బుర్రలు బ్రద్దలు కొట్టాలనిపించేది. సదరు పనికి మాలిన చెత్తంతా చదివి చావమనే యూనివర్శిటీని భూస్టాపితం చేయాలనిపించేది. అయినా నేను గానీ నాతోటి వాళ్ళంగానీ ఈ ఘనకార్యాలేవీ చేయకుండానే బుద్ధిగా బియ్యే పాసయ్యాము. మా సహనం ముందు జపాన్ బుద్ధుడి జీవ కారుణ్యం ఓ లెక్కలోది!

ఆమధ్య మావాడొకడు జాబు రాశాడు 'మావయ్యా మెడికల్ కాలేజీ వాళ్ళ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ అప్లికేషన్ ఫారం ఒకటి పంపాయిల వంపు. నీ ఋణం ఉంచుకోనులే. నేను డాక్టర్నవగానే ముందు నీకే ఏ రోగం లేకున్నా సరే ఆపరేషన్ చేస్తాను సరా!'' అని.

ఎందుకేనా మంచిదని ఆ మర్నాడు ఉదయమే కాలేజీ తెరిచే టైంకింకా రెండు గంటల టైముండగానే అక్కడ హాజరయ్యాను. కానీ, అప్పటికే దొమ్మీలాంటి దేదో జరుగుతున్నట్లున్నది. కొన్ని వందల మంది విద్యార్థులు మందలు మందలుగా ఉన్నారక్కడ. 'ఏంది సార్! నక్సలైట్లు అటకం చేసిన బాపతు శవం ఏదేనా పోస్టుమార్టంకోసం తెచ్చారాఏమిటి?''అనడిగాను అక్కడే టిక్కమొహంతో ఉన్న ఓ ఒంటరి పోలీసును. ఇంతలో ఓ రెండు లారీల్నిండా పోలీసులు దిగారు. అరగంటలో ఆ మందలన్నీ కలసి ఓ కిటికీముందు క్యూగా మారాయి. అక్కడ అప్లికేషన్ ఫారాలిస్తారట

మన భావిపౌరుల, రేపటి డాక్టర్ల క్రమశిక్షణ సంతోషిస్తూ క్యూలో ఏదొందల ఎనభై ఒకటోవాడినిగా హాజరు వేయించుకున్నాను. ఇంతలో ఆ క్యూ కాస్తా చెల్లాచెదరయింది మరో మూలనున్న బిల్డింగ్ వేపుగా కుర్రాళ్ళు పరుగులు తీయసాగారు. నా ముందున్న స్టూడెంటు నన్నడిగాడు ''ఏమిటి కామ్రేడ్! ఎవరేనా సినిమాతార గానీ అప్లికేషన్ఫారం కోసం రాలేదుగదా! వీళ్ళంతా అటు పరుగెడుతున్నారే..?' ని

ఆ కామ్రేడుకూ సంగతి తెలియదులా ఉంది. అతను మరో క్యూ కామ్రేడు నడిగేడు వాడు ఇంకో కామ్రేడు నడిగేడు వాడింకొకణ్ణి! మొత్తంమీద అందరూ కలసి అటే పరుగెత్తేరు. అప్లికేషన్ఫారాలమ్మేది ఇక్కడ కాదట అక్కడట కాళ్ళీడ్చుకుంటూ నేనూ సదరు క్యూలో చేరేసరికి తొమ్మిదొందల తొంభై రెండో వాడినయ్యేను

ఆఫీసులు తెరిచే టైముదాటి అరగంటయింది అయినా క్యూ కదలడంలేదు. ఫారాలమ్మే క్లర్కు ఇంకా దయచెయ్యలేదట. క్యూలో నా వెనకాల మరో

రెం రొండలమంది చేరేరు. పళ్లీలు అమ్మే వాళ్ళూ, సిగరెట్లమ్మేవాళ్ళేగాక ఓ మినీ మొబైల్ టీ దుకాణంవాడు కూడా తయారయ్యేడు. క్యూ కదలడంలేదుగాని బిజినెస్‌మాత్రం జోరుగా సాగుతోంది. "అలాపోయి కాస్సేపు నంచి కాఫీ సేవించి వద్దామా?" అనడిగేను నా ముందున్న విద్యార్థి కామ్రేడు తన ముందున్నవాడిని. "నేనింకా మొహం కడుక్కోలేదురా బాయీ! పెందరాళేవస్తే క్యూలో మొదటి వాణ్ణికావచ్చుని పళ్ళుదోముకోకుండానేవచ్చే శాను!" అన్నాడా రెండో కామ్రేడ్.

"అరే! నువ్వింకా కాఫీకూడా త్రాగ లేదా!"

"లేదురా నాయనా! ఇవ్వాళేగాదు. గత నాలుగయిదురోజుల్నించీ ఇంతే! పెందరాళే తగలడి క్యూలో నిలబడ్డా నా కింకా ఫారం దొరకనేలేదు!" అన్నాడా మొదటి కామ్రేడు. చివరకి వాళ్లిద్దరూ కలసి లేచి బాగాకు నన్ను కాపలాదారుగా నియమించి కాఫీ కార్యార్థులై వెళ్లేరు.

కార్లొస్తున్నాయ్! జీపులొస్తున్నాయ్! రిక్షాలొస్తున్నాయ్! తిరణాలకన్నా అవాడిగా, సంతకన్నా కోలాహలంగా వుంది కాలేజీ ఆవరణం. అనేక రకాల విద్యార్థులు అదాపదీగా తిరుగుతున్నారు. కౌబాయ్‌గాళ్లు, బెల్‌బాటంగాళ్ళు, హిప్పీ క్రాఫుగాళ్ళు, రెండుజడలవాళ్ళు మూరెడు చీరలవాళ్ళు, జానెడు జాకెట్లవాళ్ళు.... ఓహ్!



తండ్రి :- మూడో ఎక్కం చెప్పరా!
కొడుకు :- నేనింకా మూడో క్లాసుకు రాందే ఎలా చెప్తాను?

వెనకపడి. ఓరోజు ఆఫీసు పోతే పోయింది ఇంతమంది, ఇన్ని రకాలవాళ్ళతో కలిసిమెలిసి క్యూలో కాలక్షేపంచేసే అవకాశం కలిగిందిగదా అని నేను సంతోషించేను. అంతవరకూ ఏడిగాపులు పడి పట్టి ముకన్న నీ కసాన్ని నెట్టివేయ జూసెను.

నా ముందు కామ్రేడొకడు మూలిగాడు. "ఇప్పటికే గంటాలవ్వయింది ఇంకా బుకింగ్ తెరవరేమిట్రా! దొంగ రాస్కెల్స్!" అని. అతని పైదొకడు పెద్ద నల్లద్దాలు ధరించినవాడు చెంపలు దిట్టంగా పెంచినవాడు, తిరుపతి మొక్కు క్రాండు క్రాపు గలవాడు, వస్త్రాణంలాంటి పెడల్పాటి బెల్టొకటి ధరించి వాడు ఓరదరహాసంతో శకునం పలికాడు.

"ప్రొద్దున్న రేడియోలో విన్నాను దండకారణ్యం గవర్నరుగారి కారుకు యాక్సిడెంటయిందిట. కొంపదీసి ఈ వేళ ఆఫీసుకుగానీ సెలవు కాదు గదా!" అని.

"వాడులే కాళ్ళు విరిగితే సెలవిస్తారు! కార్లో వాళ్ళు విరిగితే శలవిస్తారు. అదీగాక సెలవయితే, జాతీయపతాకం తీసి మళ్ళీ ముడిచి ఎగరేసి మళ్ళీ సగం క్రిందికి దింపుతారు గదా!' అన్నాడా రెండో క్లాస్మేట్ ఆఫీసు బిల్డింగ్ మీది జండా కొయ్యకేసి చూస్తూ.

నాకో అనుమానం వచ్చింది. 'ఉన్న డాక్టర్లకే ఉద్యోగాలు లేవని గోలపెడుతున్నారే! చదివే వాళ్ళు కాలేజీ ఫీజులు భరించలేకున్నామని వాపోతున్నారే! హౌస్ సర్జన్లు తమకిచ్చే ఎలవెన్సు చాలకున్నా అన్యాయంగా ఉందని సమ్మెలు చేస్తున్నారే మరి ఈ మాత్రపు కోర్సుకోసం ఇన్ని వేలమంది ఇలా ఎగబడుతున్నారేమిటి!' అని.

ఆ మాట ఎవర్నైనా అడిగితే నన్ను పిచ్చాస్పత్రికి పంపినా పంపవచ్చు! బహుశా ఇది కలవారి బిడ్డల జాతర అనుకొని సరిపెట్టుకోబోయాను. కానీ, ఆ గుంపుల్లో మాసిన గుడ్డలవాళ్ళూ ఉన్నారు. తెగిన చెప్పులవాళ్ళూ ఉన్నారు. చేతి సంచులతో రైలు దిగి సరాసరి అక్కడికే వచ్చిన వారుగూడ రైతుబిడ్డలున్నారు. భవిష్యత్తుకు గాస్తో నాస్తో భద్రతను చూపే చదువు వస్తుందని కాబోలు! ఆ సమయంలో మోజు అందరి మొహాల్లోనూ ...తో

కొంత కనపడుతూనే ఉంది. అందువల్ల అంతమాట అనుకోలేకపోయాను.

ఇంతలో అంత పొడవు క్యూ కాస్తా చెల్లా చెదరై పోయింది. ఓ ఇన్స్పెక్టర్ వాలా మేడమీదనుండి అరుస్తున్నాడు. "క్రామెడ్స్! ఫారాలన్నీ అయిపోయాయి. మళ్ళీ అచ్చుకిచ్చాం! ఈ రాత్రికొస్తాయి. మీరంతా రేపు టైముకు ఇక్కడే క్యూలో తగలడండి. ఫారాలిస్తాం!" అని.

నన్ను జైల్లో పెట్టేవాడెవడూ లేకుంటే వాణ్ణి పట్టుకు తన్నాలనిపించిన మాట నిజమే కానీ, కొందరు ఏదో శాపనార్థాలు పెట్టుకునీ మరి కొందరు బూతులు తిట్టుకుంటూనూ బయటపడ్డారుగానీ నా క్యూ కామ్రేడ్సుల్లో ఎవరూకూడా అలాంటి దారుణప్పని చేయలేదు.

చెప్పాను కదండీ! మనల్ని మించిన సహనశీలురూ, జీవకారుణ్య వాదులూ మరెవరూ లేరని!

ఇలాగ్గడిచి అవుతున్నాడు మా ప్యూనుని బతిమాలి వాడికో రూపాయి కాఫీ ఖర్చుకిచ్చి ఫారం తెమ్మని పంపేను. వాడో అరగంటలో ఫారంతో తిరిగొచ్చాడు. వాడు అసాధ్యుడని నాకు తెలుసు. అయినా ఉండబట్టలేక అడిగాను. "ఇంత తేలిగ్గా ఫారం ఎలా దొరికిందిరా!" అని.

వాడు మందహాసం చేశాడు. "మీరిచ్చిన రూపాయిగాక మరో రెండు ఖర్చయ్యాయి. ముందలా ... మరిలా ఎదురుచూడకండి సార్!' అన్నాడు వాడు.

★

జ్యోతి

దీపావళికి ప్రత్యేకం

రూ 1260-00 ల బహుమతులు

అతి సులభమైన కొత్త నిబంధనలు

సరాగమాల పోటీ 13

దేవిశంకర్ పిక్చర్స్ — **విశాలి**

సమత చిత్ర — **ఇదా లోకం**

ఒకో చిత్రానికి రూ 150-00 ల నగదు, రూ 480-00 ల విలువ చేయు పడి తదుపరి బహుమతులు. అందరూ అతిస్వల్ప వ్యయప్రయాసలతో పాల్గొన దగిన అతి సులభమైన నిబంధనలు.

1 పోస్టు కార్డుపై మీకు ఆ సినిమాలో నచ్చిన పాట ఒకటి, నచ్చని పాట ఒకటి పల్లవి మాత్రం-వ్రాసి వాటి ప్రక్కనే దానికి కారణం (రచన, వరస, వాద్య గోష్ఠి, పాడటం, సన్నివేశం, చిత్రీకరణ, నృత్య దర్శకత్వం, సెట్ లేక ఔట్‌డోర్ ఋవే, యిందులో ఒకటే) వ్రాయాలి.

2 దాని క్రిందుగా ఆ సినిమా గురించి ఒకే ఒక వాక్యం-స్లోగన్ లాంటిది-వ్రాయాలి

3 అడ్రసు వ్రాసే చోట దిగువ అడ్రసు ఇంగ్లీషులో వ్రాసి ఆ పైన ఫలానా సినిమా పోటీ అని వ్రాయాలి. దీనికి ఎడమప్రక్క ఖాళీ జాగాలో పిన్‌కోడ్ నంబరుతో సహా మీ పూర్తి అడ్రసు యింతకుముందు గెలుపొందిన పోటీ వివరాలు వ్రాయాలి.

4 ఒక కార్డులో ఒక సినిమా గురించే వ్రాయాలి

ముగింపు తేదీ నవంబరు పదిహేను ఆ నెల 25 వ తేదీకి రూ నగదు, బహుమతులు రూ. 48-00 విలువచేయు పుస్తకాలు, రికార్డులు-విజేతల కందు గలవు. డిసెంబరు సంచికలో విజేతల జాబితా చూడవచ్చు.

V. A. K. RANGA RAO
2, SIXTH MAIN ROAD,
BHAKTAVATSALU NAGAR
MADRAS-600020.

ఈ నెల విడుదలలు

పాలిడార్ రికార్డులపై శాస్త్రీయ సంగీతం కూడా వుండాలని కొందరు శ్రోత-పరిశీలు వ్రాశారు, అం. వున్నది చక్క-పిది కుదరదు. కర్ణాటక సంగీతం రెండే రికార్డులు వున్నవి. తిరుచ్చి ఎస్. బాలచంద్రన్ వాయించిన వేణువు రికార్డులలో (2592 020) త్యాగరాజ కీర్తనలు 'నగుమోము' (అభేరి), 'దుర్మార్గచరాధముల' (రంజని) స్వాతి తిరునాళ్ రచించిన 'రామచంద్రప్రభో' (సింధుభైరవి) వినవచ్చు. బాలచంద్రన్ వాదనలో స్నిగ్ధమైన వాదనపద్ధతిలో నవ్య నైపుణ్యం ఒక గుణం.

రెండవది వి. సి. పద్మ, విజయా విశ్వనాథ్ వాయించిన వీణ ఇందులో (2450 006 స్టీరియో) ఒక వర్ణం (రంజని) రెండు త్యాగరాజ కీర్తనలు (జగన్మోహిని, దేవామృతవర్షిణి) ఒక వాసుదేవాచార్య కృతి (దేవాదిదేవ - సునాదవినోదిని) వున్నవి, దీనిలో ప్రత్యేకత వికారాలు చూపని కమ్మని విన్నాణం.

ఇక హిందుస్థానీ పద్ధతిలో చాలా వున్నవి. రవిశంకర్ శిష్యుడైన షమీమ్ అహమద్ సితార్ రికార్డు (2450 009) నాకు బాగా నచ్చిన వాటిలో ఒకటి. ఇంకా యెన్నో వాద్యాలు గాత్రంకూడా వున్నవి. పియానోపై కాంతిలాల్ సోనచ్ఛత్ర వినిపించిన హిందుస్థానీ సంగీతా విధి ఒక విలక్షణమైన ఆకర్షణ.

పాలిడార్‌లో కొత్తగా వచ్చిన సినిమా ఇపిలు "నఫ్రత్", "వనవా షికారి" చిత్రాలలోవి. "నఫ్రత్'లో ఆర్. డి. బర్మన్ సంగీతం అపూర్వం. అతి మధురం 'ఇస్ లా అంచల్ (ఆశా) చక్కని శృంగార రసంతోనూ 'మేరేయార్ (ఆశా కిషోర్) చక్కిలిగింతలు పెట్టే వరసతోనూ అలరిస్తాయి. తక్కిన రెండుపాటలు కూడా బాగా వున్నాయి (6284 00)

"వనవా షికారి" సంగీత దర్శకుడు కొత్తవాడు బప్పిలాహిరి. ఇతని తండ్రులైన అపరేష్ లాహిరి, బన్సురి లాహిరి సంగీత కారులు. ఇందులో 'తుహిమేరా చందా' (ముకేష్, సుషమా బృందం) 'ఆజావేరే' (ఆశా) బాగా వున్నాయి. టైటిల్ బృందగీతం (కిషోర్) భయంకరంగా వుంది. సినిమాలో అటువంటి సన్నివేశం కాబోలు.

ఓడియన్ విడుదలలు

పుహళేంది మహదేవన్ సహాయకుడని అందరికీ తెలిసిన విషయమే. ఈ మధ్య ఒక మలయాళ చిత్రంలోనూ, ఒక తెలుగు చిత్రంలోను కొన్నియాడి వగిన

సంగీతం వినిపించాడు. 'స్నేహదీపమే మిణి తురక్కు' చిత్రంలో పి భాస్కరన్ వ్రాసిన పాటలు కూడా సాహిత్యంలో సజీవాలు EP-EMOEC 6255 SP-BOE 5 72 BOEC 7.18- 9'9లో ఉన్న ఆరు పాటలు (జానకి, జేసుదాస్ తదితరులు) భాష తెలియని వారినీ మెప్పించగలవని నా నమ్మకం. ఆంధ్రదేశంలో అర్డరిచ్చి తెప్పించుకోవాలి

ఇక 'విశలి' చిత్రానికై షహాశేంది చేసిన ఆరు పాటల్లో రెండు పాటలు నాకు చెప్పరానంత నచ్చినవి ఇవి ఏవో ఊహించి నాకు వ్రాయండి. సరియైన సమాధానముతో మొదట అందిన కార్డుకి వెంటనే 50 00లు బహుమానం! ఒక్కరికి మాత్రమే

'మణిక్కొర'' అన్న మలయాళ చిత్రంలో దేవరాజన్ చేసిన నాలుగు పాటలు చాలా బాగున్నాయి, ముఖ్యంగా 'ప్రళయ జలధిలో సౌందర్య రూపించిన కాంతి కిరణమా, కాలమా' అన్నది ఈ పాటలు పాడిన వారు జేసుదాస్ మాధురి, జయచంద్రన్ రాధాకృష్ణన్ మొదలగు వారు, (BOEC)

ఇద్దరు శ్రోతలు ''అందాల రాముడు' ఎల్. పి. దసరాకు వస్తుందా అని వ్రాశారు. వేస్తే, రాదు. వేయకపోతే వస్తుంది దీని భావమేమి పెద్ద పిల్లిశ!

ఇప్పటికి చాలిద్దామా!

—రికార్డు బంధు

జ్యోతి - సరాగమాల పోటీ 10 విజేతలు

భక్తతుకారాం: నగదు రూ. 100-00లు ఎస్. కైలాసయ్య, అలమేలు మంగాపురం. రూ. 50-00లు అశహరి సత్యవతి, కావలి. 1. కె ఆర్. చారి, హైదరాబాదు 2. జి. పూర్ణచంద్రప్రసాద్, తెనాలి. 3. ఎమ్. విజయలక్ష్మి, సామర్లకోట. 4. కె. సుందరవల్లి, హైదరాబాదు. 5. కె. నారాయణమూర్తి, హైదరాబాదు. 6. ఆర్. సుందరవల్లి, కాకినాడ. 7. కె. సతీష్‌బాబు, ఖమ్మం. 8. డి వెంకటేశ్వర్లు విజయవాడ. 9. కె. రాయప్ప రెడ్డి, ఫిరంగిపురం. 10. సి ఎమ్. పి. నారాయణరావు, నెల్లూరు,

శ్రీవారు మావారు: నగదు రూ. 100-00లు వి సుబ్బారావు, గుంటూరు రూ. 100-00లు జి. రాధాకృష్ణమూర్తి, గుంటూరు. (ఇరువురి పత్రాలు మొదటి నగదు బహుమతికే అర్హమైనవిగా నిర్ణయించుటవలన తక్కిన బహుమతులలో ఒకటి తగ్గించటమైనది) 1. ఎస్. సుధాకర్, విశాఖపట్టణం. 2. వి. వేణుగోపాలరావు, బాపట్ల. 3. పి. రామశాస్త్రి, కాకినాడ. 4 ఎల్ వెంకటప్రసాద్, కాకినాడ 5. ఎమ్. సత్యనారాయణమూర్తి, కాకినాడ. 6. కె. పార్వతి, ఏలూరు. 7. బి. శేషకుమార్, కాకినాడ. 8. పి. హరిగోపాలకృష్ణరావు, రాజమండ్రి. 9. పి. వి. వి. సత్యనారాయణమూర్తి, రాజమండ్రి.

సినిమా



'అందాల రాముడు'లో లత

అందాల రాముడు

బాపు రమణల జంట తెలుగు సాహిత్య భూమిలో పండిన మంచి పంట, అంతే కాదు జత కలిసిన యీ ఇద్దరూ తెలుగు చలన చిత్ర సీమలో తమ ప్రభావాన్ని చూపించారు. నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావుని బుద్ధిమంతుడిగా తెలుగు ప్రేక్షకులకు చూపించిన వీరు ప్రస్తుతం అక్కినేనిని 'అందాల రాముడి'గా ప్రేక్షకులకు బహూకరించారు. చిత్రకల్పన పతాకం క్రింద మూడు గంటలసేపు మానసోల్లాసాన్ని కలిగించి, చిత్రం పొడుగునా నవ్వుల పంట పండించే యీ చిత్రంలో కథ అంతా గోదావరిలో భద్రాచలం వైపు ప్రయాణం చేసే రెండు బోట్లలో జరగడం విశేషం. చిత్ర విచిత్రమైన మానవ మనస్తత్వాలను పాత్రల రూపంలో జీవం పోసి మనకు కళ్ళకు కట్టినట్లు చూపించే ఈ చిత్రంలో నూతన తార లత అందాలు, నిత్యనూతన నటుడు అక్కినేని అందాల రాముడిగా, అతని జోడీగా చాలా "యాడీ"గా నటించిన [illegible] సాక్షాత్కరణలు. రంగుల్లో చిత్రించబడ్డ ఈ చిత్రాన్ని రంగుల హంగుల్లో చిత్రీకరించింది వి. యస్. ఆర్. స్వామి కెమెరా పనితనం. కె. వి. మహాదేవన్ సంగీతములో మంచిపాటలెన్నో గల యీ చిత్రనిర్మాత ఎస్. ఎస్. మూర్తి, లక్ష్మీ ఫిలింస్ ద్వారా యీ చిత్రాన్ని ప్రేక్షకులకందించారు. రచన: ముళ్ళపూడి వెంకటరమణ; దర్శకుడు బాపు.



'మా యదారి మల్లిగాడు'లో రాజ్‌బాబు, కృష్ణ



'మరపురాని మనిషి'లో నాగేశ్వరరావు, మంజుల



'జీవిత కథ'లో కృష్ణ, వాణిశ్రీ.



'ఉత్తమ ఇల్లాలు'లో చంద్రకళ

తనానికి తార్కాణం. ప్రస్తుతం డి.యల్. శుభలక్ష్మి బ్యానర్‌లో, సగంలో ఆగిపోయిన "పెద్దలుమారాలి" చిత్రం చేపట్టి పూర్తిచేసి, ప్రేక్షకుల కందించబోతున్నారు. కృష్ణ, జమున, జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, అంజలి మొదలైన పెద్ద నటీనటులంతా నటిస్తున్న యీ చిత్రం బహుశా జనవరి 1974 నాటికి వెండితెరపై మనం చూడవచ్చు

సినిమాస్కోప్‌లో సీతారామరాజు

అల్లూరి సీతారామరాజును సినిమాస్కోప్‌లో ప్రేక్షకులకు చూపించబోతున్నానని కృష్ణ ప్రకటించారు. డి.యల్. ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో ఆ "మీట్"కి ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణ యీ విషయం చెబుతూ అంతర్జాతీయంగా వ్యాపారావకాశాలు ఉంటాయన్న నమ్మకంతో ఆ చిత్రాన్ని సినిమాస్కోప్‌లో తీస్తున్నానన్నారు, కృష్ణ



'సంసారం సాగరం'లో అల్లురామలింగయ్య, రంగారావు, రాజబాబు

ను సెన్సేషనల్‌గా వుండే ప్రకటన తరచూ చేస్తుంటాడు. చేసి ఆ ప్రకటనలు కూడా తప్పకుండా అమలు జరుపుతాడు. తెలుగుజాతిలో వీరరసానికి ప్రతీకగా నిలచిన "అల్లూరిసీతారామరాజు" జీవితాన్ని అతని పరాక్రమాన్ని, అతని త్యాగ నిరతిని — తను అన్నట్టే కృష్ణ ఈస్ట్‌మన్ కలర్‌లో చూపించగలడు. ఆ చిత్రాన్ని ఘనంగా 200 రోజుల వరకు [illegible] ఆడేలా తీయమని డి.యల్., కృష్ణకిచ్చిన దీవెన తప్పక ఫలిస్తుంది!

జరిగేది ఒక్కటి!

అనుకొన్నదొకటయితే జరిగేది మరొకటి కావడం మానవజీవితంలో సర్వసాధారణం. కమ్మత్తయిన మన జీవి



'గీత' చిత్రంలో కీ॥ శే॥ లీలారాణి, ప్రసాద్‌బాబు →



'విశాలి' చిత్రంలో శ్రీధర్, శారద, రమాప్రభ

తాల్లో ఆశించింది పొందకుండాపోవడం ఎదురుచూడని బాధ్యతలు అనుకోకుండా మనమీద పడటం జరగటమూ వుంది. చిత్రవిచిత్రంగా మనుష్యుల్ని నశింపచేసే సంఘటనల్తో కూడిన ఒక రసవత్తరమైన కథను చిత్రాంజలి పిక్చర్స్ వారు మనుషులు మట్టిబొమ్మలు పేర చలనచిత్రరూపం కల్పిస్తున్నారు. టి. కృష్ణ నిర్మించే యీ చిత్రం టి. భాస్కర్ దర్శకత్వంలో కృష్ణ, జమునలు ప్రధాన పాత్రలలో తయారై నవంబరులో ప్రేక్షకులను కలుసుకోవాలనుకొంటోంది. పూర్ణావిమల

అంతాగజిబిజి

ఎవడు దొంగో ఎవడు దొరో తెలియనికాలం ఇది. ఒక్కొక్కసారి కన్పించిన ప్రతి మనిషినీ అనుమానించడం జరుగుతుంది. ఒక్కొక్కసారి దొంగ రాస్కెల్‌ని మంచి మనిషిగా ఆదరించటమూ జరుగుతుంది. అంతా గజిబిజిగా తయారైంది సమాజం. ఈ గజిబిజిలోంచి కొంత మందిని తీసుకొని ఎవరు దొంగలో ఎవరు దొరలో తేల్చుకొంటున్నారు పల్లవీ ప్రొడక్షన్స్ వారు. కిడెంబి చేతలెంత మన్నారు కనుక "అందరూ దొంగలే" అనే భావంతోనే బయలేరి నిజం బయటకు తీద్దామని వి. బి. రాజేంద్రప్రసాద్ దర్శకత్వంలో ప్రయత్నిస్తున్నారు. అంతా ఎత్తులూ పైఎత్తులూ యుక్తులూ కుయుక్తులూతో నిండిన సంచలన చిత్రంగా యీ ప్రయత్నం చిత్రరూపం చెందుతోంది. ఎస్వీఆర్, నాగభూషణం జంటవినూత్న పాత్రపోషణచేస్తున్న ఈ చిత్రంలో శోభనబాబు, [illegible] నాయకానాయికలు. అక్కినేని ఆనందరావు నిర్మాత. అన్నపూర్ణా ఫిలింస్ విడుదల.



'ఇంటింటి కథ' చిత్రంలో కృష్ణ, చంద్రకళ



'దక్కు బొమ్మ'లో జయచిత్ర, శోభన్‌బాబు




నవభారత్ ఆర్టుఫిలింస్ 'ముగ్గురు అమ్మాయిలు' చిత్రం తొలి రికార్డింగ్ సందర్భంలో తీసిన ఈ చిత్రంలో నిర్మాత పి. ఎస్. ప్రకాశరావు, దర్శకుడు ప్రత్యగాత్మలతోబాటు ప్రముఖ రచయిత రావకొండ విశ్వనాథశాస్త్రి రవిచిత్ర నిర్మాత పై. వి. రావు కూడా వున్నారు

చిత్రనిర్మాణాశయం

యతిరాజనరసింహస్వామి, జయంతి భీమప్ప శెట్టిగారలు ఒక తెలుగు చిత్రాన్ని నిర్మించే ఆశయం పెట్టుకొన్నారు. ఈ నవయువనిర్మాతలు, చిత్రరంగానికి కొత్తవారైనా సాహసంతో తలపెట్టిన తమ ఆశయాన్ని పూర్తి చేసుకొని ఆ చిత్రానికి "జీవితాశయం" అని పేరు పెట్టారు ఎస్వీ రంగారావు, నాగభూషణం, కృష్ణంరాజు, విజయనిర్మలలు ముఖ్య పాత్రలు ధరించే ఈ చిత్రానికి కమలాకర కామేశ్వరరావు దర్శకులు, సాలూరి రాజేశ్వరరావు సంగీతం, సముద్రాల జూనియర్ సాహిత్యం గల ఈ చిత్రం "సప్తగిరి" ప్రొడక్షన్స్ పేర నిర్మితమైంది.

సంక్షిప్త సమాచారమ్

* హీరో చలం కొత్త చిత్రం 'తులాభారం'లో కథానాయికె పాత్రను చలం శ్రీమతి ఊర్వశి శారద ధరిస్తోంది ఈ చిత్రం షూటింగ్ కార్యక్రమం 29.4_73న ప్రారంభమయింది
* 'జీవితం' చిత్ర నిర్మాతలలో ఒకరైన గిరిబాబు శ్రీధర్ ఎంటర్‌ప్రైజెస్ పేర 'చందన్' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు దర్శకుడు కూడా అతనే.



'మంచివాడు' చిత్రంలో వాణిశ్రీ, నాగేశ్వరరావు కాంచన

హాస్య నటుడు అల్లురామలింగయ్య ఆధ్వర్యంలో గీతా ఆర్ట్ ప్రొడక్షన్స్ వారు 'బంట్రోతు భార్య' చిత్రాన్ని చలం, కృష్ణంరాజు, పద్మనాభం, అల్లురామలింగయ్య, రాజబాబు నిర్మల ముఖ్యులైన వారితో నిర్మిస్తున్నారు

నందినీ ఫిలింస్ వారు తమ మూడో చిత్రాన్ని సెప్టెంబర్ 30వ ప్రారంభించారు

శ్రీ గౌతమీ పిక్చర్స్ పతాకం క్రింద ఎస్ రామబ్రహ్మం నిర్మించిన 'నాడే వీడు' చిత్రం అక్టోబరు 18న విడుదలవుతోంది నటరత్న రామారావు, మంజులతో పాటు పండరీ. కే॥ లీలారాణి, సంధ్యారాణి, కృష్ణంరాజు, పద్మనాభం, అల్లు రామలింగయ్య మొదలయిన వారు నటించారు. దర్శకుడు యోగానంద్.

సమత చిత్రవారు నిర్మించిన 'ఇదా లోకం' చిత్రం విడుదలకు సిద్ధమయింది. పి ఆర్ యాచేంద్ర, పి. ఎ. శేరావులు నిర్మించిన యీ చిత్రంలో శోభన్ బాబు శారద, చంద్రమోహన్, అల్లురామలింగయ్య సుమ ఆరతి మొదలయిన వారు నటించారు చక్రవర్తి సంగీతం, ఆదివిష్ణు మాటలుగల యీ చిత్ర నిర్మాతను, కథ సమకూర్చిన వాడు చటర్జీ దర్శకుడు కె యస్. ప్రకాశరావు

Edited & Published by V. Leelavaty Raghavaiah, 7-A, Sivaji Street Madras-7 and Printed by B V Narasimha Rao, at Sri Krishna Chitra Printers 7, Nageswara Rao Road, Madras-17

JYOTI ACTOBER 19
Regd No. 86

